Pubilshed from Vijayawada PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 72 Issue No : 72 | శుక్రవారం Friday | జూన్ 19, 2026 19 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039





# వీరు పోలీసులా.. నరరూప రాక్షసులా..?

(రామమోహన్ రెడ్డి)

శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు. శాంతిభద్రతలను కాపాడటం, పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం, వారి అధికార పరిధిలో చట్టాలు, నిబంధనలను అమలు చేయడం వంటివి పోలీసుల బాధ్యత.పోలీసు విధుల్లో ప్రాణం మరియు ఆస్తిని రక్షించడం, క్రిమినల్ చట్టాన్ని అమలు చేయడం, నేర పరిశోధనలు, ట్రాఫిక్ నియంత్రణ, గుంపు నియంత్రణ, ప్రజా భద్రతా విధులు, పౌర రక్షణ, అత్యవసర నిర్వహణ, తప్పిపోయిన వ్యక్తుల కోసం వెతకడం, పోగొట్టుకున్న ఆస్తి మరియు పబ్లిక్ ఆర్డర్‌కు సంబంధించిన ఇతర విధులు ఉన్నాయి.

చట్టాన్ని అమలు చేయడం అనేది పోలీసింగ్ కార్యకలాపాలలో ఒక భాగం మాత్రమే. పోలీసింగ్ వివిధ పరిస్థితులలో అనేక రకాల కార్యకలాపాలను కలిగి ఉంది, కానీ ప్రధానమైనవి శాంతిభద్రతలను కాపాడటానికి సంబంధించినవి.ఏ సందర్భంలో గాని పోలీసులు ప్రజలను కొట్టే అధికారం లేదు. ఒక వేళ మిమ్మల్ని కొడితే పోలీసు యాక్ట్ 1861 సెక్షన్ 29 ప్రకారం ఆ పోలీసు అధికారికి 3 నెలల జైలు శిక్ష లేదా జరిమానాతో కూడిన శిక్ష వేయవచ్చని చట్టంలో ఉన్న నిబంధనలు చెబుతున్నాయి. సాధారణంగా పోలీసులు నిస్వార్థం, సమగ్రత, నిష్పాక్షికత, జవాబుదారీతనం, నిష్కాపట్యం, నిజాయితీ న్యాయం మరియు గౌరవం కలిగిఉండాలని సహజ న్యాయ సూత్రాలు వెల్లడి చేస్తున్నాయి.

ఎవడిచ్చాడు ఇలాంటి అధికారాలు.. చట్టం చతికల బడి పోయిందా..

- రేషన్ మాఫియాపై ఇలా చేయలేదే.. » అక్కడ మామూళ్లు బాగా అందుతున్నాయని..
- సాయి కృష్ణ నేరుగాడే కావచ్చు.. » శిక్షించవచ్చు...అది న్యాయపరమైన విధానంలో..
- భక్షించడానికి వీరేమి యమ భటులు కాదుగా.. » ఎన్కౌంటర్ ,లాకప్ లో కొట్టి చంపితే నేరాలు తగ్గుతాయా..
- తప్పు చేస్తే నేరస్తుల గుండెల్లో గుబులు పుట్టించాలి.. » ఒక నేరం కోసం మరో ఘోరం చేయ కూడదుగా..
- కాసులతో ఖాకీలకు కళ్ళు బైలు కమ్ముకుంటుంటే.. » అతడు నేరగాడే ఇప్పుడు వీరు క్రూర మృగాలా..
- కారుణ్యం లేని ఖాకీలను ఏం చేస్తారు.. » సస్పెన్షన్ చేస్తే ఓ సంవత్సరంలో పోస్టింగ్..
- చావుకు మళ్ళీ పుట్టుక ఉంటుందా.. » ఆ తల్లి కడుపు కోతకు ఖాకీలేమి చేస్తారు..
- ఇది ప్రజాస్వామ్యమా...పోలీసుల రాజ్యమా.. » సాయి కృష్ణను భూడిద చేసారా.. భూ స్థాపితం చేసారా.. » సీపీ పర్యవేక్షణ చతికిల బడినట్లేనా.. » పోలీసులు తీరు మారేదెన్నడు..!

2 లో

# సమాచార శాఖ మరో సంచలనం కానుందా..

(రామమోహన్ రెడ్డి)

కొండనాలుకను నమ్ముకుని ఉన్న నాలుకని పోగొట్టుకున్న చందంగా అడిషనల్ డైరెక్టర్ సీటు కోసం పోటీల్లో పీఆర్ ఇంజనీరింగ్ శాఖల మధ్య జరుగుతున్న అంతర్యుద్ధం లో అసలుకే ఎసరు రానుందా అన్న అనేక రకాల ప్రశ్నలు సమాచార శాఖ ప్రధాన కార్యాలయంలో చర్చ నడుస్తోంది.అసలు ఏమిటీ వివాదం ముదురుతోంది దీనికి గల కారణాలను విశ్లేశిస్తే...

- కుర్చీలాటలో అసలకే మోసం వస్తుందా... » ఏడీ పోస్టు దేవుడికెరుక...
- ఉన్న సీఐఈ ఓ నుంచి డిమోషన్ తప్పదా..? » డిమోషన్ అయితే ఆర్ఐఈ కృష్ణారెడ్డికి లైన్ క్లియర్ ఆయినట్లే నా... » ఏది నిజం..ఏది అబద్దం..?



ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖలో చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ (జxజు) పోస్టు చుట్టూ కొత్త వివాదం తెరపైకి వచ్చింది. 2008లో జరిగిన ప్రమోషన్, డిప్యుటేషన్ సర్వీసు, రాష్ట్ర విభజన తర్వాత పోస్టుల పరిస్థితి, హైకోర్టు తీర్పులు, జీఏడీ అభిప్రాయాల నేపథ్యంలో ఓ. మధుసూదన్ సేవల రెగ్యులరైజేషన్, సీనియారిటీ, ప్రమోషన్ చెల్లుబాటుపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకే మంజూరు పోస్టుకు 2008లో ఇద్దరు అధికారులను ఎలా ప్రమోట్ చేశారు, రెగ్యులర్ పోస్టు లేకపోయినా 2008 నుంచే సేవలను రెగ్యులరైజ్ చేయవచ్చా, డిప్యుటేషన్‌లో గడిపిన కాలాన్ని రెగ్యులర్ సర్వీసుగా పరిగణించవచ్చా, హైకోర్టు ఆదేశాల ప్రకారం ఉమ్మడి సీనియారిటీ జాబితా తయారైతే పరిస్థితి మారుతుందా అన్నవి ఇప్పుడు సమాచార శాఖలో చర్చనీయాంశంగా మారాయి. 2008లో జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.336 ప్రకారం ఎల్.ఎల్.ఆర్. కిశోర్ బాబు, ఓ. మధుసూదన్ ఇద్దరినీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్‌లుగా ప్రమోట్ చేశారు.



వివరాలు 2లో..

# జగన్ @ 2.0

## కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం

- అన్ని కార్యక్రమాలు వారి చేతుల మీదుగానే కొనసాగిస్తాం
- గిరిజనులకు, ఆ ప్రాంతాల వారికి మేలు చేసింది మనమే
- వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏజెన్సీలో మెడికల్ కాలేజీలు
- మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు. లిట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ
- ట్రైబల్ యూనివర్సిటీ కూడా అప్పుడే ఏర్పాటైంది
- అటవీ భూములపై గిరిజనులకు హక్కుల కల్పన
- గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ భూపట్టాల పంపిణీ
- వైసీపీ అధినేత వైఎస్ జగన్

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని, ప్రతి కార్యక్రమం వారి చేతులమీదుగానే జరిపిస్తామని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు.



వచ్చే రెండేళ్లు పార్టీకి ఎంతో కీలక సమయం అన్న ఆయన, ఈ రెండేళ్ల ప్రతి కార్యకర్త పార్టీని భుజాన వేసుకోవాలని, పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలపై పోరాడాలని కోరారు.నిత్యం ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలందరి బాధ్యత తనది అని స్పష్టం చేశారు. నియోజకవర్గాల వారీగా ముఖ్య నాయకులతో భేటీ అవుతున్న వైయస్ జగన్, ఆ దిశలో రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు.

# పేద-మధ్య తరగతికి పారిశ్రామికాభివృద్ధి ఫలాలు



## ఇథనాల్... సెమీ కండక్టర్ల పరిశ్రమలకు ప్రోత్సాహం

- మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెంట్ పార్క్ ఏర్పాటుకు చర్యలు
- పారిశ్రామిక ప్రాంతాల వద్ద తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం
- 18వ ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 18వ ఎస్ఐపీబీ సమావేశంలో రూ.30515 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: పారిశ్రామికాభివృద్ధి ఫలాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఏపీలో ఏర్పాటయ్యే పారిశ్రామిక ఎకో సిస్టంను రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. పరిశ్రమలు, కంపెనీలను ధనికులే స్థాపించగలరనే భావన పోయేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో 18వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కంపెనీల ఏర్పాటుకు అనుమతులిచ్చారు. మొత్తంగా 50 కంపెనీలకు సంబంధించి రూ. 30,515 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా మొత్తంగా 29677 ఉద్యోగాలు రానున్నాయి.

# తిరుపతి ఆధ్యాత్మిక నగరమా..?



## కల్తీ ఆహారాల కేంద్రంగా మారుతోందా..?

- మొన్న కుళ్లిన మటన్..నేడు కుళ్లిన చేపలు..
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం » మాఫియాపై చర్యలు శూన్యమేనా.. » లేక అధికారుల చేతి వాటం ఉందా..
- కార్పోరేషన్ అధికారుల కళ్ళకు గంతలు కట్టారా..

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి :

ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక నగరంగా, కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన తిరుపతి నగరంలో వరుసగా వెలుగుచూస్తున్న కలుషిత ఆహార పదార్థాల వ్యవహారాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి వేలాది మంది భక్తులు ప్రతిరోజూ తిరుపతికి వస్తుంటారు. అలాంటి పవిత్ర నగరంలో ప్రజల ఆరోగ్యంతో వ్యాపారులు చెలగాటం ఆడుతున్న ఘటనలు ఒకటి తర్వాత ఒకటి వెలుగులోకి రావడం ఆందోళనకర పరిణామంగా మారింది. ఇటీవల పి.పి. చావడి మటన్ మార్కెట్లో కుళ్లిపోయిన మేక, గొర్రె తలలు, కాళ్ల సరఫరా వ్యవహారం బయటపడిన విషయం మరువకముందే, తాజాగా లీలామహల్ చేపల మార్కెట్లో కుళ్లిన చేపలు, రొయ్యలు విక్రయిస్తున్న రెండు దుకాణాలను తిరుపతి మున్సిపల్ అధికారులు సీజ్ చేయడం నగరంలో తీవ్ర చర్చకు దారితీసింది.

2 లో..



# సమాచార శాఖ మరో సంచలనం కానుందా..



అయితే శాఖలో ఒకే రెగ్యులర్ పోస్టు ఉండగా, మధుసూదన్‌ను డిప్యుటేషన్‌లో కొనసాగించడం వల్ల ఆయన ప్రమోషన్ స్వభావంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

1993 నాటి జీఓ(పి) నెం.10 ప్రకారం ప్రొబేషన్ పూర్తి కాకముందు డిప్యుటేషన్‌కు పంపకూడదని నిబంధనలు చెబుతున్నాయి. అంతేకాకుండా డిప్యుటేషన్‌లో గడిపిన సేవను ప్రొబేషన్ కోసం లెక్కించాలంటే ప్రత్యేక సడలింపు అవసరం. ఇదే అంశాన్ని జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కూడా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత అది కాస్త మరింత క్లిష్టంగా మారింది. చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ పోస్టు తెలంగాణకు కేటాయించబడగా, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పోస్టు 31 అక్టోబర్ 2016న మాత్రమే సృష్టించబడింది. మధుసూదన్ 10 నవంబర్ 2016న ఆ పోస్టులో చేరారు. అయితే పోస్టు లేని కాలంలో 2008 నుంచి రెగ్యులర్ సర్వీసుగా ఎలా పరిగణించాలన్న ప్రశ్న ఇప్పుడు ముందుకు వస్తోంది. ఇదే సమయంలో హైకోర్టు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ పోస్టు అదనపు డైరెక్టర్ పోస్టుకు ఫీడర్ కేటగిరీ అని పేర్కొంటూ ఉమ్మడి సీనియారిటీ జాబితా రూపొందించాలని ఆదేశించింది. డివిజన్ బెంచ్ కూడా ఈ తీర్పును సమర్థించింది. ఉమ్మడి సీనియారిటీని ఆశించిన మధుసూదన్‌కు అదే ఇప్పుడు ప్రతికూలంగా మారే అవకాశముందన్న చర్చ శాఖలో సాగుతోంది. డిప్యుటేషన్‌లో ఉన్న కారణంగా ఆయన ఏ ప్రమోషన్ కేడర్‌లోనూ ప్రొబేషన్ ప్రకటించబడలేదనే అంశం తాజాగా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. మధుసూదన్‌కు సంబంధించిన పూర్తి సర్వీస్ రికార్డులను పరిశీలించిన లా డిపార్ట్‌మెంట్, గత సర్వీసును పూర్తిస్థాయిలో రెగ్యులర్ చేయడం నిబంధనల ప్రకారం సాధ్యం కాదనే అభిప్రాయంతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగానే ముఖ్యమంత్రి 2008 నుంచి కాకుండా 2016 నుంచి మాత్రమే సర్వీసును రెగ్యులర్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. లా డిపార్ట్‌మెంట్ అభిప్రాయం ప్రకారం, అమల్లో ఉన్న నిబంధనలను కచ్చితంగా వర్తింపజేస్తే 2008లో జరిగిన పదోన్నతిని పూర్తిస్థాయి రెగ్యులర్ ప్రమోషన్‌గా పరిగణించడం క్లిష్టమవుతుందని తెలుస్తోంది. 2016 వరకు సంబంధిత మంజూరైన పోస్టు అందుబాటులో లేకపోవడం, సీనియారిటీ అంశాన్ని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉండటం, గత సర్వీసును రెగ్యులరైజ్ చేయాలంటే ప్రత్యేక సడలింపు అవసరం కావడం వంటి అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఉమ్మడి సీనియారిటీ జాబితా ఆధారంగా ప్రమోషన్లను పునఃసమీక్షిస్తే ప్రస్తుతం ఉన్న హోదాలు, పదోన్నతి క్రమంపై ప్రభావం పడే అవకాశం ఉందని శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు, 2016 నుంచే మాత్రమే ఆర్థిక ప్రయోజనాలు వర్తిస్తాయని ప్రభుత్వం నిర్ణయిస్తే, గతంలో పదోన్నతుల ద్వారా పొందిన వేతన వ్యత్యాసాలు, ఇతర సర్వీస్ ప్రయోజనాల అంశం కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత కాలంలో పొందిన ఆర్థిక లబ్ధిని తిరిగి ప్రభుత్వానికి నగదు రూపంలో చెల్లించాల్సి వస్తుందా అనే అంశంపై ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోందిఇన్ని పరిణామాల నేపథ్యంలో మధుసూదన్ ప్రస్తుత హోదాపై ప్రభావం పడుతుందా..? ఆయన ప్రమోషన్ ను రివర్స్ చేసే పరిస్థితి వస్తుందా..? తదుపరి సీనియర్ అధికారిగా ఉన్న కృష్ణారెడ్డికి చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ పదవి దక్కే అవకాశముందా..? అనే అంశాలు ఇప్పుడు సమాచార శాఖలో హాట్ టాపిక్‌గా మారాయి.చూడాలి మరి ముఖ్యమంత్రి ఏలాంటి నిర్ణయం తీసుకుంటారనేది.

# వీరు పోలీసులా...నరరూప రాక్షసులా..?

ఇన్ని రకాలుగా చట్టం న్యాయం ధర్మం అని వ్యవస్థ పుట్టుక గురించి తెలియ పరిచిన పోలీస్ శాఖ ఆ విదంగా నడుచుకుంటూ ఉందా అంటే అది అసాధ్యమని చెప్పాలి.ఖాకీ దుస్తులు ధరించిన మాత్రానా భగవంతుడు వీరికి విశేష అధికారాలు ఇచ్చిన చందంగా ప్రవర్తన ఉండటం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న అనాదిగా ఉంది. ఇందుకు సంబంధించిన విషయాలలోకి వెళితే రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం గా మారిన ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలో ని కృష్ణ లంక పోలీస్ స్టేషన్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ స్టేషన్ పరిధిలో కొన్ని నేరమయ సంఘటనలకు పాల్పడి మార్కాపురంలో ఉంటున్న గాదె సాయి కృష్ణ అనే అతని అరెస్ట్ ఆ తరువాత అతని ఆచూకీ లేక పోవడం తో సాయి కృష్ణ తల్లి హైకోర్టును ఆశ్రయించిన తరువాత ఒక్కొక్క టిగా వెలుగులో కి వస్తున్న విషయాలు చూస్తే ప్రజలు ఏలాంటి సమాజంలో జీవిస్తున్నారన్న సందేహం కలుగుతోంది. కారణం ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన గాదె సాయి కృష్ణ జీవితం నేరాలతో కూడుకున్న దనే విషయం వారి కుటుంబ సభ్యులు కూడా ఒప్పుకుంటు న్నారు. అయితే నేరానికి సంబంధించి కోర్టు పరిధిలో ఉండి నాన్ బెయిల్ బుల్ వారెంట్ ఉండటం తో కృష్ణ లంక సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గత నెల 9వతేదిన గాదె సాయి కృష్ణ ను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించి కోర్టుకు హాజరు పర్చకుండా అరెస్ట్ చూపించ కుండా 39 రోజులు దాటినా ముద్దాయిగా ఉన్న సాయి కృష్ణ ఆచూకీ లభ్యం కాలేదని తల్లి ,అతని కుటుంబ సభ్యులు హైకోర్టు ను ఆశ్రయించారు ఆ తరువాత మాజీమంత్రి అంబటి రాంబాబు సాయి కృష్ణ ను సిఐ నాగరాజు చిత్ర హింసలు చేసినట్లు కొన్ని ఫోటోలు విడుదల చేయడం అది కాస్తా రాజకీయ రంగు కాపు సామాజిక వర్గం నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో కూటమి ప్రభుత్వం సిఐ నాగరాజును విఆర్ కు పంపి ఆ వెంటనే సస్పెన్షన్ చేయడం ఒక ఐపిఎస్ అధికారి తో విచారణకు ఆదేశించారు. అయితే ఇవన్నీ ఇలా ఉండగా అసలు సాయి కృష్ణ బ్రతికి ఉన్నాడా బూడిద గా మారిపోయాడా అన్న పీట ముడి వీడలేదు. అయితే సాయి కృష్ణ కుటుంబీకులు అటు కాపు నాయకులు వైసీపీ పార్టీ వారు లేవనెత్తుతున్న అంశాలు పోలీస్ వర్గాల్లో నడుస్తున్న చర్చను బట్టి చూసై సాయి కృష్ణ పై దర్డ్ డిగ్రీ ప్రయోగం చేయడం సీఐ నాగరాజు సాయి కృష్ణ కాలి గోర్లు కూడా పీకేసి టార్చర్ పెట్టుడం అది భరించలేక సాయి కృష్ణ లాకప్ డెత్ అవ్వగా ఆసుపత్రికి తరలించిన ఉపయోగం లేక పోవడంతో శవాన్ని కూడా భూడిద చేశారన్న ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి.అలా ఎందుకు అనాల్సి వస్తోందంటే సాయి కృష్ణ ఉదంతం రాజకీయ రంగు కుల బలం తోడై రాష్ట్రస్థాయి సమస్య గా మారిన తరువాత కూడా పోలీస్ శాఖ నుంచి ఎలాంటి కచ్చితమైన సమాచారం లేదంటే జరుగుతున్న ప్రచారం సాగుతున్న చర్చ నిజమేనని అనుకోక తప్పడం లేదు.

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పోలీసు శాఖ పై ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు.ఒక వ్యక్తి ఎంతటి కరుడు గట్టిన నేరగాడయిన చట్టవ్యతిరేకమైన విధానం ప్రదర్శించకూడదనేది చట్టం చెబుతోంది. న్యాయస్థానం ముందు దోషిగా రుజువు చేసి శిక్ష పడేలా చేయాలే తప్ప చట్టాన్ని చేతుల్లో కి తీసుకుని హింసించి చంపడం అనేది చాలా దారుణమని అంటున్నారు మేధావులు. ఇలాంటి పరిస్థితుల్లో వీరు పోలీసులేనా నరరూప రాక్షసులా అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జరిగిన సంఘటన బట్టి కృష్ణ లంక పోలీసు ల పై అనేక రకాల ఆరోపణలు గుప్పుమంటున్నాయి.కేవలము సేటిల్మెంట్ లకే ప్రాధాన్యత ఇస్తూ రేషన్ మాఫియా కలెక్షన్స్ కోసం కానిస్టేబుల్ అశోక్,రామకృష్ణ, నాగభూషణం ఇలా ఒక టీమ్ గా ఏర్పాటు చేసుకుని నిత్యం కాసుల కోసమే అన్నట్లు ఖాకీ యూనిఫామ్ లేకుండా కొందరు మరికొందరు ఖాకీ ముసుగులో కాగితాల వేట ఆడి తమ పబ్బం గడుపుకునే వారన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి.

ఏదయినా సంఘటన జరిగిన తరువాతే జరిగిన తప్పులు అవినీతి అక్రమాలు బైటికి రావడం సహజంగా మారిపోతున్నాయి.ఇక్కడ ఇప్పుడు ప్రధాన సమస్య గా మరీన సాయి కృష్ణ వ్యవహారం తరువాత ఎన్టీఆర్ కమిషనర్ పై కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సీపీ రాజశేఖర్ బాబు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న లిక్కర్ కుంభకోణం కేసు లో మునిగి పోయి తన కమిషనరేట్ పరిధిలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి సారించక పోవడం కూడా ఇలాంటి సంఘటనలు తలెత్తాయన్నది ప్రజల్లో చర్చ జరుగుతోంది. అయితే నిజంగా సాయి కృష్ణది లాకప్ డెత్ అయి భూడిద గా మారితే కూటమి ప్రబుత్వం పెద్ద మూల్యం చెల్లించు కోక తప్పదన్న వాదన లేక పోలేదు.సిఐ నాగరాజు ఇతర సిబ్బంది ని మహా అయితే సస్పెన్షన్ చేస్తే ఏడాది లేదా మరో ఆరు నెలల్లో ఉద్యోగం వస్తుందని తీసేసిన ప్రాణం వంద వేయి సంవత్సరాలైన తిరిగి తీసుకు వస్తారా అన్న ప్రశ్న ప్రజల్లో నడుస్తోంది.ఇలాంటి పరిస్థితుల్లో సాయి కృష్ణ ఉదంతం ఏ మలువు తిరుగుతుందో వేచిచూడక తప్పదు.

# పేద-మధ్య తరగతికి పారిశ్రామికాభివృద్ధి ఫలాలు

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రంలో పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధి జరుగుతోంది. ఈ అభివృద్ధి ఫలాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలి. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా పేద, మధ్య తరగతి వారికి ఉద్యోగాలు కల్పించడమే కాదు... సామాన్యులు కూడా కంపెనీలు స్థాపించే అవకాశం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ మేరకు స్టార్టప్ కంపెనీలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించాలి. దీనికోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్టీఐహెచ్ సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాలి. ఆర్టీఐహెచ్ పరిధిలోని స్టార్టప్ కంపెనీలకు వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి పెట్టుబడులు వచ్చేలా చూడాలి. ఈ విధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం ఏర్పాటు చేసే అంశంపై అధికారులు ఫోకస్ పెట్టాలి. ఇక వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్ తయారు చేసే దిశగా విద్యా శాఖ ఆలోచన చేయాలి. పరిశ్రమలు, ప్రాజెక్టుల్లో ఎలాంటి ట్రెండ్స్ వస్తున్నాయో గమనించి దానికి అనుగుణంగా కరిక్యులమ్ రూపొందించాలి. రోబోటిక్స్ లాంటి ఆధునిక టెక్నాలజీ కోర్సులు కూడా మన విద్యా సంస్థల్లో ఉండాలి. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నాన్ సీరియస్ ప్లేయర్స్ కు ఏపీలో చోటు లేదు. ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చాక... వెంటనే పనులు మొదలు పెట్టేలా చూడాలి. పనులు ప్రారంభించని సంస్థలతో టచ్ లో ఉంటూ ఫాలో అప్ చేయాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**ఆటోమేషన్ లో పారిశ్రామిక అనుమతులు :** "ఇథనాల్ తయారీ విషయంలో ముందడుగు వేయాలి. 40 శాతం ఇథనాల్ బ్లెండ్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఇథనాల్ తయారీ పరిశ్రమలను ప్రోత్సాహిస్తే... రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఇథనాల్ బేస్డ్ ఇంధనం ఎక్కువగా ఉపయోగిస్తే దిగుమతి చేసుకునే ఇంధన భారం తగ్గుతుంది. బయో ఫ్యూయల్స్ రంగాన్ని మరింత ప్రోత్సహించాల్సి ఉంది. ఈ విషయంపై ఆయిల్ కంపెనీలతో సంప్రదింపులు జరపాలి. అలాగే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు తీసుకురావడంతో పాటు.. విద్యుత్ సరఫరా అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ప్రాజెక్టులు వచ్చేలా చూడాలి. ఈ ఏడాది డిమాండ్ లో 17 శాతం వృద్ధి నమోదైంది. ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య విభాగాల వినియోగానికి అనుగుణంగా విద్యుత్ ఎంత అవసరం అవుతుందో అంచనాలు తయారు చేయాలి. సోలార్ విండ్, పంప్డ్ స్టోరేజీతో పాటు దీజూరా టెక్నాలజీకే ఇక భవిష్యత్తు. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీకి అనుగుణంగా పంప్డ్ స్టోరేజి సహా ఇతర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు చేప్టటాలి. లిథియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. ఈవీలకు ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీలపై దృష్టి పెట్టాలి. బ్యాటరీ టెక్నాలజీపై ఎక్కువ దృష్టి పెట్టండి. డేటా సెంటర్ల ఏర్పాటు విషయంలో విద్యుత్ వినియోగం అనేది అత్యంత కీలకం. డేటా సెంటర్ల అనుమతుల విషయంలో దీన్ని దృష్టిలో పెట్టుకోవాలి. సెమీ కండక్టర్లపై ఎక్కువ దృష్టి సారించాలి. దానికి సంబంధించిన ఎకోసిస్టంపై ఎక్కువ ఫోకస్ చేద్దాం. ఇక మైక్రో ఇరిగేషన్ రైతుల కోసం మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెంట్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి. మైక్రో ఇరిగేషన్ పరికరాల తయారీ కంపెనీలను ఎంకరేజ్ చేద్దాం. భవిష్యత్తులో హార్టికల్చర్, ఫ్లోరీకల్చర్ కు అద్భుతమైన



అవకాశాలు ఉన్నాయి. దీంతో మైక్రో ఇరిగేషన్ కు ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ క్రమంలో మైక్రో ఇరిగేషన్ పరికరాల పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దీని వల్ల రైతులకూ తక్కువ ధరలో మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెంట్ అందుబాటులోకి వస్తుంది. అమరావతిలో ఏఐ, ఆల్గారిథమ్స్ క్వాంటం అప్లికేషన్ల రూపకల్పన మొదలైంది. ప్రాజెక్టుల అనుమతులు, భూ కేటాయింపులు వంటివి సులభతరంగా అందించాలి. దీంతో పాటు రాజకీయ జోక్యం అనేది లేకుండా చూడాలి. అన్ని నిబంధనలు పాటించిన ప్రాజెక్టులకు ఆటోమోషన్ పద్దతిలో అనుమతులు లభించే విధానాన్ని అనుసరిస్తే.. రాజకీయ జోక్యం తగ్గిపోతుంది. ఆ దిశగా అధికారులు ఆలోచనలు చేయాలి. అమరావతి క్వాంటం వ్యాలీకి సంబంధించి ఓ ఎకోసిస్టమ్ రావాలి. టవర్లతో పాటు టెక్నాలజీ పార్క్ రావాలి. క్వాంటం అప్లికేషన్లతో పాటు క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు కూడా రావాలి. మరోవైపు ఆటోమొబైల్ పరిశ్రమలకు శ్రీసిటీ సహా అనంతపురం జిల్లా కూడా కీలకం. తిరుపతి, శ్రీసిటీలు రాయల్ ఎన్ ఫీల్డ్, ఇసుజు, హీరో లాంటి ఆటోమొబైల్ కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయి. అనంతపురంలో కియా కార్ల ఉత్పత్తి జరుగుతోంది. పుట్టపర్తిలో 5వ జనరేషన్ ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ఫెసిలిటీ కేంద్రం వేగంగా గ్రౌండ్ కావాలి. ఫైటర్ జెట్ తయారీ కేంద్రం పనుల విషయంలో నిరంతరం ఫాలో అప్ చేస్తూ ఉండాలి. కేంద్రానికీ ఎప్పటికప్పుడు నివేదికలివ్వాలి. ఏమైనా ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కారం చూపాలి. బెంగుళూరు-పుట్టపర్తి డిఫెన్సు కారిడార్ గా మారుతుంది. ఏరోస్పేస్ కారిడార్ గా ఈ ప్రాంతాన్ని మార్చాలి. తాడిపత్రి- అనంతపూర్ మధ్య ఓ ఎయిర్ స్ట్రిప్ వచ్చేలా చూడాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

**జొన్నగిరి..స్వర్ణగిరి :** "పర్యాటకులు ఎక్కువ సమయం రాష్ట్రంలో గడిపేలా హోటళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి. మహీంద్రా క్లబ్ సంస్థ బీచ్ రిసార్ట్స్, పులికాట్ లేక్ వద్ద కూడా ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారు. అరకు లాంటి ప్రాంతాల్లోనూ ఐటీడీఏ భాగస్వామ్యంతో మహీంద్రా ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. టెంపుల్ టూరిజంను ప్రోత్సహించేలా కొత్తగా అభివృద్ధి చెందుతున్న పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలను గుర్తించి వాటి వద్ద పెట్టుబడులు వచ్చేలా చూడాలి. తిరుపతి, అమరావతి, విశాఖలలో బాబా రామ్ దేవ్ యోగా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. గండికోట, పోలవరం ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలు వద్ద పెద్ద ఎత్తున హోటళ్లు రావాల్సి ఉంది. హార్సిలీ హిల్స్ వద్ద మంచి రిసార్టులు ఏర్పాటు చేస్తే టూరిస్టులు మరింతగా పెరుగుతారు. సూర్యలంక బీచ్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలి... బెస్ట్ బీచ్ టూరిజం స్పాట్ గా సూర్యలంకను తీర్చిదిద్దాలి. పర్యాటక కార్యకలాపాలు పెద్ద ఎత్తున జరిగేలా చర్యలు చేపట్టాలి. అమరావతిలో వచ్చే పెట్టుబడులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఓ కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేయాలి. డిస్ట్రిక్ట్ కూలింగ్, పైప్డ్ గ్యాస్, విద్యుత్ లాంటివి పూల్ గా ఇచ్చే పరిస్థితి వస్తే ప్రాజెక్టుల వ్యయం తగ్గుతుంది. రేర్ ఎర్త్ మినరల్స్ కు ఏపీ కేంద్రంగా మారాలి. రేర్ ఎర్త్ మినరల్స్ కు సంబంధించిన ఎండ్ టూ ఎండ్ సొల్యూషన్స్ ఏపీలో అందుబాటులో ఉండేలా ఎకోసిస్టమ్ రావాలి. రేర్ ఎర్త్ మినరల్స్ పై ఓ ప్రత్యేక విద్యా సంస్థ ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి. జొన్నగిరి గోల్డ్ మైన్ 1000 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. జొన్నగిరి అత్యంత పురాతన చరిత్ర ఉంది. ఒకప్పుడు జొన్నగిరికి స్వర్ణగిరి అని పేరుంది. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రాధాన్యత, ప్రోత్సాహం ఇవ్వాలి. విశాఖ నగరంలో ప్రస్తుత సదుపాయాలను మరింత మెరుగు పరుస్తూనే.. శాటిలైట్ టౌన్ షిప్ లు అభివృద్ధి జరిగేలా చూడాలి. పరిశ్రమలతో పాటు.. హౌసింగ్ కూడా ఉండాలి. పారిశ్రామిక ప్రాంతాల వద్ద అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు జరిగేలా చూడాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేస్తేనే ప్రోత్సాహకాలు: మంత్రి లోకేష్ :** ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేస్తేనే ప్రోత్సాహకాలు, మినహాయింపులను అమలు చేయాలని ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ సూచించారు. భూ కేటాయింపులు జరిగిన తర్వాత వేగంగా ప్రాజెక్టులు ప్రారంభం కావాలి... అప్పుడే జీఎస్టీ సహా వివిధ మార్గాల ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుందని... అప్పుడు ప్రోత్సాహకాలు ఇవ్వవచ్చని లోకేష్ అభిప్రాయపడ్డారు. ఇక ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను స్థానిక పరిశ్రమలతో మ్యాపింగ్ చేసి దానికి అనుగుణంగా నైపుణ్యాలు పెంచుతున్నామని లోకేష్ వివరించారు. ఆంధ్రా యూనివర్సిటీలో రేర్ ఎర్త్ మినరల్స్ పరిశోధనపై సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇటీవల చేపట్టిన రష్యా పర్యటనలో తాను గమనించిన అంశాలను లోకేష్ ప్రస్తావించారు. రష్యాలో క్వాంటం అప్లికేషన్లకు సంబంధించి ఓ ప్రత్యేకమైన ఎకోసిస్టమ్ ఏర్పాటు అయి ఉందని లోకేష్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని, టీజీ భరత్, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జగన్ @ 2.0



ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పలకరించిన ఆయన, ఆప్యాయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా సమావేశంలో వైయస్ జగన్ మాట్లాడుతూ" రంపచోడవరం నియోజకవర్గం నుంచి వచ్చిన నా ఆత్మీయులందరికీ స్వాగతం పలుకుతున్నాను. నియోజకవర్గాల వారీగా పార్టీ వారిని కలిస్తే బాగుంటుందన్న ఆలోచనతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి నాకన్నా మీకే బాగా తెలుసు. చూస్తుండగానే రెండేళ్లు గడిచాయి. ఈ రెండేళ్లలో జరిగిన పాలన ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా మారింది. ఇంతకు ముందు జగన్‌ను చూశాం. ఆయన 5 ఏళ్ల పాలన చూశాం. ఇప్పుడు చంద్రబాబు రెండేళ్ల పాలన మధ్య తేడా ఏమిటనేది ఈరోజు ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా ఉంది. మన 5 ఏళ్ల పాలనలో గర్వంగా చెప్పగలుగుతాను. గతంలో ఎప్పుడూ చూడని, ఎప్పుడూ జరగని విధంగా పాలన అందించాం. దీన్ని నేను గర్వంగా చెప్పగలను.చనిపోయిన తర్వాత కూడా ప్రతి ఇంట్లో నా ఫోటో ఉండాలన్న తపనతో పని చేశాం.

చూస్తుండగానే రెండేళ్లు గడిచాయి. మిగిలింది మూడేళ్లు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలవుతుంది. అందుకే త్వరలోనే దుర్మార్గమైన పాలన పోతుంది.అంతా అన్యాయమైన పాలన. చంద్రబాబు మోసాలు ప్రశ్నిస్తే దొంగ కేసులు. దొంగ సాక్ష్యాలు. వేధింపులు. రెడ్‌బుక్ రాజ్యాంగం. అందరినీ కోరేది ఒక్కటే. చీకటి ఎప్పటికైనా పోతుంది. వెలుగు రాక తప్పదు. పగటి పూట సూర్యుడు వస్తాడు. ఇంకా మూడేళ్లు. చివరి ఏడాది ఎన్నికల ఏడాది కాబట్టి. ఈ రెండేళ్లు చాలా ముఖ్యం. ఈ కాలంలో పార్టీని మోయాల్సిన బాధ్యత, పార్టీ తరపున నిలబడడం, పోరాడడం, బాధితులైన ప్రజల పక్షాన నిలబడాల్సిన బాధ్యత మీ అందరి భుజస్కంధాలపై ఉందని మర్చిపోవద్దు.మీ అందరికీ నేను చెప్పేది ఒక్కటే. రేపు వైయస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ 2.0 లో కార్యకర్తలను బాగా చూసుకుంటాను. గత పాలనలో మన కార్యకర్తలను అంత బాగా చూసి ఉండకపోవచ్చు. మనం రాగానే కోవిడ్ రావడంతో, రెండేళ్లు పరిపాలన మీదే ఎక్కువ దృష్టి పెట్టాల్సి వచ్చింది. కానీ, ఈసారి అలా ఉండదు. ప్రతి సంక్షేమ కార్యక్రమం కూడా మీ ఆధ్వర్యంలోనే, మీ చేతుల మీదుగానే అందిస్తాం. మీ అందరికీ నా విజ్ఞప్తి ఒక్కటే. మీరు పేదలకు అండగా, తోడుగా ఉండండి. అది మాత్రమే మిమ్మల్ని కోరుతున్నాను. మిగతా అన్ని విషయాల్లో మీకు తోడుగా నేనుంటాను. కాగా, పోలవరం ముంపు ప్రాంతాల్లో పరిహారం చెల్లింపుల్లో వివక్ష కొనసాగుతోందని సమావేశంలో ప్రస్తావించగా, దీనిపై పార్టీ తరపున పోరాడుతామని చెప్పారు. నిర్వాసితులు తమ పార్టీలో చేరితేనే, పరిహారం ఇస్తామని చెబుతున్నారని, ఇది ఏ మాత్రం సరికాదని స్పష్టం చేశారు. వీటన్నింటిపై పోరాటం కొనసాగిస్తామని, అయినా న్యాయం జరగకపోతే, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేద్దామని"వైఎస్ జగన్ వివరించారు.

# తిరుపతి ఆధ్యాత్మిక నగరమా..?

జిల్లా కలెక్టర్ ఆదేశాలు, నగరపాలక సంస్థ కమిషనర్ సూచనల మేరకు చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, వెటర్నరీ అధికారులతో కలిసి లీలామహల్ చేపల మార్కెట్‌ను పరిశీలించారు. మార్కెట్‌లోని కొన్ని దుకాణాల్లో కుళ్లిపోయిన చేపలు విక్రయిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీల్లో షాప్ నంబర్ 9, 10లలో నిల్వ ఉంచిన చేపలు, రొయ్యలు పూర్తిగా చెడిపోయి, పురుగులు పట్టి, దుర్వాసన వెదజల్లుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఫ్రీజర్లను సరైన విధంగా నిర్వహించకపోవడం, మూతలు లేకుండా చేపలను నిల్వ చేయడం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడే పరిస్థితి కనిపించిందని అధికారులు వెల్లడించారు. వెంటనే ఆ చేపలను స్వాధీనం చేసుకుని క్రిమిసంహారక మందులు చల్లి డంపింగ్ యార్డుకు తరలించారు. అనంతరం సంబంధిత రెండు దుకాణాల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి సీజ్ చేశారు.అయితే ఈ ఘటనతో ప్రజల్లో ఉత్పన్నమవుతున్న ప్రశ్న మరింత తీవ్రమైనది.

**తిరుపతిలో అసలు జరుగుతున్నదేమిటి..?**

మొన్న మటన్ మార్కెట్లో కుళ్లిన మాంసం, నేడు చేపల మార్కెట్లో కుళ్లిన చేపలు బయటపడుతుండటంతో నగరంలో ఆహార భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడే ఇలాంటి ఘటనలు బయటపడుతున్నాయంటే, తనిఖీలకు దొరకకుండా మరెన్ని ప్రాంతాల్లో ఇలాంటి వ్యాపారం కొనసాగుతుందోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల నుంచి నిల్వ ఉంచిన, పాచిపోయిన మేక, గొర్రె తలలు తిరుపతికి తరలించి విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు చేపల మార్కెట్లోనూ ఇదే పరిస్థితి బయటపడటంతో నగర ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందా..?**

ఆహార పదార్థాల ద్వారా వ్యాపించే వ్యాధులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, కుళ్లిన మాంసం, చేపలు విక్రయిం చడం అత్యంత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ఇలాంటి ఆహారం తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, జీర్ణకోశ వ్యాధులు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ప్రాణాంతక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.ఒకవైపు తిరుపతిని స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం చెబుతుండగా, మరోవైపు ప్రజలకు నాసిరకం ఆహార పదార్థాలు విక్రయిస్తున్న ఘటనలు వెలుగుచూడటం అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**భక్తుల నగరంలో ఇలాంటి పరిస్థితులు ఆందోళనకరం :**

తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులు తిరుపతిలోనే బస చేస్తారు. ఇక్కడి హోటళ్లు, రెస్టారెంట్లు, మార్కెట్లపై ఆధారపడుతుంటారు. అలాంటి నగరంలో నాసిరకం మాంసం, చేపల విక్రయాలు బయటపడటం తిరుపతి ప్రతిష్ఠను దెబ్బతీసే అంశంగా మారుతోంది.ఆధ్యాత్మికత, పరిశుభ్రత, భక్తి భావాలకు ప్రతీకగా నిలిచిన తిరుపతి నగరం ఇప్పుడు కల్తీ ఆహార మాఫియాల కేంద్రంగా మారుతోందా అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**కఠిన చర్యలే శాశ్వత పరిష్కారం :** ప్రజల ప్రాణాలతో



ఆటలాడుతున్న వ్యాపారులపై కేవలం జరిమానాలు విధించడం సరిపోదని సామాజిక సంస్థలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆహార భద్రతా చట్టాలను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.

అలాగే తిరుపతి నగరంలోని అన్ని మాంసం విక్రయ కేంద్రాలు, చేపల మార్కెట్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, మెస్‌లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**తిరుపతి ప్రతిష్ఠను కాపాడాల్సిన బాధ్యత అందరిదీ :**

ఆధ్యాత్మిక రాజధానిగా పేరుగాంచిన తిరుపతి నగర ప్రతిష్ఠను కాపాడటం అధికారులకే కాదు, వ్యాపారులు, ప్రజలు, సామాజిక సంస్థలందరి బాధ్యత. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి అక్రమ లాభాలు ఆర్జించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకున్నప్పుడే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడుతుంది. "మొన్న మటన్... నేడు చేపలు... రేపు ఇంకేమిటి?" అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి అధికారులకు తప్పదేమో మరి.

# రెండేళ్లలో కృష్ణా జిల్లాలో అభివృద్ధి, సంక్షేమంలో విశేష పురోగతి

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, జూన్ 18, 2026


**రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం.. మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర**

**రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ వేడుకలు సుమ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహణ**

**సభలో ప్రభుత్వ విజయాలను వివరించిన మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు..**





ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో కృష్ణా జిల్లా అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, సంక్షేమం-అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం పేరుతో మచిలీపట్నం సుల్తానగరం సమీపంలోని సుమ కన్వెన్షన్ హాల్లో గురువారం నిర్వహించిన కూటమి ప్రభుత్వ జిల్లాస్థాయి విజయోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, బందరు పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ, పెడన, పామర్రు, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలో 1.33 లక్షల రైతు కుటుంబాలకు రూ.252.94 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్లు తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించేందుకు 29 కిసాన్ డ్రోన్లను సబ్సిడీపై అందించామని, ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఉద్యానవన రంగంలో వేలాది మంది రైతులకు సబ్సిడీ లు అందించడంతో పాటు పామాయిల్ రైతుల పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లించినట్లు వెల్లడించారు. డ్రాగన్ ఫ్రూట్, మష్రూమ్, పైన్ ఆపిల్ వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు.పశుసంవర్ధక రంగంలో ఇంటి వద్దకే పశువైద్య సేవలు అందిస్తున్నామని, రైతు సేవా కేంద్రాల ద్వారా పశుసంపద అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. పశుగ్రాసం, పశుదాణాపై సబ్సిడీలు అందిస్తూ పాడి రైతులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. వేట నిషేధ సమయంలో 13 వేలకుపైగా మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సాయం అందించామని, వారి భద్రత కోసం ట్రాన్స్‌పాండర్ల ఏర్పాటు చేపట్టామని చెప్పారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. పరిశ్రమల రంగంలో జిల్లా గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొంటూ, గత రెండేళ్లలో 8,826 ఎంఎస్ఎంఈ యూనిట్లు స్థాపించబడి దాదాపు 30 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యారంగంలో మెగా డీఎస్సీ ద్వారా జిల్లాలో 1,203 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా 1.98 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఆరోగ్య రంగంలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని, గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రతి నెల 2.30 లక్షల మందికి ప్రయోజనం అందుతోందని, మహిళా సాధికారత కోసం డ్వాక్రా, స్త్రీనిధి ద్వారా భారీ స్థాయిలో రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.రెవెన్యూ శాఖ ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టి 1.27 లక్షలకుపైగా భూ హక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే దిశగా అధికారులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని, డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారని మంత్రి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో కృష్ణా జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం నిలిచిపోయిన పథకాలను పునరుద్ధరించామని, జిల్లాలో 4.83 లక్షల మంది కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసినట్లు చెప్పారు. కార్మికుల సామాజిక భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పేదలకు గృహ వసతి కల్పించడంలో ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తోందని, వేలాది గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుం బానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మచిలీపట్నం పోర్టు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనుందని, పోర్టు, ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టులు పూర్తయితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. కృష్ణా జిల్లాను పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత వేగంగా అభివృద్ధి కార్యక్ర మా లు అమలు చేస్తూ, సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.

### సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం: మంత్రి కొల్లు రవీంద్ర

కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధి వంటి కీలక రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి వివరించారు. కృష్ణా జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తూ జిల్లాలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.మచిలీప ట్నం పోర్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పోర్టు అందుబాటులోకి రావడం ద్వారా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశా రు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిరంతరం అందుబాటులో ఉం టు న్నారని, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసు కెళ్లేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

### లోటుపాట్లను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమంలో ముందడుగు – జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రెండేళ్ల కాలంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని, రాబోయే మూడేళ్లలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విశిష్ట అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చాయని అన్నారు. గతంలో ఉన్న లోటుపాట్లను గుర్తించి వాటిని అధిగమిస్తూ, రాబోయే మూడేళ్లలో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, సంక్షేమం, అభివృద్ధి అనే ద్వంద్వ లక్ష్యాలతో కృష్ణా జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

### బందరు పోర్టు పూర్తి చేసి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం- బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి

బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్రం లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకా రంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నా మని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండిం గ్‌లో ఉన్న బందర్ పోర్టు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేస్తున్నామని, మరో ఏడాది లోపే పోర్టు అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు.జిల్లాలోని మంచినీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైన నిధులను సమీకరించి శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

### అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంగా సాగినప్పుడే రాష్ట్ర ప్రగతి సాధ్యం- అవనిగడ్డ ఎమ్మెల్యే, ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధ ప్రసాద్

అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యుడు, ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమతుల్యంగా అమలైనప్పుడే రాష్ట్రం సమగ్ర ప్రగతి సాధిస్తుందని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పారదర్శక పరిపాలన, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో వివిధ రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి జరుగుతోందని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాకు చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉందని, జిల్లా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు సమిష్టి కృషి అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణం, ప్రజా సౌకర్యాల విస్తరణ వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉం చుకుని అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగ వంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికా రులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది - పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, ముఖ్యంగా రహదారులు అధ్వాన్నంగా మారాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధి చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు.

### కృష్ణా జిల్లా అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలో ఉంది- పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

పామర్రు నియోజకవర్గ శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా కృష్ణా జిల్లా రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని అన్నారు.రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ, పరిశ్రమల స్థాపన, యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.కృష్ణా జిల్లాకు చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉందని, జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అమరావతి అభివృద్ధి, రహదారుల విస్తరణ, పోర్టు అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడులు, విద్యా పరిశోధనా సంస్థల ఏర్పాటుతో జిల్లాకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో 29,275 డ్వాక్రా సంఘాలకు 2,52,616 మంది సభ్యులకు బ్యాంకు లింకేజీ, ఉన్నతి, పీఎం అజయ్ ట్రైకార్ పథకాల ద్వారా రూ. 2,975 కోట్ల చెక్కును మంత్రి, ప్రజా ప్రతినిధులు డ్వాక్రా సంఘాల మహిళలకు అందించారు.

### ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించే స్టాళ్ల పరిశీలన:

మచిలీపట్నంలోని సుమ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను రాష్ట్ర మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, ప్రజా ప్రతినిధులు సందర్శించి పరిశీ లించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) – వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల స్టాల్‌ను వారు ప్రత్యేకంగా సందర్శించారు. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన కలంకారి వస్త్రాలు, ఇమిటేషన్ జ్యువెలరీ, గుర్రపు డెక్కతో తయారు చేసిన అల్లిక బుట్టలు, వివిధ రకాల పచ్చళ్లు, తేనె ఉత్పత్తులు, గుడ్డ చేతి సంచులు తదితర ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు.అలాగే కేంద్ర ప్రభుత్వ పీఎం సూర్యఘర్ పథకానికి సంబంధించిన స్టాల్‌ను సందర్శించి, గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, అందుబాటులో ఉన్న ప్రయోజనాలు, రాయితీలను అధికారుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ, జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఇంటింటికీ పైపు ద్వారా గ్యాస్ సరఫరా, నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థ, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడంతో పాటు స్వయం ఉపాధి, మహిళా సాధికారత, పునరుత్పాదక ఇంధన వినియోగం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా మంత్రులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో బందరు ఆర్డీఓ కే సాంబశివరావు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, డీఎస్ఓ మోహన్ బాబు, పవర్ సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డిపిటిఓ వెంకటేశ్వర్లు, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, ఉద్యాన అధికారి జె జ్యోతి, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎమ్మెస్ బేగ్, ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణి కు మార్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కూటమి నాయకులు బండ్రెడ్డి రామ కృష్ణ, తాతినేని శ్రీరామ్, పంతం గజేంద్రరావు, బూర గడ్డ శ్రీకాంత్, మండలి రాజా, లంకే శేషగిరి, కారెడ్ల సుశీల తదితర నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ క్లీన్ స్వీప్తో నగరంలో స్పష్టమైన మార్పు గొర్రెపాటి గోపీచంద్

**45వ డివిజన్ సిడింబి అగ్రహారంలో జోరుగా సాగిన పారిశుధ్య పనులు రహదారులు ఊడ్చి, డ్రైనేజీల పూడికతీత.. పాల్గొన్న టీడీపీ నేతలు, సచివాలయ సిబ్బంది**

**నగరాభివృద్ధిలో ప్రజలూ భాగస్వాములు కావాలి: గోపీచంద్ పిలుపు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం నగర కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆశించిన మార్పు వస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. గురువారం నగరంలోని 45వ డివిజన్ పరిధి గల సిడింబి అగ్రహారంలో ఈ కార్యక్రమం జోరుగా సాగింది. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, డివిజన్ ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పారిశుధ్య పనుల్లో గొర్రెపాటి గోపీచంద్ స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛ సైనికులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన డ్రైనేజీల్లో పూడికతీత పనులను పర్యవేక్షించారు. రోడ్లు ఊడ్చి, రోడ్డు మార్జిన్లను చెక్కించి పచ్చదనం-పరిశుభ్రతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజల్లో పెరిగిన చైతన్యం..అనంతరం గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ.. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' వల్ల నగరంలో చాలాచోట్ల పారిశుధ్యం మెరుగైందని, ప్రజల్లో స్పష్టమైన చైతన్యం కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పేరుకుపోయేదని, నేడు ఆ పరిస్థితి కొంతమేర తగ్గిందని పేర్కొన్నారు. ప్రజలంతా పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకుని ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మచిలీపట్నం మరింత అందంగా మారుతుందన్నారు.భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం..నగరాభివృద్ధి కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ఇందులో ప్రజా భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని గోపీచంద్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు శుభ్రత పాటిస్తే, వీధులన్నీ అద్దంలా మారుతాయన్నారు. ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన జీవితానికి పరిశుభ్రతే మూలమని.. పరిసరాలు బాగుంటే అంటువ్యాధుల ముప్పు తప్పుతుందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరిలు మచిలీపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూనే.. పచ్చదనం, పరిశుభ్రతపై అధికారులను నిరంతరం పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. ప్రజలంతా బాధ్యతగా ఇందులో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తరలివచ్చిన సిబ్బంది, నాయకులుఈ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, మాజీ కౌన్సిలర్ బోలెమ్ హరిబాబు, ముఖ్య నాయకులు గంజాల రవికుమార్, కె. శ్రీనివాసరావు, మురాల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు డివిజన్ సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ మాచవరపు మానస, సచివాలయ సిబ్బంది మరియు డివిజన్ స్వచ్ఛ సైనికులు, శానిటేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

ప్రజాభూమి/బ్యూరో కృష్ణాజిల్లా



జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు గుడూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ గుడూరు మెయిన్, భవిత సెంటర్, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడి విద్యా ప్రమాణాలను, వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు.హాజరు, పుస్తకాల పంపిణీ పరిశీలన: పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని రికార్డుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాల పంపిణీ ఎంతవరకు పూర్తయిందనే విషయాలపై ఆరా తీశారు.విద్యార్థుల సామర్థ్యా ల పరీక్ష: 2, 3, 5 తరగతుల విద్యార్థుల అభ్యాస ఫలితాలను, అలాగే 8, 9, 10 తరగతుల విద్యార్థుల విద్యా పురోగతిని (చదువులో సాధిస్తున్న ప్రగతిని) స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.మధ్యాహ్న భోజ నం రుచి చూసిన అధికారి: మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించిన ఆయన, విద్యా ర్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. భోజనం నాణ్యతగా ఉండాలని, వంటగది, పరిసరాల పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని నిర్వాహకులకు గట్టి సూచనలు ఇచ్చారు.ముగింపు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజన నాణ్యత పక్కాగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్చరించారు.



# గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాగిత కృష్ణ ప్రసాదు

ప్రజాభూమి పెడన



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనితపై గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన గుడివాడ అమర్నాథ్ రాష్ట్ర హోం మంత్రి, వంగళపూడి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఒక నీతిమాలిన చర్య అని, వైసీపీ నాయకులు మహిళలను ఒక ఆట బొమ్మలాగా చూస్తున్నారా అని ప్రశ్నించారు..



కృష్ణజిల్లాలో సమాచార శాఖ డిడిగా విశిష్ట సేవలు అందించి పదోన్నతి పై జాయింట్ డైరెక్టర్గా విజయవాడ డైరెక్టర్ కార్యాలయానికి వెళుతున్న ఎం వెంకటేశ్వర ప్రసాద్ ను కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశానికి విచ్చేసి అభినందిస్తూ సన్మానించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు దాస్, సిలార్ దాదా, కొడాలి శర్మ, కూనపురెడ్డి శ్రీనివాసరావులు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 19, జూన్ 2026

# జీఎస్టీ ఆదాయ వృద్ధికి శాఖల మధ్య సమన్వయం అవసరం

**వాణిజ్య పన్నులు, వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.**

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వృద్ధిలో వస్తు సేవల పన్ను (జీఎస్టి) కీలక పాత్ర పోషిస్తుందని, జీఎస్టీ ఎగవేతలను అరికట్టి ఆదాయాన్ని పెంచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి వాణిజ్య పన్నుల శాఖ వివిధ లైన్ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, ప్రభుత్వ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు, మైనింగ్ కార్యకలాపాలు, పంచాయతీలు, సివిల్ సప్లైస్, సంక్షేమ శాఖలు, ఇంజినీరింగ్ శాఖలు తదితర విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని వాణిజ్య పన్నుల శాఖకు సకాలంలో అందజేయాలని సూచించారు. సంబంధిత శాఖల వద్ద ఉన్న కాంట్రాక్టు పనులు, చెల్లింపులు, టిడిఎస్ మినహాయింపులు, మైనింగ్ లైసెన్సులు, ఇసుక రీచ్‌లు, కస్టమ్ మిల్లింగ్ తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని పంచుకోవడం ద్వారా పన్ను ఎగవేతలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. ఆర్ ఆండ్ ఆర్ పనులు నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ శాఖలు, జడ్పీ, ఎంపీడీవోలు, ప్రణాళికా శాఖ, మైనింగ్, సివిల్ సప్లైస్ తదితర శాఖలు పెండింగ్‌లో ఉన్న సమాచారాన్ని వచ్చే వారం నాటికి అందించాలని ఆదేశించారు. వివిధ శాఖల్లో వినియోగిస్తున్న అద్దె వాహనాలకు సంబంధించిన టిడిఎస్ వివరాలు సమర్పించాలన్నారు. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖలో నిర్వహిస్తున్న



ఆయా అంశాలకు సంబంధించి వివరాలు అందించాలన్నారు. శాఖల మధ్య సమాచార మార్పిడి మరింత సమర్థవంతంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని వెయింగ్ బ్రిడ్జిలను పన్ను చట్టాల పరిధిలోకి తీసుకురావడంలో లీగల్ మెట్రాలజీ శాఖ అందించిన సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. అలాగే అక్రమ కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన సమాచారాన్ని సంబంధిత దర్యాప్తు సంస్థలకు అందజేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇందుకు సంబంధించి పోలీసు శాఖ వివరాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. గత ఏడాది జి ఎస్ టి అమలులో ఏలూరు జిల్లా 95 శాతం లక్ష్యాలు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, అదే స్ఫూర్తితో ఏడాది కూడా కృషి చేయాలన్నారు. జీఎస్టీ వసూళ్ల పెంపు, పన్ను ఎగవేతల నివారణ మరియు ప్రభుత్వ ఆదాయ వృద్ధి లక్ష్యాల సాధనలో అన్ని శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. సమావేశంలో వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనరు బి. నాగార్జునరావు, జెడ్పి సిఇఓ పి. జగదాంబ, డిపివో జి.వి.కే. మల్లిఖార్జునరావు, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలి

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్రంలో కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని వైసిపి నాయకులు ప్రయత్నిస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి విమర్శించారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సాయికృష్ణ అదృశ్యమైన ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత సీఐపై చర్యలు తీసుకుందని తెలిపారు. అయితే, ఈ ఘటనను కులానికి ఆపాదిస్తూ ప్రజలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయించడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా కుల విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, అలాంటి రాజకీయాలను ప్రజలే తిప్పికొట్టాలని ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు.

## కొల్లేరు సమస్యపై త్వరలో శుభవార్త

-ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కొల్లేరు ప్రాంత ప్రజలు, జిరాయితీ రైతుల దశాబ్దాల నాటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో కొల్లేరు జిరాయితీ రైతులతో సమావేశమైన ఆయన, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, కేంద్ర సాధికారత కమిటీ , సుప్రీంకోర్టుకు నివేదికలు సమర్పించినట్లు వెల్లడించారు. కొల్లేరు పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులు, స్థానిక ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. జిరాయితీ, డి-ఫామ్ పట్టాల డీ-నోటిఫికేషన్ దిశగా కృషి కొనసాగుతోందని, త్వరలోనే కొల్లేరు ప్రజలకు శుభవార్త అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాటు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి గురువారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం గురువారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి శిబిరాన్ని పరిశీలించి వైద్య సేవల తీరును సమీక్షించారు. శిబిరానికి హాజరైన అవసరార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అనంతరం మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఏలూరు నియోజకవర్గంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా ప్రజలు వచ్చి ఈ సేవలను వినియోగించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి శ్రేణుల భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

-ర్యాలీలో సైకిల్ రిక్షా తొక్కిన మంత్రి నిమ్మల.



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ప్రధానిగా మోడీ 12 ఏళ్లు పూర్తి, కూటమిపాలన రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పాలకొల్లులో కూటమి శ్రేణులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాలకొల్లు నియోజకవర్గం నుంచి టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. పూలపల్లి సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి నిమ్మల పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడినుంచి ప్రారంభమైన ర్యాలీ రైల్వే గేటు సెంటర్, లాకుల ప్రాంతం, కెనాల్ రోడ్డు, గాంధీ బొమ్మల సెంటర్, పెద్ద గోపురం సెంటర్, పాత పోలీస్ స్టేషన్, ఎడ్ల బజారు, పెనుమదం రోడ్డు గుండా బ్రాడీపేట బైపాస్ రోడ్డు రామచంద్ర గార్డెన్స్ సభాస్థలి వరకు దాదాపు నాలుగు కిలోమీటర్ల పైబడి సాగింది. ర్యాలీ లో మంత్రి నిమ్మల రామానాయుడు మోటార్ సైకిల్ నడుపుతూ మధ్యలో సైకిల్ రిక్షా ఎక్కి కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ చేస్తూ, పలకరిస్తూ సాగారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు తదితర నాయకులు పాల్గొన్నారు. ర్యాలీలో మోటార్ సైకిల్ కట్టిన టిడిపి, జనసేన, బిజెపి జెండాలు రెపరెపలాడాయి. ర్యాలీ పెద్ద ఎత్తున విజయవంతం అవడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం చోటుచేసుకుంది.

## అంగన్‌వాడి చిన్నారులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పాలకొల్లు ఏబీ స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగనవాడి కేంద్రంలో ఐదు సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకుని ప్రథమ తరగతిలో ప్రవేశం పొందుతున్న చిన్నారుల కోసం ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ టోపీలు ధరింపజేసి, వారి విద్యా జీవితంలో కొత్త దశకు స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సీడీపీఓ ఎం. ఉమా , ప్రథమ్ కోఆర్డినేటర్ ఎం. కుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ పి. సత్య వేణి , పాలకొల్లు మండల విద్యాశాఖాధికారి గుమ్మళ్ల వీరాస్వామి , ఏబీ స్పెషల్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సశికళ గారు, తల్లిదండ్రులు, అంగనవాడి కార్యకర్తలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి గుమ్మళ్ల వీరాస్వామి మాట్లాడుతూ, అంగనవాడి కేంద్రాల నుంచి ప్రథమ తరగతిలోకి ప్రవేశిస్తున్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. సీడీపీఓ ఎం. ఉమా మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, భద్రత మరియు సమగ్ర అభివృద్ధి విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే కుటుంబ సభ్యుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం చిన్నారులకు మరపురాని అనుభూతిని అందించగా, ప్రథమ తరగతిలో అడుగుపెడుతున్న చిన్నారులకు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా తటవర్తి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా తట్టవర్తి కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ సంఘ పటిష్టతకు, ఆర్యవైశ్య సంఘ సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ ప్రముఖులు నాలం బాపిరాజు, మటూరి నరసింహ మూర్తి, రేపాక ప్రవీణ్ భాను, తట్టవర్తి సుధాకర్ రావు, మామిడి బాబు, సనిశెట్టి లీలా భవన్ నారాయణ, కార్మూరు శ్రీరాములు తదితరులు కృష్ణమూర్తిని ఘనంగా అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రాలు, శిశుగృహాల తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి ఐఏఎస్ గురువారం ఏలూరు జిల్లాలోని పలు అంగన్వాడీ కేంద్రాలు, శిశుగృహాలను సందర్శించి పరిశీలించారు. శిశుగృహంలో ఆశ్రయం పొందుతున్న ఎనిమిది మంది చిన్నారుల వ్యక్తిగత కేసుల వివరాలను తెలుసుకున్న ఆమె, వారి దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలని అధికా



రులకు సూచించారు. శిశుగృహ పరిసరాలను పరిశీలించిన అనంతరం అక్కడి సిబ్బంది అంకితభావంతో, సమన్వయంతో పనిచేస్తున్నారని అభినందించారు. జిల్లాలో మిల్క్ బ్యాంక్ కార్యక్రమాన్ని మరింత ప్రోత్సహించాలని, ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డు వద్ద ప్రజలకు అవగాహన కల్పించాలని డిసిపివో సి.హెచ్. సూర్యచక్రవేణికి సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి. సుజాతారాణి,కార్యాలయ సిబ్బంది మౌనిక, డిసిపివో సి.హెచ్. సూర్యచక్రవేణి, డిసిపియు సిబ్బంది రాజేష్, రాజకుమార్,శిశుగృహ మేనేజర్ భార్గవి పాల్గొన్నారు.

## మొక్క నాటిన కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ ఇంటికి విచ్చేసి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మొక్క నాటారు. 2 ఏళ్ల నమ్మకం కార్యక్రమానికి పాలకొల్లు విచ్చేసిన కేంద్రమంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాసవర్మ పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ ఇంటికి విచ్చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి, ఉన్నమట్ల కబర్ధి, జక్కంపూడి కుమార్,కొల్లి నరసింహ మూర్తి, వేరుకొండ దుర్గాప్రసాద్, మల్లవోలు సురేష్,చెరుకూరి శ్రీనివాస్, తొలేటి చంటి, వాసా మహేష్, గవర పవన్,పులఖండం కీర్తిచంద్,పసుపులేటి నందబాబు,కోరాడ సూరిబాబు, బెల్లంకొండ నరసింహారావు,గుడాల ఈశ్వర్,అడ్డాల దాసు,ఇనుకొండ శేషాద్రి ,బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి,చందానిలక్ష్మీనారాయణ ,బొక్కా నరసింహమూర్తి, అవెన్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు ఖండించిన దళిత సేన

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను దళిత సేన తీవ్రంగా ఖండించింది. బుధవారం సాయంత్రం ఏలూరులోని దళిత సేన రాష్ట్ర కార్యాలయంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి



ప్రకాష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలకు గుడివాడ అమర్నాథ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద ఆయనపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంపై తక్షణం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కార్యదర్శి ముత్యాల ఝాన్సీ లక్ష్మి, పెదవేగి మండల మహిళా అధ్యక్షురాలు రేమల్లె స్వర్ణకమలం పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే ఎరువుల విక్రయాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో గురువారం మండల వ్యవసాయాధికారి జె. భవాని ఎరువుల విక్రయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా యూరియా, డి.ఏ.పీ. ఎరువుల విక్రయాలు వ్యవసాయ శాఖ నిర్దేశించిన ఆన్‌లైన్ విధానం ద్వారానే జరగాలని డీలర్లకు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి విక్రయాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు మొదటి విడత ఎరువులు కొనుగోలు చేయడా



నికి ముందుగా తమ భూ వివరాలు, పంట నమోదు వివరాలు సరిగా ఉన్నాయో లేదో రైతు సేవా కేంద్రాల్లో పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు. మొదటి విడత ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత మార్పులు, చేర్పులకు అవకాశం ఉండదన్నారు. ఇనాం భూములు, వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాని భూములు, దేవాదాయ భూములు, పంట నమోదు సంబంధిత వ్యత్యాసాలు ఉన్న రైతులు ముందుగానే రైతు సేవా కేంద్రాలను సంప్రదించి సరిచేసుకోవాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వివరాలను ముందుగానే సరిచూసుకోవాలని మండల వ్యవసాయాధికారి సూచించారు.

# రెండేళ్ల పాలనలో రాష్ట్రానికి పూర్వ వైభవం

- **ప్రజలే సాక్షిగా ప్రభుత్వ పనితీరుపై సమీక్ష.**
- **వివిధ వర్గాల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రజలతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివిధ వర్గాల ప్రజలను కలిసి వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ, పాలన పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు, చేనేత కార్మికులు, దివ్యాంగులు, ఆటో డ్రైవర్లు, రైతులు, డీఎస్సీ అభ్యర్థులు, ఎస్సీ సోదరులు, పీఎం సూర్యఘర్ రూఫ్‌టాప్ సోలార్ పథకం లబ్ధిదారులు, ఆటో డ్రైవర్ సంక్షేమ పథకం లబ్ధిదారులు, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా లబ్ధిదారులతో ఎమ్మెల్యే ప్రత్యేక వేరు వేరు సమావేశాలు నిర్వహించారు. గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకువచ్చిన మార్పులను లబ్ధిదారులు ఎమ్మెల్యేకు వివరించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులకు అండ లభించిందని, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులకు భరోసాగా నిలిచాయని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, దివ్యాంగులు సహా అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా పాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు



అవకాశం లభిస్తుందని బండారు పేర్కొన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, సోలార్ పథకాలు, చేనేత కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయూత, దివ్యాంగుల సంక్షేమ పథకాలు వంటి అనేక కార్యక్రమాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందినట్లు ఆయన వివరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల నుంచి వచ్చిన సూచనలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పంట బోదిపై అక్రమ నిర్మాణం..!

- గోపాలపురంలో షాపుల నిర్మాణం, రైతుల్లో ఆందోళన
- ఇరిగేషన్ కార్యాలయం పక్కనే పనులు జరుగుతున్నా స్పందించని అధికారులు.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో వ్యవసాయ భూములకు ప్రాణాధారంగా ఉన్న పంట బోదిపై అక్రమ నిర్మాణాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గ్రామ ప్రధాన రహదారిపై బహిరంగంగానే షాపుల నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, గ్రామానికి చెందిన ఓ మాజీ సర్పంచ్ భర్త పంట బోదిని మట్టితో, తూరలతో పూడ్చివేసి దానిపైనే వాణిజ్య సముదాయం నిర్మించేస్తున్నారు. గోపాలపురం ప్రధాన కాలువ నుంచి కిలో మీటర్ల మేర విస్తరించి ఉన్న వ్యవసాయ భూములకు సాగునీరు అందించే ఈ పంట బోది ఖరీఫ్, రబీ సీజన్లలో కీలక పాత్ర పోషిస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కళ్లముందే నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు. నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశానికి సమీపంలోనే ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఉండటం గమనార్హం. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు, రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానిక



నీటి సంఘం ప్రతినిధులు కూడా ఈ వ్యవహారాన్ని పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

**సాగునీటి సరఫరాపై ప్రభావం**

పంట బోది పూర్తిగా ఆక్రమణకు గురైతే వందల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీటి సరఫరా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వెంటనే అక్రమ నిర్మాణాలను నిలిపివేసి, పంట బోదిని యథాస్థితికి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా వనరులను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. గోపాలపురంలో పంట బోదిపై జరుగుతున్న నిర్మాణాలపై జిల్లా అధికారులు తక్షణమే దృష్టి సారించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వలస కూలీల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం - విద్యా సామాగ్రి పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదరికం చదువుకు ఆటంకం కాకూడదనే సంకల్పంతో నిర్వహిస్తున్న అను విద్యా బ్యాంక్ ద్వారా ర్యాలి పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న వలస కూలీల చిన్నారులకు, బిక్షాటన చేసుకునే చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించగా, చిన్నారులకు అక్షరాల



పరిచయం చేసి విద్య పట్ల ఆసక్తి పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం దాతలు అన్నపూర్ణ శేఖర్, చింతా లావణ్య కుమార్, మచ్చా నిరంజన్ కుమార్, కె. సతీష్ బాబు, నెమలిపురి కుటుంబ సభ్యులు సమకూర్చిన పలకలు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. సుమారు 280 మంది వలస కూలీల చిన్నారులు, బిక్షాటన చేసుకునే చిన్నారులు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు లబ్ధి పొందారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా పేద చిన్నారులకు విద్యా సహాయం, స్కాలర్‌షిప్‌లు, ఉచిత విద్యా సామాగ్రి పంపిణీ, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యా సేవలను విస్తృతంగా అందిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

## శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు పరామర్శ



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి సాయిస్ఫూర్తి హాస్పిటల్ సీఈవో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రసార ప్రధాన కార్యదర్శి గూడా విజయరాజును ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు గురువారం పరామర్శించారు. ఇటీవల గుండెకు సంబంధించిన చికిత్స చేయించుకున్న విజయరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మోషన్ రాజు, వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటూ పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో చురుకుగా కొనసాగుతున్న విజయరాజు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంబోలు పోసిబాబు, కొమ్మిరెడ్డి నారాయణ, కొయ్యే దుర్గారావు, నామా ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి నిర్వాసితుల పునరావాస కాలనీని త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్‌కు శ్రీరామగిరి నిర్వాసితులు వినతి

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

తాడ్వాయిలో నిర్మిస్తున్న శ్రీరామగిరి గ్రామానికి చెందిన పోలవరం నిర్వాసితుల పునరావాస కాలనీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్థానిక మాజీ సర్పంచ్ పులి సంతోష్ కుమార్, గ్రామ నిర్వాసితులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. గురువారం నిర్వాసితుల సమస్యలపై కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి వారు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పునరావాస కాలనీ పనులు నత్తనడకన సాగుతుండటం వల్ల శ్రీరామగిరి నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక వసతులైన తాగునీరు, విద్యుత్, రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని పేర్కొన్నారు. నిర్వాసితుల నివాస గృహాల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని కాలనీలో అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, తాగునీటి సౌకర్యం విద్యుదీకరణ, కాలనీలో వీధి దీపాలు ఏర్పాటును వేగవంతం చేయాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి తాడ్వాయి



పునరావాస కాలనీ పనులను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి , నిర్వాసితులు గుండిపూడి లక్ష్మణరావు, నాలారపు చంద్రావు, నాలారపు సత్యనారాయణ, బాబురావు, ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా నాని నియామకం

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తూర్పుగోదావరి జిల్లా ఆంధ్ర-తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన పప్పుప్పుల లక్ష్మణరావు (నాని) నియమితులయ్యారు. ఈ మేరకు ట్రస్ట్ అధ్యక్షులు పన్నాల పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి) నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు, సభ్యులు నానికి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే అన్ని జిల్లాల కమిటీ



లను ప్రకటించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు వెల్లడించారు. నియామకంపై స్పందించిన నాని, రాధా రంగా అభిమానులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ట్రస్ట్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సేవా కార్యక్రమాలతో పాటు యువతను సంఘటితం చేసే దిశగా ట్రస్ట్ పనిచేస్తోందని, జిల్లా స్థాయి యూత్ కమిటీల ఏర్పాటులో భాగంగానే తనకు ఈ బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్మన మణిబాబు నాని నియామకాన్ని స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు. ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## పదవ తరగతి ప్రతిభవంతులకు మానవతా ప్రతిభ పురస్కారాలు

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తాళ్లపూడి శాఖ ఆధ్వర్యంలో మానవతా ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. మానవత శాఖ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 18 మంది విద్యార్థులతో పాటు, ఇంటర్మీడియట్‌లో ప్రథమ స్థానం సాధించిన 6 మంది ప్రతిభావంతులను సత్కరించారు. విజేతలకు నగదు బహుమతులు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు, మానవతా సేవా కార్యక్రమాల బ్రోచర్లు, కెరీర్ గైడెన్స్ పాంప్లెట్లు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.1,500, ద్వితీయ బహుమతిగా రూ.1,000, తృతీయ బహుమతిగా రూ.500 చొప్పున అందించారు. ఈ సందర్భంగా మానవతా సభ్యత్వ రుసుముతో పాటు స్వచ్ఛందంగా పలువురు దాతలు విరాళాలు



అందజేశారు. సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్దన్ రావు రూ.5,000, అన్న దేవరపేట గ్రామ పురోహితులు చింత సూర్య ప్రకాశ శర్మ రూ.2,000, పాస్టర్ కండెల్లి కాలేబు రూ.2,000, కాల్నీడి ప్రదీప్ రూ.1,000 విరాళంగా అందజేశారు. వారి సేవాభావాన్ని సభలో ప్రత్యేకంగా అభినందించారు. మానవతా రీజనల్ చైర్మన్ చంద్రయ్య మాస్టారు ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.500 చొప్పున ప్రోత్సాహక నగదు అందజేశారు. అలాగే గడ్డం సాయిబాబా మండలంలో మొదటి, రెండవ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.500 చొప్పున అందించి సాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్దన్ రావు, రీజనల్ చైర్మన్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య మాస్టారు, విద్యాదాత దుగ్గిరాల సూర్యనారాయణ, కోశాధికారి అప్పన హనుమంతరావు, మాజీ అధ్యక్షులు బార్నాల శంకర్, ఆంజనేయులు మాస్టారు, శాంతి ర్యాలీ కన్వీనర్ గడ్డం సాయిబాబా, వల్లభనే రాజు, ఈసీ సభ్యులు ఇంజరపు అబ్బులు, తైలం పోసిబాబు, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి, ముళ్ళపూడి గిరి, వెలుగుబంటి రఘుకిషోర్, మునేశ్వరరావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు. భగవద్గీత పాఠశాల విద్యార్థులు గోడ జనార్ధన్, దేవా హర్షతో పాటు తాళ్లపూడి జడ్‌పీహెచ్ఎస్ విద్యార్థులు కార్యక్రమ నిర్వహణలో సేవలు అందించారు. ప్రతిభావంతులైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మానవతా సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని విద్యతో పాటు మానవతా విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయడమే మానవతా సంస్థ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించి సహాయపడదాం

-డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.

**ప్రజాభూమిప్రతినిధి-రామచంద్రపురం**



ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించి సహాయపడం, పుట్టినరోజు ,పెళ్ళి రోజు వంటి ఫంక్షన్లకు కాకుండా వర్ధంతి కార్యక్రమానికి కూడా ఆహారాన్ని అందించి సహాయ పడాలని కోరిక చాలా ఉత్తమమైనదని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ ఇంటర్నేషనల్ జాయింట్ ట్రెజరర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర్‌రావు అన్నారు. అలయన్స్ క్లబ్ అఫ్ రెయిన్బో ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల బంధువులు, ప్రజలకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. బాయనం చిన్న వారి అక్క మౌన రేఖ తల్లి భాయనం మాణిక్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరిగిం ది. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ మెంబెర్ అల్లె వనుము శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని తెలియచేశారు రీజియన్ చైర్మన్ అల్లె నాగేంద్ర జోన్ చైర్మన్ కిర ణ్ కుమార్ శ్రీదేవి దీపిక అనూష రాణి ప్రమీల నాగేశ్వరావు శ్రీనివాస తదితరులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమం జయప్రదం అవ్వటానికి కృషి చేసిన కిరణ్ కు డా చప్పిడి అబీనందనలు తెలియచేసారు

## ప్రధాన రహదారి చెరువును తలపిస్తుంది..

రోడ్డుకి ఇరువైపులా ఎత్తు చేయడంతో ..

ఏమీ పట్టని పట్టణ టు ఉన్న పంచాయతీ అధికారులు.

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం.**



మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ మండల కేంద్రమైన పాత బస్టాండ్ నందమూరి తారక రామారావు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి గతంలో కూడా చిన్న వర్షం పడితే ఆ ప్రదేశం చెరువులా తలపిస్తుంది నిన్న పడ్డ చిన్న వర్షానికి చిన్న చెరువుల మారింది రానున్న వర్షాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో అధికారులు గమనించగలరు ఇరువైపులా మట్టి పోసి ఎత్తు చేయడంతో నీరు ఎటు వెళ్లకపోవడం అక్కడ రోడ్డుపై నీళ్లు నిలిచిపోయి రహదారి మొత్తం పెద్ద గుంతలుగా ఏర్పడింది ప్రాంతంలో నీరు ఉండటంతో అటుగా వెళుతున్న ద్విచక్ర వాహనాల వారు ఆ నీటి అడుగున ఉన్న గుంతలను గుర్తించకపోవడంతో ప్రమాదంలో పడుతున్నారు కావున అధికారులు స్పందించి నీటిని బయటకు వెళ్లే విధంగా చూడాలని అలాగే రోడ్డుకు విరువైపులా ఎత్తుగా పోసిన మట్టిని తొలగించాలని వాహనదారులు ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థులకు పుస్తకములు బ్యాగులు పంపిణీ



**ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి**

చదువే సంపదనీ, పంచెకొద్దీ పెరిగే గొప్ప సంపదనీ చనుబండ పీ ఏ సీ ఎస్ ఛైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. గురువారం ఉదయం చనుబండ మెయిన్ ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థినీ, విద్యార్థులకు మోరంపూడి శ్రీనివాస రావు టెస్ట్ పుస్తకాలు, బ్యాగ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మన విద్యా శాఖా మాత్యులు నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్కూళ్ళ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నారని, అందువల్లనే గత 10 వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులుమంచి ప్రతిభ కనబరచి మంచి మార్కులు సాధించారని మోరంపూడి కొనియాడారు. చక్కగా చదువుకొని, అభివృద్ధి చెంది ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులుకు మోరంపూడి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షెహనాజ్, ఉపాధ్యాయుడు మోదుగు రవికుమార్, బూత్ కన్వీనర్ పరసా శ్రీను,నూజివీడు నియోజక వర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రాము,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాంధ్రకు మద్దతుగా ఉపాధి హామీ కూలీలతో యోగాసనాలు



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “యోగాంధ్ర” కార్యక్రమానికి మద్దతుగా తాళ్లపూడి మండలంలోని ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో యోగాసనాలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో రమాదేవి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీలకు యోగా ప్రాముఖ్యతను వివరించి యోగాసనాలు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజూ కొంత సమయం యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఉపాధి పనులకు వచ్చే కూలీలు ఆరోగ్యంగా ఉండేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజక వర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. అలాగే పదో తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించి, వారి ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా మద్దిపాటి సూర్య ప్రభాకరరావు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యను జీవితంలో అత్యంత విలువైన సంపదగా భావించి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి ప్రకాశం, మద్దిపాటి రామరావు, మద్దుకూరి సోమసుందరం, ఇమ్మణ్ణి రాధాకృష్ణ, మద్దుకూరి జానకిరామయ్య, చెరుకూరి వెంకట్రావు, గెడ్డం జగన్, పోకనాటి ముత్యాలరావు, కాకర్ల సత్యేంద్ర, నామన బుర్రయ్య, అన్నమరెడ్డి రమణ, కూచిపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ సిబ్బంది సామర్థ్యాభివృద్ధికి శిక్షణ కార్యక్రమం

సిబ్బంది నైపుణ్యాల పెంపుతో గ్రామస్థాయిలో సుపరిపాలనకు బాటలు: ఎంపీడీవో వెంకటరామన్.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు “శిక్షణ అవసరాల విశ్లేషణ” (ట్రైనింగ్ నీడ్స్ అనాలిసిస్)పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రామన్ మాట్లాడుతూ, శిక్షణ అవసరాల విశ్లేషణ ద్వారా పంచాయతీరాజ్ సిబ్బంది ప్రస్తుత జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, విధుల నిర్వహణ సామర్థ్యాలు, మెరుగుపరచాల్సిన నైపుణ్యాలను గుర్తించే అవకాశం కలుగుతుందని తెలిపారు. సిబ్బంది అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం ద్వారా పరిపాలన, ఆర్థిక నిర్వహణ, డిజిటల్ సేవలు, సంక్షేమ పథకాల అమలు, చట్టపరమైన అంశాల్లో వారి సామర్థ్యాలను మరింత పెంపొందించవచ్చని పేర్కొన్నారు. సిబ్బంది సామర్థ్యాభివృద్ధితో గ్రామ పంచాయతీల పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగవంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా అందించే అవకాశాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో సుపరిపాలనను ప్రోత్సహిస్తూ పంచాయతీరాజ్ సంస్థలను మరింత శక్తివంతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలి..

- యోగా వల్ల ఆరోగ్యపరంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా ఆత్మవిశ్వాసం పెంపొందడం లాంటి ప్రయోజనాలు ఉన్నాయి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో టూరిజం డెస్టినేషన్ యోగా సంబంధిత "యోగాంధ్ర" కార్యక్రమం
- నిర్వహణ.. పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, మార్కెట్ యార్డు చైర్మన్ భూమా నాగరాగిని, తదితరులు





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పర్యాటక శాఖ మరియు ఆయుష్ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని టూరిజం డెస్టినేషన్ ఆధ్యాత్మిక ప్రాంతం, పర్యాటక స్థలమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో "యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, మార్కెట్ యార్డు చైర్మన్ భూమా నాగరాగిని, తదితరులు పాల్గొన్నారు. ఇందులో జిల్లా కలెక్టర్, మార్కెట్ యార్డు చైర్మన్, తదితరులు యోగాసనాలు చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. యోగా మాస్టార్లు డా.ఏ.మురళీకృష్ణ, రవిప్రసాద్, గోవిందరెడ్డి, మమతా కర్నూలు, ఎం.రాజశేఖర్ రెడ్డి, తిప్పయ్య అందరిచేత యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా తాడిపత్రి పట్టణంలోని ఆధ్యాత్మిక ప్రాంతం, పర్యాటక స్థలమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో "యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించామన్నారు. యోగ మీద అందరికీ అవగాహన ఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై అవగాహన వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 25 లక్షల వరకు జనాభా ఉంటారని, యోగాను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరుతున్నామన్నారు. యోగా వల్ల రకరకాల ప్రయోజనాలు ఉన్నాయని, ఆరోగ్య పరంగా, సామాజిక ప్రయోజనాలు, వ్యక్తిగతంగా ఆత్మవిశ్వాసం పెంపొందడం లాంటి ప్రయోజనాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు కూడా యోగా చేయడం ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాపై కాంపిటీషన్స్ చేపట్టడం జరిగిందని, దాంట్లో గెలిచిన వాళ్లందరిని కూడా రాష్ట్ర స్థాయి కూడా పంపించడం జరిగిందన్నారు. ఇదే కాకుండా సుమారుగా మూడు లక్షల మంది దాకా జిల్లా వ్యాప్తంగా యోగా మీద శిక్షణ కూడా చేస్తున్నామన్నారు. యోగా మీద అవగాహన కల్పించాలని శిక్షణ ఇస్తున్నామని, ఇందులో పాల్గొన్నట్లయితే వాళ్లు స్వయంగా వాళ్ల ఇంట్లో కూడా చేయడానికి అవకాశం ఉందన్నారు. కేవలం సమయం మాత్రమే కేటాయించి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునే ఒకే ఒక్క అవకాశం యోగా ద్వారానే దొరుకుతుందన్నారు. ఏదైనా ఒక క్రీడలను ఆడాలనా దానికి సంబంధించి అదనపు మెటీరియల్ అవసరం వస్తుందని, యోగా చేయడానికి అవేమి అవసరం లేదని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, దయచేసి ప్రతి ఒక్కరు కూడా ఈ ఐడివై క్యాంపెయిన్ లో భాగంగా పాల్గొనాలన్నా రు. టూరిజం డెస్టినేషన్ మీద అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 50 ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా టూరిజం డెస్టినేషన్ యోగా చేసేందుకు రెండు ప్రాంతాలను తీసుకోవడం జరిగిందన్నారు. తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం, గుత్తి కోట లాంటి ప్రాంతాల్లో యోగా చేయడం ద్వారా ఈ ప్రాంతాల గురించి అందరికీ తెలిసే అవకాశం ఉంటుందన్నారు. తాడిపత్రిని టెంపుల్ సిటీ అంటారని, చాలా వరకు ప్రాచీనమైన దేవాలయాలు తాడిపత్రిలో ఉన్నాయని, ఇక్కడ యోగా చేసినట్లయితే ఖచ్చితంగా మిగిలిన వాళ్లకు దీనికి సంబంధించిన కొంత అవగాహన వస్తుందని, ఇలాంటి దేవాలయాలు ఇక్కడ ఉన్నాయని జనాలకి అవగాహన వస్తుందనే ఉద్దేశంతో ఇక్కడ చేయడం జరుగుతోందన్నారు. పురాతనమైన గుత్తి కోటలో కూడా ఈనెల 20వ తేదీన యోగా కార్యక్రమం చేపడుతామన్నారు. ఈ సందర్భంగా యోగా డే సంకల్పాన్ని యోగా మాస్టర్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డీఓ రామ్మోహన్, హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్య నాయక్, ఆయుష్ వైద్యాధికారి డా.తిరుపతి నాయుడు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డ్వామా పిడి సలీం భాష, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహసీల్దార్ రవిచంద్ర, ఎంపిడిఓ చలపతి, డిఈ రాంప్రసాద్ రెడ్డి, ఏఈలు నాగేంద్ర, తేజ, ఏక్నాథ్, ఎంఈఓలు నాగరాజు, రామ గోవిందరెడ్డి, అధికారులు, అనధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసులు ఇల్లు కూల్చి వేయడం తగదు

### -బాధితులకు అన్ని విధాలా న్యాయం చేయాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం హస్నాబాద్ లో నివాసం ఉన్న సమీవుల్లా, షకీలా బేగంలు నివాసాన్ని ఈ నెల 17 న ఉన్నఫళంగా పోలీసులు మూకుమ్మడిగా జేసిబితో కూల్చి వేయడం తగదని న్యాయవాదులు హిదయతుల్లాఖాన్, శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో బాధితులతో కలిసి న్యాయవాదులు విలేకరులతో మాట్లాడారు. చిన్న వెంకటమ్మ, తిమ్మక్క అనే పేర్లతో కోర్టులో 4/93 అనే నెంబరు తో సివిల్ కేసు వేసుకోగా తమ కక్షిదారులపై పోలీసులు దాడులు చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. తమ కక్షిదారులు పేదలని, స్థానిక తహసిల్దార్ ఇంటి పోజిషన్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారని తెలిపారు. గత 40 ఏళ్లుగా అదే స్థలంలో నివాసం ఉన్నారని పేర్కొన్నారు. హై కోర్టు ఇచ్చిన షూట్ లో మా కక్షిదారులు పేర్లు లేవని, ఒక వేళ కోర్టుకు వెళ్ళిన వారికి న్యాయస్థానం రక్షణ కల్పించండి అని మాత్రమే వుందే తప్పా ఇంటిని స్వాధీనం చేసుకోమని ఎక్కడా కోర్టు ఉత్తర్వుల్లో లేదన్నారు. అలాంటి సమయంలో పోలీసులు ఇంట్లో ఉన్న సామానులు బయట పడివేయడం, ఇంటిని ధ్వంసం చేయడం తీవ్ర బాధాకరమన్నారు. థమ కక్షిదారులకు పరువు పోవడమే కాక దాదాపుగా రూ.20 లక్షల వరకు నష్టం జరిగిందని, ప్రస్తుతం బాధితులు రోడ్డున పడ్డారని, దీనికి బాధ్యత ఎవరని ప్రశ్నించారు.తమ కక్షిదారులను ప్రభుత్వం, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాధితులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమంలో జన విజ్ఞాన వేదిక

### -సభ్యత్వ నమోదు పోస్టర్ల విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజంలోని రుగ్మతులను రూపుమాపేందుకు, ప్రజా ఉద్యమంలో జన విజ్ఞాన వేదిక పనిచేస్తోందని జోనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, డాక్టర్ ఈటి రామ్మూర్తి పేర్కొన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు గోడపత్రికలను స్థానిక ఎన్జీవో హోం లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూఢనమ్మకాలపై జన విజ్ఞాన వేదిక నిరంతరం పోరాటం సాగిస్తోందన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడమే జన విజ్ఞాన వేదిక ధ్యేయమన్నారు. ఇందులో భాగంగానే ప్రజల్లో సైన్స్ పై అవగాహన పెంచేందుకు పాఠశాల స్థాయి నుండి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడంతో పాటు గత 15 సంవత్సరాలుగా మూర్ఛ వ్యాధి నిర్మూలనకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ జూన్ విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరి సమాజాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు ఓబులేసు, టీకే లక్ష్మీపతి, నాగరాజు గుప్త, ఉగ్రప్ప, అబ్దుల్ హక్, అంజినరెడ్డి, ఆదినారాయణ, కోదండరాం, శివయ్య, ప్రసాద్, రాజశేఖర్, అంజినప్ప, జనార్ధనాచారి, జగన్మోహన్ రెడ్డి, జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలపై నిర్మూలనకు ప్రత్యేక పోరు...

### -ఆయిల్ బాల్స్‌తో నియంత్రణ చర్యలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పర్యవేక్షణలో గురువారం పలు ప్రాంతాల్లో నిల్వ నీరు ఉన్న గుంతలు, మురుగు కాలువలు, చెరువుల పరిసరాలు, దోమల లార్వా పెరిగే అవకాశమున్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్‌ను వినియోగించి దోమల నియంత్రణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. దోమల లార్వా పెరుగుదలను అరికట్టడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడటమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, డబ్బాలు, కొబ్బరి చిప్పలు తదితర వస్తువుల్లో నీరు నిల్వ కాకుండా తరచూ శుభ్రం చేయాలని కోరారు. అలాగే మున్సిపాలిటీ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని దోమల నిర్మూలన చర్యలను విస్తృతంగా చేపట్టారు. ప్రజల భాగస్వామ్యంతోనే దోమల బెడదను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు.

## బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లాలో నీ శ్రీకాళహస్తిలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఇన్చార్జ్ చెర్రీ రామచంద్ర యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి బోడె రామచంద్ర యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. మధ్యాహ్నం పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెర్రీ రామచంద్ర యాదవ్ తో పాటు బీసీవై పార్టీ సీనియర్ నాయకులు వంకాయల రమణయ్య యాదవ్ ఆ పార్టీ మహిళా విభాగం కో కన్వీనర్ గన్నవరపు హిమబిందు ,పార్టీ సీనియర్ నాయకులు మునిశేఖర్ యాదవ్, బత్తయ్య ,ఈశ్వర్ ,శ్రీకాళహస్తి మండల కన్వీనర్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.




## పట్టణంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు....!!

### -ఆయిల్ దుకాణాలతో పాటు పలు షాపుల మూత....!! -కల్తీ, అక్రమ వ్యాపారాలపై అనుమానాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో గురువారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారనే ప్రచారం ఒక్కసారిగా వ్యాపించడంతో వ్యాపార వర్గాల్లో కలకలం నెలకొంది. ముఖ్యంగా వంటనూనెల వ్యాపారం నిర్వహిస్తున్న మూడు ప్రధాన దుకాణాలతో పాటు మరికొన్ని వ్యాపార సంస్థలు కూడా షట్టర్లు దించేయడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. వ్యాపార సమయాల్లో సాధారణంగా తెరిచి ఉండే దుకాణాలు ఒకేసారి షట్టర్లు దించేయడంతో ప్రజల్లో అనేక సందేహాలు తలెత్తాయి. అయితే అధికారులు నిజంగా తనిఖీలు నిర్వహించారా, ఏ శాఖకు చెందిన బృందం పట్టణంలోకి వచ్చిందా, లేక కేవలం ప్రచారమేనా అనే అంశాలపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. విజిలెన్స్ అధికారులు తనిఖీలకు వచ్చారనే ప్రచారం వేగంగా వ్యాపించడంతో ప్రధానంగా వంటనూనెల వ్యాపారం నిర్వహిస్తున్న మూడు దుకాణాలు హఠాత్తుగా మూతపడడం స్థానికంగా కలకలం రేపింది. అయితే ఈ తనిఖీలు నిజంగా జరిగాయా, జరిగి ఉంటే ఏ శాఖకు చెందిన అధికారులు నిర్వహించారనే విషయంపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. హిందూపురం పట్టణంలో నిత్యావసర వస్తువుల విక్రయాలకు సంబంధించిన కల్తీ ఆరోపణలు, అలాగే స్థానికంగా "జీరో వ్యాపారం"గా పిలవబడే అక్రమ లావాదేవీలపై గతంలోనూ పలు సందర్భాల్లో చర్చ జరిగింది. గురువారం మూతపడిన కొన్ని దుకాణాల విషయంలో కూడా ఇలాంటి అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నప్పటికీ, వాటిని నిర్ధారించే అధికారిక సమాచారం ప్రస్తుతం అందుబాటులో లేదు. వినియోగదారుల ఆరోగ్యానికి సంబంధించిన వస్తువుల నాణ్యతపై ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. ఆహార భద్రత, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్ తదితర విభాగాలు సమన్వయంతో తనిఖీలు చేపట్టి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే వినియోగదారుల ప్రయోజనాలు కాపాడబడతాయని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహిస్తున్న నిజాయితీ గల వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అక్రమాలకు పాల్పడే వారిపైనే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాపార వర్గాలు కూడా అభిప్రాయపడుతున్నాయి. గురువారం చోటుచేసుకున్న ఈ పరిణామాలపై సంబంధిత అధికారులు అధికారికంగా స్పందిస్తేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అప్పటి వరకు విజిలెన్స్ తనిఖీల ప్రచారం, దుకాణాల మూసివేత, కల్తీ మరియు అక్రమ వ్యాపారాలపై వినిపిస్తున్న అనుమానాలు హిందూపురం పట్టణంలో హాట్ టాపిక్‌గా కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఆహార భద్రత ప్రమాణాలు, బిల్లుల నిర్వహణ, నిల్వలు, నాణ్యత నియంత్రణ, తూనికలు-కొలతలు, వినియోగదారుల రక్షణ నిబంధనల అమలును క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు పాటిస్తూ వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు ఇలాంటి తనిఖీలు పారదర్శకతను పెంచుతాయని, అక్రమాలకు పాల్పడుతున్న వారు ఉంటే వారిని మాత్రమే చట్టం ముందుకు తీసుకురావాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## గుడ్డం కోనేరు పనులు పరిశీలన

### -నిమజ్జనానికి అన్ని వసతులతో పూర్తి చేయాలి -పనులను పరిశీలనలో ఎమ్మెల్యే పీఏ డాక్టర్ సురేంద్ర



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో గణేష్ నిమజ్జనాలకు శాశ్వత వేదికగా రూపుదిద్దుకుంటున్న గుడ్డం కోనేరు నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు, బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి పరిశీలించారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతో గుడ్డం కోనేరు అభివృద్ధి కోసం అహుడా నిధుల నుంచి రూ.1.50 కోట్లను మంజూరు చేయించి పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నిధులతో కోనేరు అభివృద్ధి, గణేష్ నిమజ్జనాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అధికారులు పనుల పురోగతిని వివరించారు. కోనేరు దిగువ భాగంలో భారీ రాతిబండలు ఉండటంతో వాటిని తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా గోపురానికి ఎలాంటి నష్టం కలగకుండా అత్యాధునిక యంత్రాలతో జాగ్రత్తగా బ్లాస్టింగ్ పనులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అలాగే కోనేరు అడుగు భాగంలో ఉన్న పెద్ద రాళ్లను తొలగించి నిమజ్జనాలకు అనువుగా తీర్చిదిద్దే పనులు చేపట్టినట్లు చెప్పారు. పనులను పరిశీలించిన డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ, వచ్చే గణేష్ నవరాత్రుల నాటికి కోనేరు నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గణేష్ నిమజ్జనాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డీఈ వాణి, ఏఈ రాజేంద్ర ప్రసాద్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, కాంట్రాక్టర్ వైసీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### -ఇద్దరు వాహనదారులకు రూ.20 వేల జరిమానా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం హిందూపురం టూ టౌన్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వాహనదారులను పోలీసులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.20,000 జరిమానా విధించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఇది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు మద్యం సేవించిన అనంతరం వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను వినియోగించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం లక్ష్యంగా ఇటువంటి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరిని ఓటర్లుగా నమోదు చేయాలి

### -ఎస్ఐఆర్ పురోగతిపై జాయింట్ కలెక్టర్ సమీక్ష



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అర్హత కలిగిన వారందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని పరిశీలించేందుకు గురువారం హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఇంటింటి సర్వే నిర్వహణ, ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, ధృవీకరణ తదితర అంశాలపై అధికారు లతో సమీక్షించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్వో లు) చేపడుతున్న పనితీరును పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరిం చాలని సూచించారు. అనంతరం అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్వోలు), సూపర్‌వైజ ర్లతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతి, ఫారమ్‌ల సేకరణ, యాప్‌లో డేటా నమోదు, ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూపర్‌వైజర్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బీఎల్వోలకు అవసరమైన సూచనలు, సలహాలు అందించడంతో పాటు సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అర్హులైన ఓటరిని చేరుకొని, ఓటరు జాబితాల సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని పేర్కొంటూ, అధికారులు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తహసీల్దార్ జి. వెంకటేష్, లేపాక్షి తహసీల్దార్ సౌజన్య లక్ష్మి, చిలమత్తూరు తహసీల్దార్ ఎ.పి. లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంపీడీవో దామోదరమ్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మహేష్, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సూపర్‌వైజర్లు, ఎన్నికల సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విలాసవంతమైన జీవనశైలికి అలవాటు పడి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన నలుగురు యువకుల అరెస్ట్

- ఒంటరిగా ప్రయాణించే మహిళలనే లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకుపాల్పడిన ముఠా.
- మొత్తం 8 చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించిన పోలీసులు.
- సుమారు రూ.17 లక్షల విలువైన 128 గ్రాముల (16 సవర్లు) బంగారు ఆభరణాల స్వాధీనం.
- చోరీలకు వినియోగించిన రెండు ద్విచక్ర వాహనాల స్వాధీనం.



ప్రజా భూమి ప్రతినిధి, నాయుడుపేట

గత కొంతకాలంగా ఓజిలి, నాయుడుపేట మరియు పరిసర మండలాల్లో ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలలోని బంగారు గొలుసులను లాక్కెళ్లే చైన్ స్నాచింగ్ ఘటనలు వరుసగా జరుగుతున్న నేపథ్యంలో, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎ. శ్రీనివాసులు,(క్రైమ్స్) నాయుడుపేట ఎస్డీపీఓ జి. చెంచుబాబు , పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు.నాయుడుపేట రూరల్ సీఐ జి. సంగమేశ్వరరావు, ఓజిలి ఎస్ఐ కె. శ్రీకాంత్ మరియు వారి సిబ్బంది నిఘా నిర్వహిస్తూ, 17-06-2026 తేదీన ఓజిలి మండలం పెద్దపరియ క్రాస్ రోడ్డు వద్ద పిగిలాం నరేంద్ర అలియాస్ నవీన్, బల్లి లికిత్ కుమార్ అలియాస్ లిఖిత్‌లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి బంగారు చైనులు -- 6, బంగారు చెవి కమ్మ -- 1, మొత్తం బంగారం -- 128 గ్రాములు (16 సవర్లు), హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ (నెం. ఏపీ40 ఎఫ్బి 3308), సుజుకి యాక్సెస్ స్కూటర్ (నెం. ఏపీ 40 ఎల్జి 4421) స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితులు ఓజిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు మహిళల వద్ద, నాయుడుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు



మహిళల వద్ద, చిట్టమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ వద్ద, బాలాయపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ వద్ద, కోట పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఒక మహిళ వద్ద చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు అంగీకరించారు.

ఈ వివరాలను అదనపు ఎస్పీ క్రైమ్స్ శ్రీనివాసులు ఎస్పీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., సందేశం ఇస్తూ, త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో నేరాల వైపు అడుగులు వేస్తున్న యువత తమ జీవితాలను తామే నాశనం చేసుకుంటున్నారు. విలాసవంతమైన జీవనశైలి కోసం చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు వంటి నేరాలకు పాల్పడేవారిపై తిరుపతి జిల్లా పోలీసులు ఎలాంటి ఉపేక్ష చూపరు. మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడే ముఠాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కఠిన చర్యలు తీసుకొని వారిని చట్టం ముందు నిలబెడతాము. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహితుల వర్గం, ఖర్చుల తీరు పట్ల అప్రమత్తంగా ఉండాలి. యువత తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే అక్రమ మార్గాలను విడిచిపెట్టి, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి. ప్రజలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండటంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం అందించాలి. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుంది అని అన్నారు.

ముద్దాయిల వివరాలు: 1. పిగిలాం నరేంద్ర అలియాస్ నవీన్ (23), తండ్రి: లేట్.పుల్లయ్య, అన్నమేడు గ్రామం, నాయుడుపేట మండలం, తిరుపతి జిల్లా. 2. బల్లి లికిత్ కుమార్ అలియాస్ లిఖిత్ (19), తండ్రి: మనోహర్, కూచివాడపాళెం గ్రామం, నాయుడుపేట మండలం. ఇతనిపై గతంలో ఒక కేసు నమోదైంది. 3. బల్లి వెంకటేశ్వర్లు (34), తండ్రి: పోలయ్య, అన్నమేడు గ్రామం, నాయుడుపేట మండలం, తిరుపతి జిల్లా. ఇతనిపై గతంలో 7 దొంగతనాల కేసులు. (ఇతనిపై గతంలో గూడూరు మరియు నెల్లూరు పి.ఎస్ లలో కేసులు ఉన్నాయి.) 4. పిగిలాం గణేష్ (32), తండ్రి: వెంకటరమణయ్య, అన్నమేడు గ్రామం, నాయుడుపేట మండలం, తిరుపతి జిల్లా. ఇతనిపై గతంలో 4 కేసులు. ఈ సమావేశంలో డిఎస్పీలు చెంచు బాబు (నాయుడుపేట), శ్యాంసుందర్ (క్రైమ్), సిఐలు సంఘంమేశ్వర రావు, శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు. కేసును చాకచక్యంగా ఛేదించి చోరీ సొత్తును పూర్తిస్థాయిలో రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన నాయుడుపేట రూరల్ సీఐ జి. సంగమేశ్వరరావు, ఓజిలి ఎస్ఐ కె. శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ ఆర్వీ రాజు (హెచ్ సి-1891), పోలీస్ కానిస్టేబుల్ ఎన్. గంగాధర్ (పిసి-3895), ఈ. భాస్కర్ (పిసి-3508), ఎస్. వినయ్ కుమార్ పీసీ-3987)లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## తిరుపతి రూరల్ మండలంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి

-ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్,

చంద్రగిరి నియోజకవర్గాన్ని మన కూటమి ప్రభుత్వ అధినాయకుల సహాయ సహకారాలతో ఎనలేని అభివృద్ధిని చేసి చూపుతున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలంలోని ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలో ఉన్న చెన్నయగుంట చెరువు సుందరీకరణ పనులను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెరువును అభివృద్ధి చేసి, పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు సుమారు 41 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెన్నయగుంట చెరువు అభివృద్ధితో భూగర్భ జలాల పెరుగుదల, పరిసర ప్రాంతాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు, పిల్లలకు పార్క్ , ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే విహార కేంద్రంగా మారే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి స్వయంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే పులివర్తినాని

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

నేను కలలో కూడా ఊహించని పరిణామం ఎదురైంది... ఎమ్మెల్యే స్వయంగా నా ఇంటికి వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నాకు అందించడం జీవితంలో మరువలేనుసుకన్య అన్నారు



తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి మంగళం పంచాయతీకి చెందిన ఇ.సూక్యన్య కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1,57,753 రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును స్వయంగా వారి ఇంటికి వెళ్లి బాధితురాలు కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. అనంతరం సుకన్య మాట్లాడుతూ కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, ఎమ్మెల్యే పులివర్తి నాని కి తమ కుటుంబసభ్యులతరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## "ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు.. ఓటర్ల జాబితా సవరణలో ప్రజలు భాగస్వాములు కావాలి

### టీడీపీ మండల అధ్యక్షుడు చెంచురామనాయుడు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మండలంలోని కారణి పంచాయతీ పరిధిలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫార్ములను పంపిణీ చేస్తూ ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో నమోదు కావడంతో పాటు, ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాల్లోని తప్పులను సవరించడం, కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా పర్యటిస్తున్న బి ఎల్ ఓ లు ఓటర్ల వద్దకు నేరుగా చేరుకుని అవసరమైన వివరాలను సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగ టీడీపీ మండల అధ్యక్షుడు,చెంచురామనాయుడుమాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ ఇళ్లకు వచ్చే బూత్ స్థాయి అధికారులకు సరైన వివరాలు అందించి, ఓటర్ల జాబితా పారదర్శకంగా మరియు తప్పులులేకుండా రూపొందేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అర్హత ఉన్న ప్రతి వ్యక్తి ఓటు హక్కును పొందేలా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ఎన్యూమరేషన్ ఫార్ములను పూర్తి చేసి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు అధికారులు, తండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరిగిల వారి పల్లి వద్ద నిరసన చేపట్టినవిద్యార్థులతల్లిదండ్రులు.!




ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి: మండల పరిధిలోని అరిగిలవారిపల్లి వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు చేపట్టారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని మార్పులు కారణం గా తమ గ్రామానికి చెందిన 3,4,5 తరగతులు వేరే స్కూల్ లో విలీనం చేశారు.స్కూల్ విలీనం చేయడంతో తమ గ్రామానికి చెందిన పిల్లలు ఇబ్బంది పడుతున్నారని మా బడి మాకే కావాలంటూ స్కూల్ ముందు బైఠాయించి నినాదాలు చేసిన గ్రామస్తులు. 300 కుటుంబాలు ఉన్న గ్రామానికి స్కూల్ లో 3,4,5 తరగతులు లేకుండా చేస్తున్నారని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తపరిచారు. సమస్యను పలుమార్లు మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ సమస్యను ఈ విద్యా సంవత్సరం పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదంటున్న గ్రామస్తులు.

# నీట్ పునఃపరీక్షకు పగడ్బందీ ఏర్పాట్లు

### నీట్ పునఃపరీక్షను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

### నీట్ పునఃపరీక్షను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని పగడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలి : జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి

జిల్లాలో ఈ నెల 21 వ తేదీన నిర్వహించనున్న నీట్ పునఃపరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు నీట్ పునఃపరీక్ష నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎస్పీ సుబ్బరాయుడు, నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, డి ఆర్ ఓ నరసింహులు, లైజన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 21 వ తేదీన నిర్వహించనున్న నీట్ పునఃపరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా పగడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష నిర్వహణలో పాల్గొనే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి ఉండదన్నారు.. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అభ్యర్థుల తనిఖీ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, హాల్ టికెట్‌తో పాటు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఈ పరీక్షలకు జిల్లాలోని తొమ్మిది కేంద్రాలలో 4556 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. జూన్ 21 వ తేదీన మధ్యాహ్నం 2:00 గంటల నుండి 5:15 వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు పరీక్ష సమయానికి ఉదయం 11 గంటలకు రిపోర్టింగ్ సమయానికి అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అభ్యర్థుల సీటింగ్ అరేంజ్మెంట్స్ కరెక్ట్ గా ఉండేలా చూడాలన్నారు.ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో నిర్వహించనున్న నీట్ పునఃపరీక్షను ప్రశాంతంగా పారదర్శకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తాగకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాటులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్ల ను మూసి ఉంచాలని తెలిపారు.

పరీక్ష కేంద్రాల వివరాలు

1.పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నెంబర్ 1 ,ఇస్కాన్ టెంపుల్, అలిపిరి తిరుపతి. 2.ఎస్ వి యు క్యాంపు స్కూల్, బాలాజీ కాలనీ, తిరుపతి. 3.ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కాలేజ్, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి. 4.ఎస్ జి ఎస్ హై స్కూల్ , భవాని నగర్, తిరుపతి, 5.శ్రీ పద్మావతి గర్ల్స్ హై స్కూల్, బాలాజీ కాలనీ, తిరుపతి. 6. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, పద్మావతి నగర్, తిరుపతి. 7 ఎస్వి జూనియర్ కాలేజ్, ఇస్కాన్ టెంపుల్, తిరుపతి. 8 ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ వింగ్ ఎ, బాలాజీ కాలనీ తిరుపతి 9.ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ వింగ్ బి, బాలాజీ కాలనీ తిరుపతి ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్ లో కుళ్ళిన చేపలు, రొయ్యలు

### రెండు దుకాణాలు సీజ్. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్.



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరంలోని చేపల మార్కెట్లో కుళ్ళి దుర్వాసనతో కూడిన చేపలు, రొయ్యలు ఉన్న రెండు దుకాణాలను సీజ్ చేశామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనలతో, కమిషనర్ ఆదేశాల మేరకు లీలా మహల్ వద్ద గల చేపల మార్కెట్ లో వెటర్నరీ ఆఫీసర్, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. తిరుపతి నగరంలోని లీలామహల్ వద్ద గల చేపల మార్కెట్ లో 22 షాపులు ఉన్నాయి. ఇక్కడ కుళ్ళిన చేపలు విక్రాయిస్తున్నట్లు పిర్యాదులు వచ్చాయని తెలిపారు. చేపలు, రొయ్యలను ఫ్రీజర్లలో ఉంచి విక్రాయిస్తున్నారని తెలపడంతో తనిఖీ లు నిర్వ హించామని తెలిపారు. ఇందులో షాప్ నంబర్ 9, షాప్ నెంబర్ 10 షాపులలో చెడిపోయి నటువంటి నిల్వ ఉంచిన చేపలను, రొయ్యలను గుర్తించామని తెలిపారు. ఫ్రీజర్ కి మూతలు లేకుండా సరియైన పద్ధతిలో నిలువ చేయకపోవడం వలన అందులోని చేపలన్ని పురుగులు పట్టి దుర్వాసన్ వస్తోందని తెలిపారు. ఆ రెండు షాపులలో నిల్వ ఉన్నటువంటి చేపలను తీయించి వాటిపై క్రిమిసంహారకాలను చల్లించి, మున్సిపల్ వాహనంలో డంపింగ్ యార్డుకు తరలించామని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 492 నుంచి 498 వరకు 521 సెక్షన్ 541 నుంచి 546 వరకు మరియు 622సెక్షన్ లను అనుసరించి తనిఖీలు నిర్వహించి అందులో ప్రజారోగ్యమునకు హాని కలిగించే విధంగా ఉన్నటువంటి చేపలను స్వాధీనం చేసుకొని సదరు 9,10 షాపులకు ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి సీజ్ చేశామని తెలిపారు. మిగిలిన 20 షాపులకు పరిస్థితులను వివరించి ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఇప్పుడు వాళ్లు ఉంచుకున్న పరిస్థితులను పరిసరాలను మరింత మెరుగ్గా ఉంచి ప్రజల వినియోగమునకు నాణ్యమైన చేపలను ఎప్పటికప్పుడు తెచ్చుకొని విక్రయించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నాణ్యమైన చేపలు, తదితరాలను తీసుకువచ్చి ప్రజల వినియోగం వ్యాపారం చేసుకోవాలని, అలా లేనిచో ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి పై తెలిపిన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనికీలకు సంఘ నాయకులు, దుకాణదారులు సహకరించారని తెలిపారు. ఈ తనిఖీల్లో వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.





## బాల్యవివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం, హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి ,చిత్తూరు

మహిళలు మరియు బాలికలకు ఎంతో ఉపయోగపడే శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరిస్తూ శక్తీ యాప్ ను డౌన్లోడ్ చేయిస్తున్న శక్తీ టీం పోలీసులు. చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి నాన్ కేడెర్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో శక్తి బృందాలు మరియు మహిళా స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మహిళ స్టేషన్ ఎస్.ఐ. సుబ్బారెడ్డి ఈరోజు



చిత్తూరు పట్టణములోని కస్తురిబ బాలికల పాఠశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ మాట్లాడుతూ, బాల్యవివాహం ఒక పెద్ద సమస్య. బాలికలు 18 సంవత్సరాలు పూర్తిచేయక ముందే పెళ్లి జరపడం చట్ట విరుద్ధం. చిన్న వయసులో పెళ్లి చేస్తే చదువు ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు రావడం, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అందుకే మీరు చదువులో ముందుకు వెళ్లి, జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దుకోవాలి. పోక్సో చట్టం చాలా కఠినమైనది. 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులు జరిగితే దానికి కఠినమైన శిక్షలు ఉంటాయి. ఇలాంటి సంఘటన ఎప్పుడైనా ఎదురైతే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలి. అత్యవసర పరిస్థితుల్లో 112 (ఎమర్జెన్సీ నంబర్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), వంటి హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవాలి. ఇవి మీకు వెంటనే సహాయం అందిస్తాయి. బాలికల కోసం ప్రభుత్వం అందించిన శక్తి యాప్ చాలా ఉపయోగకరమైనది. ఎటువంటి ప్రమాదం ఎదురైనా ఆ యాప్‌లో సులభంగా పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. మీ భద్రత కోసం తప్పనిసరిగా ఈ యాప్ ఉపయోగించాలి.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే (ఎస్ ఓ ఎస్) బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.

# నెట్ జీరో ఉ హెల్తీ క్యాంపస్ (ఎన్ జెడ్ హెచ్ సి) కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధితిరుపతి,
సంక్షేమ నివాస సంస్థలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, కేజీబీవీలు మరియు ఇతర విద్యా సంస్థలను సుస్థిరమైన, ఆరోగ్యకరమైన, పర్యావరణ బాధ్యతాయుతమైన క్యాంపస్‌లుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నెట్ జీరో ఉ హెల్తీ క్యాంపస్ (ఎన్ జెడ్ హెచ్ సి) కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నెట్ జీరో ఉ హెల్తీ క్యాంపస్ కార్యక్రమంపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నెట్ జీరో ఉ హెల్తీ క్యాంపస్ కార్యక్రమం కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా, పర్యావరణ సుస్థిరత, వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం మరియు విద్యార్థుల సంక్షేమానికి దీర్ఘకాలిక పెట్టుబడిగా నిలుస్తుందన్నారు. తిరుపతి జిల్లాలో తొలి దశ (ఫేజ్-×) కింద మొత్తం 58 విద్యా సంస్థలను ఎంపిక చేసి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపిక చేసిన సంస్థల్లో
-10 సామాజిక సంక్షేమ హాస్టళ్లు,



-12 బీసీ సంక్షేమ హాస్టళ్లు,
-7 గిరిజన సంక్షేమ సంస్థలు,
-10 ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ సంస్థలు,
-3ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ సంస్థలు,
-12 కేజీబీవీలు మరియు 4 ఏపీఆర్ఎస్ సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారిస్తుందని తెలిపారు. వాటిలో నెట్ జీరో ఎనర్జీ కింద సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం, జల సుస్థిరత కింద వర్షపు నీటి సేకరణ మరియు భూగర్భ జలాల పునరుజ్జీవన చర్యలు, నెట్ జీరో వేస్ట్ కింద వ్యర్థాల వేరు చేయడం, కంపోస్టింగ్ మరియు రీసైక్లింగ్, అలాగే నెట్ జీరో కార్బన్ కింద మొక్కల పెంపకం మరియు పచ్చదనాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులు, ప్రభుత్వ పథకాలు మరియు సాంకేతిక వనరులను సమర్థవంతంగా వినియోగించి ప్రతి సంస్థ ఈ కార్యక్రమం పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నెట్ జీరో ఉ హెల్తీ క్యాంపస్ కార్యక్రమం అమలుకు మద్దతుగా జిల్లా ప్రాజెక్ట్ నిర్వహణ విభాగం ఏర్పాటు కోసం ఫారెస్ట్స్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రాథమిక అంచనాలు, సంస్థల వారీ కార్యాచరణ ప్రణాళికలు, మొక్కల పెంపకం, జీవవైవిధ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, పునరుత్పాదక ఇంధన చర్యలు, వ్యర్థాల నిర్వహణ, వాష్ కార్యక్రమాలు, సామర్థ్య పెంపు, ఎంఐఎస్ ఆధారిత పర్యవేక్షణ, పురోగతి నివేదికలు మరియు కార్బన్ ఆఫ్‌సెట్ కొలతలకు సంబంధించి డిపిఎంయు సాంకేతిక సహకారం అందించనున్నట్లు తెలిపారు. విభాగాల బాధ్యతలపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తూ, సౌరశక్తి ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని, డిఆర్డిఏ పంచాయతీరాజ్ శాఖలు వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను చేపట్టాలని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణకు సాంకేతిక సహకారం అందించాలని, అటవీ శాఖ మొక్కల పెంపకం మరియు జీవవైవిధ్య అభివృద్ధికి నాయకత్వం వహించాలని, శాఖ నీటి సంరక్షణ చర్యలకు మద్దతు ఇవ్వాలని అన్నారు. సంక్షేమ మరియు నివాస విద్యా సంస్థలు ప్రతి సంస్థకు నోడల్ అధికారులను నియమించి, గ్రీన్ కమిటీలను బలోపేతం చేసి, విద్యార్థులు మరియు సిబ్బంది కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా చూడాలని తెలిపారు. కార్యనిర్వహణ వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, అర్హత గల క్యాంపస్‌లలో సౌరశక్తి వినియోగం, అధిక మనుగడ రేటుతో మొక్కల పెంపకం, చురుకైన గ్రీన్ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా తిరుపతి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన నెట్ జీరో – హెల్తీ క్యాంపస్ జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ సుశీల దేవి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వి.వి.హరీష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజా సోము, సాంఘిక సంక్షేమ, గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త పద్మజ, ఫారెస్ట్ బై హార్ట్ ఫుల్ నెస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి మండలంలో దారుణం

- ఒకే కుటుంబంపై దాడి.. ఇంటికి వెళ్లే దారిని మూసివేసి వేధింపులు
- న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ ఎదుట బాధితురాలి బైఠాయింపు

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి
తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పాకాలవారిపల్లిలో ఒకే కుటుంబంపై దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన చెంగమ్మ కుటుంబంపై వెంకటేష్, హేమ, పుష్పావతి కుటుంబ సభ్యులు దాడికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం ఇంటికి వెళ్లే దారిని రోడ్డుకు అడ్డంగా ఇసుక, కంకర పోసి మూసివేశారని, గత కొన్ని నెలలుగా తమను తీవ్రంగా వేధిస్తున్నారని చెంగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నుంచి బయటకు రావడం, తిరిగి ఇంటికి వెళ్లడం కూడా కష్టంగా మారిందని ఆమె తెలిపారు. ఈ విషయమై పలుమార్లు స్థానికంగా సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో చంద్రగిరి పోలీసులను ఆశ్రయించినట్లు చెంగమ్మ వెల్లడించారు. అయితే తమ ఫిర్యాదుపై కేసు



నమోదు చేయకుండా, కేసు పెడితే ఎదురు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించినట్లు ఆమె ఆరోపించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చెంగమ్మ చంద్రగిరి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.



తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని, వేధింపులకు పాల్పడుతున్న వారిపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంకటేష్ నాటు తుపాకీ, వేట కత్తులతో



తమను బెదిరిస్తూ చంపేస్తానంటూ హెచ్చరిస్తున్నాడని చెంగమ్మ ఆరోపించారు. తమ కుటుంబ సభ్యుల ప్రాణాలకు ముప్పు ఉందని, ఎప్పటికప్పుడు భయాందోళనల మధ్య జీవిస్తున్నామని వాపోయారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బాధిత కుటుంబం స్పష్టం చేసింది. ఈ ఘటనపై పోలీసులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# "డయేరియాపై అప్రమత్తం కావాలి.. చిన్నారుల ప్రాణ రక్షణకు ఉధృత డయేరియా నివారణ పక్షోత్సవాలు"

ప్రజాభూమి ప్రతి నిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలో ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య శాఖ తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో ఐదేళ్లలోపు చిన్నారుల్లో విరేచనాల కారణంగా సంభవిస్తున్న మరణాలు, అనారోగ్యాలను నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఉధృత డయేరియా నివారణ పక్షోత్సవాలు కార్యక్రమం మండల వ్యాప్తంగా కొనసాగుతోంది. జూన్ 16 నుండి 30 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గాజులపెళ్లూరు ఆదిలక్ష్మి ఏనాది



కాలనీలో వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డీఎన్ వెంకటేశ్వర్లు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు తాగించడం, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, పరిశుభ్రత పాటించడం, నీటిని మరిగించి చల్లార్చి తాగించడం, ఆహారం తీసుకునే ముందు మరియు మలవిసర్జన అనంతరం చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్లు డయేరియా నివారణకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. చిన్నారులకు విరేచనాలు వచ్చినప్పుడు ఆశా, అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బంది ద్వారా అందించే ఓఆర్ఎస్ ద్రావణం మరియు జింక్ మాత్రలు తప్పనిసరిగా వాడాలని సూచించారు. ఒక లీటర్ నీటిలో ఓఆర్ఎస్ పౌడర్ కలిపి పిల్లలకు తరచూ తాగించడం ద్వారా శరీరంలో కోల్పోయిన నీరు, లవణాలు భర్తీ అయి ప్రాణాపాయ పరిస్థితిని నివారించవచ్చని తెలిపారు. ఈ పక్షోత్సవాల్లో భాగంగా గ్రామాల్లోని ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలు పంపిణీ చేస్తున్నారు. అదేవిధంగా చిన్నారులకు ప్రభుత్వం అందించే అన్ని వ్యాధి నిరోధక టీకాలు నిర్ణీత సమయానికి వేయించడంతో పాటు ప్రతి ఆరు నెలలకు ఒకసారి విటమిన్-ఎ ద్రావణం తప్పనిసరిగా తాగించాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టైలర్స్ నూతన కమిటీ ఎన్నిక



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గూడూరు పట్టణంలోని గంగమ్మ గుడి వీధిలో గల మ్యాట్రిక్స్ టైలర్స్ గంగమ్మ గుడి శాఖ ( ఏ. ఐ.టి. యు.సి అనుబంధం) సమావేశం గురువారం కామ్రేడ్ పెంచలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ, సంఘం బలోపేతం, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు సంఘ సభ్యత్వ విస్తరణపై చర్చించారు. అనంతరం నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా బల్లి పెంచలయ్య, అధ్యక్షులుగా వీరేపల్లి శంకర్, కోశాధికారిగా వేమయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏ. ఐ టి. యు.సి .జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశికుమార్, సిపిఐ గూడూరు పట్టణ కన్వీనర్ యాదాల సునీల్ మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఏ. ఐ.టి.యు.సి కీలక పాత్ర పోషించిందన్నారు. 1920లో స్థాపించబడిన ఏ. ఐ.టి. యు.సి దేశంలో నేతొలి జాతీయ కార్మిక సంఘంగా కార్మికుల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అలాగే కార్మిక వర్గ ప్రయోజనాల సాధనలో సీపీఐ, ఏ. ఐ.టి. యు .సి లు చారిత్రాత్మక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం సంఘటిత పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నెలవల

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సూళ్లూరుపేటలో గురువారం విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ జీఎంటీ రోడ్ మీదుగా కనకదుర్గ మహాల్ వరకు భారీగా సాగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ నాయకత్వం వహించారు. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఉపాధి అవకాశాలు పెరిగితే నిరుద్యోగ భృతి అవసరం తగ్గుతుందని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పాత కాలంగి నది వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం



ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలనతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగుతున్నాయని వివరించారు. పనబాక లక్ష్మి మాట్లాడుతూ అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టుల పూర్తి దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఆరు మండలాల టీడీపీ ఇన్‌చార్జిలు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి.

## సర్ ను పరిశీలించిన నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి.



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి అయ్యేలా చర్యలు చేపట్టాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. నియోజకవర్గంలోని ఇందిరానగర్, బాలాజీ కాలనీ లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. పారదర్శకమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యంగా జూన్ 15 నుంచి కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు. ఓటర్లు ఫారాలను పూర్తిగా నింపి బీఎల్ఓలకు నేరుగా గానీ, బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) ద్వారా గానీ అందజేయవచ్చని, ఇంటర్నెట్‌పై అవగాహన ఉన్నవారు స్వయంగా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చని తెలిపారు. ఈ మూడు విధానాల్లో ఏదో ఒక రూపంలో సమర్పించిన వారి పేర్లు నమూనా ఓటర్ల జాబితాలో చేర్చబడతాయన్నారు. ప్రభుత్వం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా పేర్లు లేకపోవడం లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు, ద్వంద్వ ఓటు నమోదులు కలిగిన వారు వంటి అనర్హుల పేర్లను తొలగించి ఓటర్ల జాబితాను రూపొందిస్తామని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయడంతో పాటు, వివాహం లేదా ఇతర కారణాల వల్ల నివాసం మారిన వారికి ఓటును కొత్త ప్రాంతానికి బదిలీ చేసే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. సర్ కార్యక్రమం అంతా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల భాగస్వామ్యంతో ఇంటింటి సర్వే జరుగుతోందని తెలిపారు. ఓటర్లకు ఎటువంటి సందేహాలున్నా సంబంధిత బీఎల్ఓ, ఏఈఆర్ఓ, ఈఆర్ఓ లను సంప్రదించాలని తెలిపారు. నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ మరియు ఎన్నికల హెల్ప్‌లైన్ సేవలను కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు, బీఎల్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే లక్ష్యం

## డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలని ఉద్దేశంతో డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధినేత బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేశారు. గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ కార్యాలయంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధినేత బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ స్థాపించి 17 సంవత్సరాలు పూర్తయిందని, ఈ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అందించి వారిని ప్రయోజకులను చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో 2,3 తరగతులు చదివే పేద విద్యార్థులను ఎంపిక చేసి ఇంటర్మీడియట్ వరకు వారికి పూర్తిగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం విద్యార్థుల ఎంపిక నెల 25.వ తేదీ గూడూరు పట్టణంలో జరుగుతుందని 24వ తేదీ లోపు ఎంట్రన్స్ ఫామ్ ఫిలప్ చేసి అర్హులైన పేద విద్యార్థులు సొసైటీలోని ఫౌండేషన్ కార్యాలయంలో అందించాలని సూచించారు. ఈ సమావేశంలో బి.దశరథ రామిరెడ్డి,ఎన్ బాలకృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గూడూరు పట్టణంలో పలువురు అధికారులను కలిసిన దేవస్థానం కమిటీ,(ఆర్డీఓ శ్రీమతి అరుణ కుమార ని, ఎమ్మార్వో ప్రసాద్ రావు ని, ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబుని ,ఒకటవ పట్టణం సబ్ ఇన్స్పెక్టర్



శ్రీమతి శ్రీ శిరీష మేడమ్ని,, గూడూరు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, జూన్ 24 నుంచి జూలై 4వ తేదీ వరకు జరిగే గూడూరు పట్టణంలోనే రాజా వీధిలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకి రావాలని, ఆహ్వాన పత్రికను అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించిన దేవస్థానం కమిటీ ఈ కార్యక్రమంలో చైర్మన్, శ్రీ కంటి రామ్మోహన్ రావు ధర్మకర్త మండలి సభ్యులు,, శ్రీ పేపళ్ల అమరయ్య నాయుడు , మంగళ పూరి గోపాల్ ,పర్వతాల నాగేంద్ర,, కొమ్మా రవీంద్రబాబు ,,ఉప్పు సాయికృష్ణ,, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గుడివాడ పై ఆగ్రహం వ్యక్తం చేసిన గుండాల లీలావతి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి మాట్లాడుతూ: హోమ్ మంత్రి వంగలపూడి అనిత పై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా విమర్శలు చేయడం సహజమే అయినప్పటికీ, మహిళల వ్యక్తిత్వం, ఆత్మగౌరవం మరియు వ్యక్తిగత స్వేచ్ఛను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. మహిళలపై వ్యక్తిగత విమర్శలు చేయడం వైసీపీ నాయకుల రాజకీయ సంస్కృతిని ప్రతిబింబిస్తోందని విమర్శించారు. రాజకీయ అంశాలపై చర్చించాల్సిన సమయంలో మహిళల వస్త్రధారణ, వ్యక్తిగత విషయాలపై వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని స్పష్టం చేశారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలపై గుడివాడ అమర్‌నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు సహించరని పేర్కొంటూ, మహిళల భద్రత మరియు గౌరవ పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 19 జూన్ 2026

# ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్లతో టీటీడీ అదనపు ఈవో సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

తిరుమలలో అన్నప్రసాదాల తయారీలో నాణ్యమైన పప్పు దినుసులను వినియోగించాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన పప్పు మిల్లర్లతో టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీకి అవసరమైన పప్పు దినుసుల నాణ్యత, పరిమాణం, సరఫరా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రోజువారీ అన్నప్రసాదాల తయారీలో శనగలు, పొట్టు తీసిన మినుములు, పొట్టుతో కూడిన మినుములు, కందిపప్పు, పెసరపప్పు, వేరుశెనగలు వంటి ఏడు రకాల పప్పు దినుసులను టీటీడీ వినియోగిస్తోందని అదనపు ఈవో తెలిపారు. గత కొన్నేళ్లుగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్ల నుంచి కూడా నాణ్యతతో పాటు అవసరమైన పరిమాణంలో పప్పు దినుసులు సరఫరా చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్ల ప్రతినిధులు, ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులకు మహా యజ్ఞంగా అన్నప్రసాదాలు అందిస్తున్న టీటీడీ సేవలో భాగస్వాములై, నాణ్యమైన పప్పు దినుసులను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం పప్పు మిల్లర్ల నుంచి పప్పు దినుసుల కొనుగోలుకు ఉన్న పారదర్శకమైన విధానాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు. ఈ సమావేశంలో అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, వేర్ హౌసింగ్ డిప్యూటీ ఈవో పద్మావతి, జనరల్ మేనేజర్ (ప్రొక్యూర్‌మెంట్) ఉమాశంకర్, పోటు ఏఈవో మునిరత్నం, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలు పప్పు మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ సేవలు విస్తరణ

## ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 57 కొత్త నాలుగో తరం మొబైల్ టవర్ల ఏర్పాటు




ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మారుమూల గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత చేరువ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. ఆధునిక సాంకేతిక అవసరాలకు అనుగుణంగా 57 కొత్త నాలుగో తరం మొబైల్ టవర్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. తిరుపతిలోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో టెలికాం సలహా మండలి సమావేశం చైర్మన్ దగ్గుమళ్ల ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగో తరం సేవల విస్తరణ, ఫైబర్ కనెక్టివిటీ, గ్రామీణ ప్రాంతాల్లో టెలికాం సేవల మెరుగుదలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ప్రధాన మహా ప్రబంధకుడు ఏ.వి. శ్రీకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటికే 112 నాలుగో తరం టవర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటివరకు సిగ్నల్ అందని గ్రామీణ ప్రాంతాలకు కూడా సేవలు విస్తరించాయని చెప్పారు. రానున్న ఆరు నెలల్లో మరో 57 కొత్త నాలుగో తరం మొబైల్ టవర్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో చిత్తూరు పార్లమెంట్ పరిధిలో 22, తిరుపతి పార్లమెంట్ పరిధిలో 14, రాజంపేట పార్లమెంట్ పరిధిలో 14 టవర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో టెలికాం సేవలను మరింత బలోపేతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు సూచించారు. టవర్ల ఏర్పాటు విషయంలో రెవెన్యూ, అటవీ, రహదారులు మరియు భవనాల శాఖలకు సంబంధించిన సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.సమావేశంలో బీఎస్ఎన్ఎల్ అధికారులు, సలహా మండలి సభ్యులు, జిల్లా స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేసిన పార్టీ నాయకులు





ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు

భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలను చిత్తూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంఎస్ఆర్ కూడలిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు కేక్ పంపిణీ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ రాష్ట్ర యువత సహ-కన్వీనర్ గంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు.రామచంద్ర యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటాద్రి, కుమార్, సురేష్, దేవేంద్ర, రాధిక, గజేంద్ర, శోభన్, జగదీష్, ఉదయ్, డిల్లీ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# శ్రీ గురుదక్షిణామూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు గురువారము సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వెలసియున్న శ్రీ గురుదక్షిణామూర్తి స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించి, అనంతరం సుందర అలంకరణ చేసి, దీప, ధూప, నైవేద్యములు సమర్పించారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ పూజా కార్యక్రమంలో అర్చకులు స్వామివారికి విశేష ఆరాధనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ గురుదక్షిణామూర్తి స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. విద్య, జ్ఞానం, వివేకం ప్రసాదించే శ్రీ గురుదక్షిణామూర్తి స్వామి వారి కృపాకటాక్షాలు సకల భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని దేవస్థాన అధికారులు ఆకాంక్షించారు.

# శ్రీవారి మెట్లు వ్యాపారస్తులు సమస్యలు పరిష్కరించాలి..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీవారి మెట్లు చిరు వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించాలని తక్షణమే లైసెన్స్ ఇవ్వాలని గత 666 రోజుల నుంచి నిరసన దీక్ష చేస్తున్నారు. ఆ సమస్యను పరిష్కరించాలని గురువారం తిరుమల తిరుపతి పరిపాలన భవనం ఎదురుగా నిరసన చేయడం జరిగింది. వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు నెత్తిన పెట్టుకొని చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అడిషనల్ వెంకయ్య చౌదరి ఫోటోలతో పొర్లు దండాలు లతో, మోకాళ్ళపై నడుస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం మొదటి గేటు నుండి రెండో గేటు వరకు నినాదాలు చేస్తూ అనంతరం పరిపాలన గేటు వద్ద నిరసనతెలియజేయడం జరిగింది. టిటిడి పాలక మండలి సమావేశంలో శ్రీవారి మెట్లు సమస్యలను చర్చించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్. జయచంద్ర, టి. సుబ్రహ్మణ్యం టిటిడి యాజమాన్యాన్ని కోరారు. శ్రీవారి మెట్లు చిరు వ్యాపారస్తులు లైసెన్స్ ఇవ్వాలని ఇవ్వాలని గత 666రోజుల నుంచి నిరసన దీక్ష చేస్తున్న ప్రభుత్వం, టిటిడి పాలకమండలి పట్టించుకోవడం లేదు.అనేకసార్లు అధికారుల చుట్టూ విన్నతులు చేసిన ఏమాత్రం పట్టించుకోకుండా లేదు. 30 కుటుంబాలు అన్నవెూ రామచంద్రాన్ని ఆకలితో అలమటిస్తున్నారు. వారి కుటుంబాలన్నీ వీధిన పడినాయి. బిడ్డల చదువు ఆగిపోయినాయి. కనికరించాల్సిన పాలకులు వారి చెవులకు, కన్ను లకు నిరసన దీక్ష కనపడలేదా అని ప్రశ్నించారు. వర్షాల సైతం లెక్కచేయకుండా, చలికి వణుకుతూ, ఎండకి ఎండుతూ నిరసన దీక్ష కొనసాగిస్తున్నారు. అయినా టిటిడి పాలకమండలికి కనీసం పట్టించుకోవడం లేదు. ఎన్నిసార్లు పాలకులకు విన్నపించిన దానిని పెడ చెవు పెడుతున్నారు. అలిపిరిలో పులి తిరుగుతుందని కారణంతో శ్రీవారి మెట్లు చిరు వ్యాపారస్తులను మెట్లపై నుండి కిందికి దింపి రెండున్నర సంవత్సరం అవుతుంది అప్పటినుంచి ఇప్పటివరకు పరిపాలన భవన ఎదురుగా ఆందోళన చేస్తున్నారు. తిరుపతిలో అనేకచోట్ల పులులు తిరుగుతున్నాయి.ఆ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ ఇల్లులు గాని, యూనివర్సిటీలు గానీ ఖాళీ చేయించలేదు. అలాంటిది శ్రీవారి మెట్లు చిరు వ్యాపారస్తులపై కిందికి దింపేయడం వెనక ఆంతర్యం ఏమిటి అని సిఐటియు ప్రశ్నిస్తుంది? టిటిడి యాజమాన్యం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించుకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో శ్రీవారి మెట్లు యూనియన్ నాయకులు, మధు, యుగంధర్, చిట్టిబాబు,చిరంజీవి ప్రకాష్,పెంచలయ్య రామ్మూర్తి,మల్లికార్జున, రాంబాబు, గణేష్,సోను, బాషా, మల్లికార్జున నరసింహ, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా, డెంగ్యూ నుండి ప్రజలను కాపాడాలి - దోమలపై దండయాత్ర చేయాలి

- వరదయ్యపాలెంను దోమలు లేని మండలంగా తీర్చిదిద్దాలి - ఎంపీడీవో,ఓ పి ఆర్ డి
- పంచాయతీ కార్యదర్శులు ప్రత్యక ద్రుష్టి పెట్టాలి.



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వరదయ్యపాలెం మండలంలో దోమల సమస్య రోజురోజుకు పెరుగుతోంది.గ్రామాలు, కాలనీలు, మురుగు కాలువలు, నిల్వ నీటి ప్రాంతాలు దోమల పెరుగుదలకు అనుకూల కేంద్రాలుగా మారుతున్నాయి. దీంతో ప్రజలు రాత్రివేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటమే కాకుండా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం కూడా పెరుగుతోంది.ఈ నేపథ్యంలో ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి దోమల నివారణను ఉద్యమంగా చేపట్టాల్సిన అవసరం ఉంది. కేవలం ఫాగింగ్ నిర్వహించడం మాత్రమే కాకుండా దోమలు ఉత్పత్తి అయ్యే మూలాలను గుర్తించి నిర్మూలించడంపై దృష్టి పెట్టాలి.మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి. కాలువల శుభ్రపరిచే పనులు, చెత్త తొలగింపు, నిల్వ నీటి తొలగింపు, బ్లీచింగ్ పౌడర్ మరియు లార్విసైడ్ మందుల చల్లడం వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి. అలాగే ప్రజల్లో అవగాహన పెంపొందించడం కూడా అత్యంత ముఖ్యమైన అంశం.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం, నీటి ట్యాంకులను మూతపెట్టడం, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి.దోమలపై దండయాత్ర అనే నినాదంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమిష్టిగా ముందుకు వస్తే వరదయ్యపాలెం మండలాన్ని దోమలు లేని మండలంగా తీర్చిదిద్దడం సాధ్యమే. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా ఉండాలి. దోమల నివారణను ఒక సాధారణ కార్యక్రమంగా కాకుండా ప్రజారోగ్య ఉద్యమంగా మార్చి ప్రతి గ్రామంలో కఠిన చర్యలు చేపడితేనే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు అడ్డుకట్ట వేయగలం.ప్రజలను దోమల బారి నుండి కాపాడేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఏటీఎంలు, బ్యాంకుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

ఇటీవల అనంతపురం జిల్లాలో జరిగిన ఏటీఎం అపహరణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కలిగించిన నేపథ్యంలో చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులు, ఏటీఎం నిర్వహణ సంస్థల ప్రతినిధులు మరియు పోలీసు అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ మాట్లాడుతూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తున్న నేపథ్యంలో భద్రతా వ్యవస్థలు కూడా అంతే సమర్థవంతంగా ఉండాలి. బ్యాంకులు, ఏటీఎంల భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించరాదు. ముందస్తు అప్రమత్తత ద్వారానే ఇలాంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టగలం అని పేర్కొన్నారు. పోలీసులు, బ్యాంకు యాజమాన్యాలు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే నేర నియంత్రణ మరింత సమర్థవంతంగా ఉంటుంది. భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని అన్నారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు, ఏటీఎంల భద్రతా ప్రమాణాలను తక్షణమే సమీక్షించాలని, ఎలాంటి భద్రతా లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా నగదు నిల్వలు ఎక్కువగా ఉండే ఏటీఎంల వద్ద అదనపు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏటీఎం కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేసే స్థితిలో ఉండాలని, కెమెరాల రికార్డింగ్ కనీసం నిర్దిష్ట కాలం వరకు భద్రపరచాలని సూచించారు. అలాగే అలారం వ్యవస్థలు, మోషన్ సెన్సార్లు, సురక్షిత లాకింగ్ వ్యవస్థలు, సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. బ్యాంకు అధికారులు తరచుగా ఏటీఎంల భద్రతా పరిస్థితిని పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులకు కూడా ప్రత్యేక ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ రాత్రి వేళల్లో బ్యాంకులు, ఏటీఎంలు, ఆర్థిక సంస్థల పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, ప్రధాన రహదారులు, జన సంచారం ఎక్కువగా లేని ప్రదేశాలలో మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఏటీఎంల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అసాధారణ కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ప్రజలు ఎవరైనా ఏటీఎంల వద్ద లేదా బ్యాంకుల పరిసరాల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు, గుర్తింపు లేని వాహనాలు, రాత్రి వేళల్లో అనవసరంగా తిరుగుతున్న వ్యక్తులు లేదా ఏదైనా అసాధారణ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. మీ ఒక్క సమాచారంతో పెద్ద నేరాన్ని ముందుగానే నిరోధించే అవకాశం ఉంటుంది. అని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, భద్రతా సిబ్బంది, వాచ్‌మెన్లు, స్థానిక ప్రజలు తమ పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు. బ్యాంకులు మరియు ఏటీఎంల వద్ద పనిచేసే సెక్యూరిటీ గార్డులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్-112 కు, చిత్తూరు పోలీస్ ఔట్రీచ్‌రాజూజూ 944090 0005 కు లేదా సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల అప్రమత్తత పోలీసుల అప్రమత్తత కలిసివస్తేనే నేరస్తులకు అడ్డుకట్ట వేయగలం. సురక్షిత చిత్తూరు - సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పిలుపునిచ్చారు.

# సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ -- రెండేళ్ల విజయోత్సవ సభ ఘనంగా నిర్వహణ

## ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించిన నాయకులు





ప్రజాభూమి ప్రతినిధి రైల్వే కోడూరు

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్‌లో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో "సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ -- రెండేళ్ల విజయోత్సవ సభ" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ గత రెండేళ్ల కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హతీరామ్ బావాజీ జయంతి మహోత్సవం జులై 19



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

శ్రీ స్వామి హాథీరాం బావాజీ జయంతి మహోత్సవం జులై 19 జరుగుతుందని శ్రీ స్వామి హాథీరాం బావాజీ ఆలయ ట్రస్ట్ చైర్మెన్ బుక్కే శివ నాయక్ ఒక ప్రకటలో తెలిపారు. హాథీరాం బావాజీ ఆషాఢ శుక్ల పంచమి రోజున జన్మించారని, ఈ సంవత్సరం జ్యేష్ఠ అధికమాసం వచ్చినందున, ఆషాడ శుక్ల పంచమి 19-07-2026 ఆదివారం రోజున వస్తుందని, ఆరోజు శ్రీ స్వామి హతీరామ్ బావాజీ జయంతి భోగ్ మహోత్సవమును ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. శ్రీ స్వామి బాలాజీ హతీరామ్ బావాజీ ఆలయం, వేదాంతపురం, విద్యుత్ నగర్, తిరుపతలో వుందని, ఈ ఆలయంలో బంజారా సంప్రదాయానికి ప్రతీకగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా కళాకారులు, భక్తులు సంప్రదాయ వేషధారణలతో నృత్యాలు, నాటికలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారితో హతీరామ్ బావాజీ పాచికలు ఆడిన పవిత్ర చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఆ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని ట్రస్ట్ చైర్మెన్ బుక్కే శివా నాయక్ విజ్ఞప్తి చేసారు.

# నిత్యానందంను పరామర్శించిన జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా

## పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా -- నాయకులు, కార్యకర్తల పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్ర గాయమై శస్త్రచికిత్స చేయించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిత్యానందంను తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షేక్ కరీముల్లా మాట్లాడుతూ, నిత్యానందంకు ఏ అవసరం వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. పార్టీ కుటుంబ సభ్యులందరూ ఆయనకు మద్దతుగా నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ.బి.సి. సెల్ కార్యదర్శి భాస్కర్ రావు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం ఉధృత డయేరియా నివారణ పక్షోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
5 ఏళ్ల లోపల పసిపిల్లలలో విరేచనాల వలన మరణాలు మరియు అనారోగ్యాలు అధికమవుతున్న కారణంగా ఈ ఉధృత డయేరియా నివారణ పక్షోత్సవాలు అనే కార్యక్రమాన్ని జూన్ 16వ తారీకు నుండి 31 వ తారీకు వరకు జరప వలనని ప్రభుత్వము వారు ఆదేశించడం అయినది.ఇందులో భాగముగా బుచ్చినాయుడు కండిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఐదు సంవత్సరముల లోపు పిల్లల తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు డయేరియా పైన అవగాహన కల్పించి ఈ అతి సార వ్యాధిని నియంత్రించాలని సంకల్పంతో ఈరోజు మండలంలోని గాజుల పెళ్లూరు ఆదిలక్ష్మి ఏనాది కాలనీలో వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డీఎన్ వెంకటేశ్వర్లు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు





తప్పక తాగించాలి, ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలి, బిడ్డకు పాలు పట్టేటప్పుడు ప్రతిసారి తల్లి రొమ్ములను శుభ్రం చేసుకుని తాపించాలి, పోత పాలు పట్టేటప్పుడు స్పూను తో కానీ పాలాడ తో కానీ పట్టాలి, కానీ డబ్బా ఉపయోగించకూడదు, పిల్లలు ఆటలాడుతున్న తరువాత చేతులను శుభ్రముగా కడిగించిన తరువాతనే ఆహారము తినిపించాలి, నీటిని మరగకాచి చల్లార్చి ఆ నీటిని మాత్రమే పిల్లలకు తాపించాలి, మలవిసర్జన తరువాత ఆహారము తినేముందు ఆటలాడుతున్న తరువాత పిల్లలు ఖచ్చితముగా చేతులను పద్ధతి ప్రకారం శుభ్రం చేసుకునేటట్లు అలవాటు చేయాలి. ఒకవేళ పిల్లలకు వేరేచనాలు అవుతున్నట్లయితే ఆశ అంగనవాడి ఏఎన్ఎం ల ద్వారా దొరికేటువంటి ఓ ఆర్ ఎస్ పొడరును ఒక లీటరు నీటిలో కలిపి పిల్లలకు కొద్దికొద్దిగా తాపించాలి., దీనితో పాటు జింక్ టాబ్లెట్స్ 14 రోజులు పాటు కచ్చితంగా వాడాలి, అప్పుడు శరీరములో కోల్పోయినటువంటి నీటి ని లవణాలను తిరిగి చేకూర్చి బిడ్డకు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుకోవచ్చును.ఈ కార్యక్రమంలో ఆశ, అంగన్వాడి టీచర్లు, గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి ఐదు సంవత్సరంలోపు పిల్లలు ఎవరైతే ఉన్నారో వారికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు 14 జింక్ టాబ్లెట్స్ ఇవ్వడం అనేది జరుగుతుంది. ఆ పిల్లలకు ఎప్పుడైనా విరేచనాలు అయితే దీనిపైన అవగాహన ఉంటుంది కాబట్టి వెంటనే ఈ ఓఆర్ఎస్ జింకు వాడడం ద్వారా ప్రాణాపాయస్థితి నుండి బయటపడగలగుతారు. అలాగే ప్రతి బిడ్డకు ప్రభుత్వము ద్వారా వేసేటటువంటి వ్యాధి నిరోధక టీకాలను కచ్చితంగా నిర్ణీత సమయములో వేయించాలి విటమిన్ ఏ ద్రావణమును ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఖచ్చితంగా తాగించాలి.

# కోలాహలంగా కోలా ఆనంద్ ముందస్తు పుట్టినరోజు వేడుకలు

- బీజేపీ నేత కోలా ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా కరపత్రాలు విడుదల
- పుట్టినరోజు సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు జారీ చేసిన కోలా ఆనంద్
- మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పుట్టినరోజు జూన్ 20 నాటిని పురస్కరించుకుని ముందస్తుగా అనేక ప్రజాసేవా కార్యక్రమాలను కోలాహలంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మిత్రబృందం కలసి కరపత్రాలు విడుదల చేశారు. తదుపరి తొట్టంబేడు, శ్రీకాళహస్తి రూరల్ మండలాలల్లో ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి ప్రజ్ఞాశ్రీ, జీవి అమర్నాథ్, మండల అధ్యక్షులు బాగీతి వెంకటేష్, ఆర్ హరీష్ రెడ్డి, మోదుగుల నాగరాజు, లింగబత్తిన గోపాల్, పెద్దదసరి శివా రెడ్డి, మద్దు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్







రెడ్డి, తానికొండ్ల భరత్ నాయుడు, ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, చెందు, మురళీ, చొక్కని రామమూర్తి, జె. గోవర్ధన్, కె. గిరిబాబు, బి. శివ, ఎన్. మాధవ రావు, అనీల్, సురేష్, శ్రీకర్ నాయుడు, దక్కిలి శివ, రవి ఆచారి, దొరబాబు, గదిపాకుల యతీష్, వీరాస్వామి, బిందు కుమార్, వెంకటగిరి హరి, నానీ, తులసీ, బాల తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారంఉదయం 9:00 గంటలకు కంచి పీఠాధిపతి చేతుల మీదుగా పాఠశాల ప్రారంభోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట మండలం, గాజుల మండలంలో మన్నూరు వెంకటరమణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం, శుక్రవారం ఉదయం 9:15 గంటలకు ప్రారంభోత్సవం. ఈ కార్యక్రమానికి తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి మన్నూరు సుగుణమ్మ హాజరుకానున్నారు. అలాగే ముఖ్యఅతిథిగా కంచి కామకోటి పీఠాధిపతి చేతుల మీదుగా పాఠశాల ప్రారంభోత్సవ మహోత్సవనీ ప్రారంభించనున్నారు.

## కోలా ఆనంద్ జన్మదిన సందర్భంగా బాగిర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి రూరల్
శ్రీకాళహస్తి నియోజకవర్గం బిజెపి సమన్వయకర్త మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు ఈనెల 20న జరగనున్నాయి. ఇందులో భాగంగా ముందస్తుగా శ్రీకాళహస్తి బిజెపి మండల అధ్యక్షుడు బాగిర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందించడం జరిగింది.జూన్ 20న రానున్న కోలా ఆనంద్ పుట్టినరోజును పురస్కరించుకుని, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఉచిత పుస్తకాల పంపిణీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, నరేంద్ర, కునాటి నాగరాజు, ధర్మయ్య యాదవ్, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యధావిధిగా (ఎల్ ,ఎల్ ,ఆర్)

### సారధి, లైసెన్స్ పరీక్షా సేవలు పున ప్రారంభం

### -రవాణాధికారి మురళీమోహన్.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
శుక్రవారం గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా (సారధి) పోర్టల్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా లెర్నర్స్ లైసెన్స్ (ఎల్, ఎల్, ఆర్) సంబంధిత సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ కారణంగా (ఎల్ ,ఎల్ ,ఆర్) కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సేవలందించడంలో అంతరాయం ఏర్పడింది.ఈ సాంకేతిక సమస్యలను సంబంధిత ఉన్నతాధికారులు మరియు సాంకేతిక నిపుణుల సహకారంతో పరిష్కరించడంతో, (ఎల్, ఎల్ ఆర్) సేవలు పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడ్డాయి. ప్రస్తుతం సారధి పోర్టల్ సాధారణంగా పనిచేస్తుండగా, లెర్నర్స్ లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణ, పరీక్షల నిర్వహణ, అనుమతుల జారీ తదితర సేవలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతున్నాయి. అదేవిధంగా, డ్రైవింగ్ లైసెన్స్‌లకు సంబంధించిన( డ్రైవింగ్ నైపుణ్య పరీక్షలు) కూడా యథావిధిగా నిర్వహించబడుతున్నాయి. ఇప్పటికే స్లాట్‌లు బుక్ చేసుకున్న అభ్యర్థులు నిర్ణీత తేదీలు మరియు సమయాలకు సంబంధిత పరీక్షా కేంద్రాలకు హాజరై పరీక్షల్లో పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనది, సాంకేతిక సమస్యల కారణంగా గత రెండు రోజులలో సేవలు పొందలేకపోయిన అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు తమకు అనుకూలమైన తేదీలలో కార్యాలయాన్ని లేదా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవచ్చుని . తెలిపారు. జిల్లా రవాణా శాఖ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు.



## శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి సేవలో

### శ్రీ శ్రీ స్వామీవిదానంద సరస్వతి మహామండలేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి,దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం ఆలయ చరిత్ర, విశిష్టత, క్షేత్ర మహిమలను వివరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏ ఈ ఓ లోకేష్ బాబు, ఏపీ పి ఆర్ ఓ రవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్ మరియు వేదపండితులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో షిరిడి సాయిబాబాకి విశేష పూజలు

### -ప్రత్యేక అలంకారంలో సాయి నాథుడు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయి బాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి :** ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముం దుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌తో నరకయాతన.. హామీలకే పరిమితమైన విద్యుత్ శాఖ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీ కమ్మవారిపాలెం గ్రామ ప్రజలు నెలల తరబడి విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక భారం పడటంతో తరచూ వోల్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయని దీంతో ప్రజలు నిత్యం విద్యుత్ ఇబ్బందులతో ట్రాన్స్ఫార్మర్ ఫీజులపై యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో ఇళ్లలో నీటి మోటార్లు ఫ్యాన్లు, ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాల వినియోగం పెరిగింది. అయితే తక్కువ వోల్టేజ్ కారణంగా పరికరాలు సరిగా పనిచేయకపోవడంతో పాటు కాలిపోయే ప్రమాదం కూడా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామాన్ని సందర్శించిన అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.



పై అధికారులు నుంచి వర్క్ ఆర్డర్స్ రావాలి చూస్తాం... చేస్తాం" అనే మాటలతో కాలయాపన చేస్తున్నారని, సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని వెంటనే అధిక సామర్థ్యం గల నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కమ్మవారిపాలెం గ్రామ విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తిరుపతి పవిత్రత మనందరి బాధ్యత

### ఆధ్యాత్మిక నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దుతాం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి జిల్లా అధికార యంత్రాంగానికి రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో నగరంలోని అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం, మద్దతు తెలపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.
తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు నితన కార్యాలయంలో గురువారం బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి తిరుపతి నగరంలో గత నాలుగు రోజులుగా "కల్తీ మాంసాహార" పదార్థాలు ఆరోగ్యశాఖ అధికారుల దాడులతో బహిర్గతమవడంతో అన్ని వర్గాల ప్రజలు ఆందోళన చెందుతున్నారని, తిరుపతిలోని మటన్ మార్కెట్ ఫిష్ మార్కెట్ లను పరిశుభ్రమైన వాతావరణంలోకి తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైందని,అన్ని రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణంగా జిల్లా కలెక్టర్ కి ఎస్పీ కి సహకారం అందిస్తే తిరుపతి "ఆధ్యాత్మిక నగరం ఆరోగ్య నగరంగా" మారుతుందని అందుకు అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కి ఎస్పీ కి బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి నగర ప్రజల తరఫున విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న తోపుడు బండ్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని,నగర ప్రజలకు,యాత్రికులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని, దీర్ఘకాలికంగా వ్యాపారం చేస్తున్న తోపుడుబండ్ల వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగర ప్రజలకు అసౌకర్యం కలిగించే విషయాలలో రాజీ ప్రసక్తే లేదని త్వరలో ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేసిన జిల్లా కలెక్టర్ ఎస్పీ కి నగర ప్రజల తరఫున నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



## వాకాడు వెలుగు పథకంలో అవినీతి ఆరోపణలు.. డిపిఎం వనజాక్షి విచారణ

### లంచాలు తీసుకోవడం సిగ్గుచేటు.. మానవత్వంతో ఆలోచించండి -- వెలుగు డిపిఎం వనజాక్షి

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండలంలో వెలుగు పథకం కార్యకలాపాలపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులు రంగంలోకి దిగారు. ఆరోపణలపై విచారణ నిర్వహించేందుకు వెలుగు డిపిఎం వనజాక్షి, ఇతర సిబ్బంది సోమవారం ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేశారు.మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వెలుగు పథకం అధికారుల పనితీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు.ముఖ్యంగా తూపిలి గ్రామంలో వీవోఏ ఎంపికలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులు, సిబ్బందిని బదిలీ చేయాలని డిపిఎంకు సూచించారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టిన డిపిఎం వనజాక్షి, సంబంధిత సీసీ సరోజనమ్మ వివరణ కోరారు.వివరణలో పలు తప్పిదాలు ఉన్నట్లు గుర్తించిన ఆమె, వీవోఏ ఎంపికలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. సమావేశాలు బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించాలని, పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా డిపిఎం వనజాక్షి మాట్లాడుతూ, "వెలుగు కార్యకలాపాల్లో ప్రతి ఒక్కరికీ జీతాలు, ప్రోత్సాహకాలు అందుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో లంచాలు తీసుకోవడం సిగ్గుచేటు.ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్నామని చెప్పుకోవడానికే సిగ్గుపడాల్సి వస్తోంది.మానవత్వంతో ఆలోచించాలి" అని తీవ్రంగా వ్యాఖ్యానించారు.ఎవరూ లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, ప్రతి పని నిబంధనల ప్రకారమే జరగాలని ఆమె స్పష్టం చేశారు. ఒకే వ్యక్తి రెండు విధులు నిర్వహించకూడదని కూడా సూచించారు.ఈ సమావేశానికి ఎంపీడీవో సాయిప్రసాద్ హాజరయ్యారు. కాగా, డిపిఎం విచారణకు వచ్చిన సమయంలో ఏపిఎం, కొందరు సీసీలు కార్యాలయానికి హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది.



## వినాయక వెయిట్ బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతి

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని కాంపాలెం పరిధిలో గల వినాయక వెయిట్ బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వృద్ధుడు మద్యం సేవించిన అనంతరం మృతి చెందినట్లు అనుమానిస్తున్నట్లు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ తెలిపారు. అయితే మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడికానున్నాయి. మృతుడి వివరాలు ఇంకా గుర్తించలేదని, అతని బంధువులు లేదా తెలిసినవారు ఎవరైనా ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి సమాచారం అందించాలని పోలీసులు కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పెళ్లకూరు నూతన ఎంపీడీవోగా సి. వేణయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు.
మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన విఆర్ఓ అసోసియేషన్ నేత జి. చెంగల్రాయుడు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల నూతన పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవోగా సి. వేణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విఆర్ఓ అసోసియేషన్ తిరుపతి డివిజన్ ప్రెసిడెంట్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జి. చెంగల్రాయుడు నూతన ఎంపీడీవోను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి. చెంగల్రాయుడు మాట్లాడుతూ.. నూతన ఎంపీడీవో సి. వేణయ్య మంచి వ్యక్తిత్వానికి, నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తారని కొనియాడారు. ఆయన సుదీర్ఘ అనుభవం, సమర్థవంతమైన నాయకత్వంలో పెళ్లకూరు మండలం అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధికి ఒక ఆదర్శవంతమైన అధికారిగా ఆయన సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన చొరవ చూపుతారని, నూతన అధికారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా చేరువవుతాయని చెంగల్రాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, జూన్ 19, 2026




# గనుల రంగంలో పారదర్శకత, సాంకేతికత, సంస్కరణలతో రాష్ట్ర ఆదాయానికి నూతన ఊపిరి



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌కు ఘన సత్కారం

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. కె. ఉషశ్రీని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఘనంగా సత్కరించింది. దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. డాక్టర్ కె. ఉషశ్రీ గతంలో సుమారు 26 సంవత్సరాలపాటు రామచంద్రాపురం, పిఠాపురం, అన్నవరం సత్యవతి దేవి మహిళా డిగ్రీ కళాశాల, స్వయంప్రతిపత్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వృక్షశాస్త్ర అధ్యాపకురాలిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం అధ్యక్షుడు డా. బి. గంగాధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటిసారిగా మహిళా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణమని తెలిపారు. ఇది కళాశాల అభివృద్ధికి మంచి అవకాశమని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపక బృందం కార్యదర్శి డా. సుధాకర్ మాట్లాడుతూ, ప్రిన్సిపాల్ నాయకత్వంలో కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం మహిళా కన్వీనర్ డా. నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ, సమకాలీన సమాజంలో మహిళలు అనేక రంగాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రిన్సిపాల్ నాయకత్వంలో కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ, సీనియర్ అధ్యాపకుల సూచనలు, సహకారంతో కళాశాలను ప్రగతి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర, డా. సతీష్, డా. ఓబుల్ రెడ్డి, డా. మాధవరావు, డా. శ్రీకాంత్ రెడ్డి, డా. రామకృష్ణ, డా. నాగలక్ష్మి దేవి, డా. మల్లేశ్వరమ్మ, కిరణ్మయి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అరవింద్, కంప్యూటర్ అధ్యాపకులు షఫీవుల్లా, రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, ప్రసాద్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లె హైస్కూల్లో ప్రతిభావంతుడైన విద్యార్థికి ప్రోత్సాహకం

నేటి అత్యుత్తమ విద్యార్థులే రేపటి దేశప్రగతికి దశాదిశా నిర్దేశకులు

బ్రాహ్మణపల్లె హైస్కూల్ హెచ్‌ఎం మార్తమ్మ



ప్రజాభూమి, పులివెందుల

దేశ భవిష్యత్తు పార్లమెంటులో కాదు, పాఠశాలల్లో నిర్మితమవుతుందని, గ్రామీణ ప్రాంతాలలో ఎంతో నైపుణ్యం గల విద్యార్థులు ఉన్నారని, సుశిక్షితులైన ఉపాధ్యాయులు వారి ప్రతిభను సానబెడితే, అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లు, సివిల్ సర్వీసెస్ అధికారులు లాంటివారు వెలుగులోకి వస్తారని, నేటిప్రతిభావంతులైన విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి దశాదిశా నిర్దేశకులు, దిక్సూచులుగా మారతారని, అటువంటి అత్యుత్తమ స్థాయి విద్యార్థులను సత్కరించడం ద్వారా మిగతా విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతలుగా వారు మారతా రని బ్రాహ్మణపల్లె జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్లో ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలలో 575 మార్కులు సాధించి టాపర్ గా నిలిచి, ట్రిపుల్ ఐటి కళాశాలలో సీటు సాధించిన సందర్భంగా రామట్లపల్లెకు చెందిన లోమడ యజ్ఞేశ్ యాదవ్ అభినందన సభలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొని, యజ్ఞేశ్ అతని మాతృ మూర్తిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడు అన్నారెడ్డి సుధాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇమ్మానుయేల్ తదితరులు విద్యార్థికి నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈసందర్భంగా బ్రాహ్మణ పల్లె హైస్కూల్ పేరుప్రఖ్యాతులు మండల వ్యాప్తంగా వినిపింపజేసిన యజ్ఞేశ్ యాదవ్ ను విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమం లో బ్రాహ్మణపల్లి హైస్కూల్ హెడ్మాస్టర్ మార్తమ్మ, ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగయ్య, రామాంజనేయరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, నాగ రవీంద్రారెడ్డి, రఘునాథ రెడ్డి, ఖేల్ కర్, ఇమ్మానుయేల్,వనిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఓటరు వజ్రాయుధం

ప్రజాభూమి,పులివెందుల



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని కోళ్ల భాస్కర్, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం లు అన్నారు . 15వ వార్డు ఎర్రగుడిపల్లె పోలింగ్ కేంద్రం 133, 134పరిధిలో జరిగిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమంలో వారు పాల్గొని ఓటర్లకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ లిస్టులో ఓట్లు కచ్చితంగా ఉన్నాయా లేవో చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బి ఎల్ వో లు అడిగిన పత్రాలన్నింటినీ ఓటర్లు వారికి అందించి జాబితాలో పేర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. జూలై నాటికి 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు కూడా ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొని కొత్తగా ఓటు హక్కు కోసం బి ఎల్ ఓ లకు దరఖాస్తులు అందించాలని ఆయన తెలిపారు. బి ఎల్ వో లకు కొత్త ఫోటోలను అందజేయాలన్నారు. 13 రకాల ఆధారాలలో ఏదో ఒకటి వారికి అందించాలన్నారు.

## ఉర్దూ జూనియర్ కళాశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- 988 మార్కులతో ప్రతిభ చాటిన ఎస్. నూర్జహాన్



ప్రజాభూమి, వేంపల్లె

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్. నూర్జహాన్ 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. గురువారం విడుదలైన ఫలితాల్లో బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని నూర్జహాన్ 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించింది. ఈ ఫలితంతో కళాశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆమె నిరూపించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవి తెలిపారు. విద్యార్థిని పట్టుదల, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమన్నారు. నాణ్యమైన విద్యతో మరింత మంది విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకెళ్తామని ప్రిన్సిపాల్ రవి పేర్కొన్నారు. నూర్జహాన్‌ను అధ్యాపకులు భాస్కర్ నాయక్, షరీఫ్, ఫైరోజ్ ఖాన్, బాషా, బాబా ఫక్రుద్దీన్, ఖలీలుల్లాహ్, ఇర్ఫాన్, షఫీఉల్లాహ్, నూర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు

ప్రజాభూమి,సింహాద్రిపురం



సింహాద్రిపురం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలపై కడప విజిలెన్స్ అధికారులు గురు వారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఏవో లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వ హించిన దాడులలో జయలక్ష్మి ఎరువుల దుకాణం లో గడువు ముగిసిన ఎరువులను గుర్తించారు. అలాగే రెండు రకాల వాటర్ సాలిబుల్ ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు వీటి విలువ సుమా రు నాలుగు లక్షల నలభై ఒక వేలు ఉంటుందని, కేసు కూడా నమోదు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

ఈ తనిఖీలలో కడప విజిలెన్స్ అధికారులు ఏవో రామానుజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## నిజ సంపదను ప్రజల అభ్యున్నతికి వినియోగిస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఎక్సైజ్, గనులు & భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి/ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసి, పరిశ్రమలు, ఉపాధి, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గనుల రంగంలో సమగ్ర సంస్కరణలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, గనులు & భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థాగత అవినీతి, అక్రమ మైనింగ్, ఇసుక దోపిడీ, కొందరి చేతుల్లో ఖనిజ సంపద కేంద్రీకరణ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న గనుల రంగాన్ని పునరుద్ధరించి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు పారదర్శకతను నెలకొల్పామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సహజ వనరులు కొద్దిమంది స్వార్థ ప్రయోజనాలకు కాకుండా ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత రెండేళ్లలో గనులు & భూగర్భ శాఖ పరంగా అమలు పర్చిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.

### గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి రూ.19,137 కోట్ల ఆదాయ నష్టం...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసిన శ్వేతపత్రం ద్వారా గనుల రంగంలో జరిగిన భారీ అక్రమాలను బహిర్గతం చేశామని మంత్రి తెలిపారు. 2019–2024 మధ్య కాలంలో గనుల లీజుల నిర్వహణలో లోపాలు, ఖనిజాల అక్రమ తవ్వకాలు, ఇసుక విధా నంలో అవకతవకలు, వేలం విధానంలో పారదర్శకత లోపం, ప్రభుత్వ ఆదాయాన్ని దెబ్బ తీసే నిర్ణయాలు వంటి కారణాలతో రాష్ట్ర ఖజానాకు మొత్తం రూ.19,137 కోట్లు నష్టం వాటిల్లినట్లు శ్వేతపత్రం ద్వారా వెల్లడించామన్నారు. కొన్ని అంశాల్లో ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీలు, సీజ్‌నియరేజ్ ఫీజులు, ప్రీమియంలను కావాలనే తగ్గించడం వల్ల వేల కోట్ల రూపాయల ప్రజా ధనం నష్టపోయిందని పేర్కొన్నారు.

### 2025 మైనర్ మినరల్ పాలసీ – పెట్టుబడులకు ప్రోత్సాహం, ప్రభుత్వానికి అధిక ఆదాయం...

గనుల రంగ పునరుజ్జీవనానికి ప్రభుత్వం అమలు చేస్తున్న AP Minor Mineral Policy–2025 పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచిందని మంత్రి తెలిపారు. ఈ పాలసీ కింద వార్షిక డెడ్ రెంట్‌ను 10 రెట్ల నుంచి 5 రెట్లకు తగ్గించడంతో పాటు, కొత్త మైనింగ్ లీజుల కాలపరిమితిని 20 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలకు, లీజుల పునరుద్ధరణ (Renewal) కాలాన్ని 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. గతంలో అమలులో ఉన్న వేలం విధానానికి బదులుగా పారదర్శకమైన దరఖాస్తు ఆధారిత విధానాన్ని (Application-Based System) పునరుద్ధరించడంతో పాటు పారిశ్రామిక ఖనిజాల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా గత రెండేళ్లలో 1,700కు పైగా దరఖాస్తులు అందగా, 172 కొత్త మైనింగ్ లీజులు మంజూరయ్యాయన్నారు. లీజుల మంజూరు ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.172 కోట్ల ఆదాయం సమకూరగా, గత ప్రభుత్వ కాలంతో పోల్చితే గనుల రంగంలో 262 శాతం వృద్ధి నమోదైందని మంత్రి వెల్లడించారు. ఈ విధాన మార్పులు గనుల రంగంపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచి, రాష్ట్ర ఖనిజ వనరుల సమర్థ వినియోగానికి బాటలు వేసాయని ఆయన పేర్కొన్నారు.

### మేజర్ మినరల్స్ లో రికార్డు స్థాయి పురోగతి...

కేంద్ర ప్రభుత్వ గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం – MMDR Act నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రంలో ఖనిజ బ్లాకుల వేలంపాటలను వేగవంతం చేశామని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటివరకు 21 ఖనిజ బ్లాకులను వేలం వేయగా, 11 మైనింగ్ లీజులు మరియు 10 కాంపోజిట్ లైసెన్సులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ చర్యల ఫలితంగా గనుల రంగంలో పెట్టుబడిదారుల ఆసక్తి గణనీయంగా పెరిగి, రాష్ట్రంలో భారీ పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టికి మార్గం సుగమమైందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా ఖనిజ వనరుల శాస్త్రీయ వినియోగం, విలువ ఆధారిత పరిశ్రమల స్థాపన, రాష్ట్ర ఆదాయ వృద్ధికి ఈ వేలంపాటలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు.

### జాతీయ, అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులు...

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలు, సంస్కరణలు మరియు పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం కారణంగా ఆంధ్రప్రదేశ్ గనుల రంగంపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వాసం పెరిగిందని మంత్రి తెలిపారు. ఫలితంగా జేఎస్‌డబ్ల్యూ స్టీల్, వేదాంత, హిందుస్థాన్ జింక్, అంబుజా సిమెంట్స్, శ్రీ సిమెంట్స్, దాల్మియా సిమెంట్, జేకే సిమెంట్, వీఎన్‌ఆర్ మినరల్స్ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు వచ్చాయని వెల్లడించారు. ఈ పెట్టుబడుల ద్వారా ఖనిజ వనరుల సమర్థ వినియోగంతో పాటు పారిశ్రామికాభివృద్ధి వేగవంతమై, వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఆదాయ వృద్ధికి మరియు విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ఈ పెట్టుబడులు కీలకంగా నిలుస్తాయని ఆయన తెలిపారు.

**ఉచిత ఇసుక విధానం – ప్రజలకు భారీ ఉపశమనం...**గత ప్రభుత్వ హయాంలో ఇసుక సరఫరాను కొద్దిమంది ప్రైవేట్ సంస్థల చేతుల్లో పెట్టడంతో భారీ దోపిడీకి తావు కలిగిందని మంత్రి విమర్శించారు. ఆ సమయంలో టన్ను ఇసుక ధరను రూ.475 నుంచి రూ.625 వరకు నిర్ణయించడమే కాకుండా, అదనపు అక్రమ వసూళ్ల ద్వారా ప్రజలపై భారీ భారం మోపారని తెలిపారు. ఈ విధానం కారణంగా సుమారు రూ.6,940 కోట్లకు పైగా అక్రమ లాభాలు ఆర్జించబడినట్లు ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ పరిస్థితికి ముగింపు పలుకుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక విధానం (Free Sand Policy) అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,91,85,793 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేయగా, రాష్ట్రవ్యాప్తంగా 412 ఇసుక రీచ్‌లు/డిస్పాచ్ కేంద్రా లు మరియు 238 స్టాక్ యార్డులు ఏర్పా టు చేసినట్లు వెల్లడించారు. అదనంగా వర్షాకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 64 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ నిల్వలు సిద్ధంగా ఉంచా మని చెప్పారు.ఈ విధానం అమలుతో ఇసుక లభ్యత మెరుగుపడటమే కాకుండా నిర్మాణ వ్యయాలు సుమారు 50 శాతం వరకు తగ్గాయని, ఫలితంగా సాధారణ ప్రజలు, గృహనిర్మాణదారులు, చిన్న కాంట్రాక్టర్లు, నిర్మాణ రంగ కార్మి కులు గణనీయంగా లబ్ధి పొందుతున్నారని మం త్రి పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు నిర్మాణ రంగానికి కొత్త ఊపునిచ్చామని ఆయన వివరించారు.

### అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు...

అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇందుకోసం ఉపగ్రహ పర్యవేక్షణ (Satellite Monitoring), డ్రోన్ సర్వే లు, జీఐఎస్ మ్యాపింగ్ (GIS Mapping), రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థలు ప్రవేశపెట్టడంతో పాటు జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని వెల్లడించారు.ఈ చర్యల ఫలితంగా అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై విస్తృత స్థాయిలో ఆధారాలు సేకరించగలిగామని, వాటి ఆధారంగా రూ.3,500 కోట్లకు పైగా డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. సంబంధిత అక్రమాలపై పలు కేసులు నమోదు చేసి విచారణ కొనసాగుతోందని, ప్రజా సంపదను దోచుకునే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం లో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేశారు. సాంకేతికత ఆధారిత ఈ నిఘా వ్యవస్థ ద్వారా గనుల రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగి, ప్రభుత్వ ఆదాయాన్ని పరిరక్షించడంతో పాటు అక్రమ మైనింగ్‌ను సమర్థవంతంగా నియంత్రించగలుగుతున్నామని మంత్రి పేర్కొన్నారు.

### సిలికా శాండ్, గ్రానైట్, లేటరైట్ రంగాల్లో అక్రమాల బహిర్గతం...

గత ప్రభుత్వ హయాంలో సిలికా శాండ్, గ్రానైట్, లేటరైట్ ఖనిజాల నిర్వహణలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా సిలికా శాండ్ లీజులను కేవలం 20 మందికి మాత్రమే పరిమితం చేసి, మార్కెట్‌ను కొందరి గుత్తాధిపత్యానికి అప్పగించారని ఆరోపించారు. అదేవిధంగా దాదాపు 240 లీజుల బదిలీలు అనుమానాస్పద పరిస్థితుల్లో జరగగా, గ్రానైట్ మరియు లేటరైట్ రంగాల్లో తగిన నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం వాటిల్లిందన్నారు.ఈ అక్రమాలపై కూటమి ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టిందని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో 154 గ్రానైట్ లీజులను పరిశీలనకు తీసుకోగా, అక్రమాలు నిర్ధారణ అయిన 23 కేసుల్లో రూ.114 కోట్ల మేర డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఖనిజ సంపద దోపిడీకి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, రాష్ట్రానికి రావలసిన ప్రతి రూపాయి ఆదాయాన్ని వసూలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

### గనుల రంగంలో పూర్తి డిజిటలైజేషన్...

అక్రమ మైనింగ్‌ను పూర్తిగా అరికట్టడంతో పాటు గనుల రంగంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇందుకోసం జీపీఎస్ ట్రాకింగ్, సీసీటీవీ నిఘా వ్యవస్థలు, ఆన్‌లైన్ అనుమతుల జారీ, ఆన్‌లైన్ చెల్లింపులు, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR), వాహన ట్రాకింగ్ వ్యవస్థలు, డ్రోన్ మానిటరింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తున్నామని వెల్లడించారు.గనుల కార్యకలాపాలను రియల్‌టైమ్‌లో పర్యవేక్షించి అక్రమ తవ్వకాలు, రవాణాను సమర్థవంతంగా గుర్తించేందుకు ఈ వ్యవస్థలు కీలకంగా మారాయని ఆయన పేర్కొన్నారు. ఈ సాంకేతిక సంస్కరణలను మరింత బలోపేతం చేయడానికి ఐఐటీ (ఐఎస్‌ఎం) ధన్‌బాద్‌కు చెందిన టెక్స్మిన్ ఫౌండేషన్ (TEXMiN Foundation) తో అవగాహన ఒప్పందం (MoU) కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా డ్రోన్ సర్వేలు, ఉపగ్రహ డేటా విశ్లేషణ, కృత్రిమ మేధ (AI) ఆధారిత పర్యవేక్షణ, డిజిటల్ మైనింగ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా అమలు చేసి గనుల రంగాన్ని పూర్తిస్థాయి సాంకేతిక పరిపాలన వైపు తీసుకెళ్తున్నామని మంత్రి వివరించారు.

**బీచ్ శాండ్స్ – రూ.20,000 కోట్ల పెట్టుబడులకు అవకాశం...**తమిళనాడు తర్వాత దేశంలో అత్యధిక బీచ్ శాండ్ ఖనిజ సంపద ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర తీరప్రాంతాల్లో లభిస్తున్న ఇల్మెనైట్, రూటైల్, జిర్కాన్, గార్నెట్, టైటానియం ఖనిజాలు అంతర్జాతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్ కలిగిన విలువైన ఖనిజాలుగా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు.ఈ ఖనిజ సంపదను కేవలం ముడి ఖనిజాల ఎగుమతికే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోనే టైటానియం స్పాంజ్, టైటానియం మెటల్, రేర్ ఎర్త్ ప్రాసెసింగ్ యూనిట్లు, అధునాతన ఖనిజ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని వెల్లడించారు. విలువ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి అధిక ఆదాయం, పారిశ్రామికాభివృద్ధి, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. బీచ్ శాండ్ ఖనిజాల ఆధారంగా ఏర్పడే ఈ పరిశ్రమల ద్వారా సుమారు రూ.20,000 కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ రంగాన్ని ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక వృద్ధి ఇంజిన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

### జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ – రాష్ట్రానికి కొత్త అధ్యాయం...

రాష్ట్ర ఖనిజ సంపదను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా చేపడుతున్న చర్యల్లో భాగంగా, అనంతపురం జిల్లాలోని జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ త్వరలో వాణిజ్య ఉత్పత్తి దశలోకి ప్రవేశించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో బంగారు ఖనిజాల అభివృద్ధికి నూతన దశను తెరచి, రాష్ట్ర ఖనిజ రంగంలో కీలక మైలురాయిగా నిలవనుందని పేర్కొన్నారు.అదేవిధంగా చిత్తూరు జిల్లాలో 17 ఖనిజ బ్లాకుల్లో బంగారం, ఇనుప ఖనిజం (Iron Ore), సున్నపురాయి (Limestone) తదితర విలువైన ఖనిజ వనరుల అన్వేషణ వేగంగా కొనసాగుతోందని వెల్లడించారు. ఈ అన్వేషణల ద్వారా రాష్ట్రంలో కొత్త ఖనిజ నిల్వలను గుర్తించి, భవిష్యత్తులో భారీ పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరియు ప్రభుత్వ ఆదాయ వృద్ధికి బలమైన పునాదులు వేయగలమని మంత్రి తెలిపారు. ఖనిజ వనరుల శాస్త్రీయ అన్వేషణ, అభివృద్ధి ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రగామి గనుల రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

### ఆదాయంలో గణనీయ వృద్ధి 2025-26లో రూ.3,500 కోట్ల లక్ష్యం...

గనుల రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, పారదర్శక విధానాలు, అక్రమ మైనింగ్ నియంత్రణ చర్యల ఫలితంగా గనుల శాఖ ఆదాయంలో గణనీయమైన వృద్ధి నమోదైందని మంత్రి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే శాఖ 32 శాతం ఆదాయ వృద్ధిని సాధించిందని వెల్లడించారు.ఈ పురోగతిని కొనసాగిస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,500 కోట్ల మొత్తం ఆదాయ లక్ష్యంతో పాటు 30 శాతం వృద్ధి లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నిర్దేశించిన రూ.680 కోట్ల లక్ష్యంలో రూ.596 కోట్లు వసూలు చేసి, 95 శాతం లక్ష్య సాధన నమోదు చేసినట్లు తెలిపారు. ఇదే వేగంతో ఆదాయ వృద్ధి కొనసాగితే మిగిలిన కాలంలో నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించే స్థాయిలో ఆదాయం సాధించగలమనే పూర్తి విశ్వాసం ఉందని మంత్రి పేర్కొన్నారు. గనుల రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక ఆదాయ వనరుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలను కొనసాగిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

### స్వర్ణాంధ్ర నిర్మాణంలో గనుల రంగం కీలక భూమిక...

పారదర్శకత, సాంకేతికత, పెట్టుబడుల ఆకర్షణ, విలువ ఆధారిత పరిశ్రమలు, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు అంశాలపై గనుల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఖనిజ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ గనుల నిర్వహణ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ డైరెక్టర్ డబ్ల్యూ.బి. చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) జనరల్ మేనేజర్ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు

## తిరుపతిలో జేఎస్ఎస్ క్యాంపస్ ఏర్పాటు

**జేఎస్ఎస్(JSS) మహావిద్యాపీఠంతో ప్రభుత్వం ఒప్పందం**

**మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూ**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ప్రజాప్రభుత్వంలో తిరుపతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ తరలిరానుంది. మైసూరుకు చెందిన జేఎస్ఎస్(JSS) మహావిద్యాపీఠం ఆధ్వర్యంలో తిరుపతిలో జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్-క్యాంపస్ (JSS AHER Off-Campus) ఏర్పాటుచేయనున్నారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏపీ ఉన్నత విద్యామండలి జేఎస్ఎస్(జగద్గురు శ్రీ శివరాత్రీశ్వర మహావిద్యాపీఠం) మహావిద్యాపీఠంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేఎస్ఎస్ మహావిద్యాపీఠం టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, జేఎస్ఎస్ ఏహెచ్ ఈఆర్ ప్రో ఛాన్స్ లర్ డా.బి.సురేష్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చు కున్నారు. ఈ ఒప్పందం ప్రకారం తిరుపతిలో జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (JSS AHER) ఆఫ్-క్యాంపస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.మైసూరు హెడ్ క్వార్టర్ గా ఉన్న జేఎస్ఎస్ ఏహెచ్ ఈఆర్((JSS AHER) నాక్ నుంచి A++ గుర్తింపు పొందిన డీమ్డ్ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది. ఎన్ఐఆర్ఎఫ్ 2025 ర్యాంకింగ్స్‌లో విశ్వవిద్యాలయాల విభాగంలో 21వ స్థానం, ఓవరాల్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 38వ స్థానాన్ని దక్కించుకుంది. 70 ఏళ్ల చరిత్ర కలిగిన జేఎస్ఎస్ విద్యాసంస్థకు ఇది ప్రధాన విద్యాసంస్థగా ఉండగా.. భారత్‌తో పాటు విదేశాల్లో 300కు పైగా విద్యాసంస్థలను నిర్వహిస్తోంది.అందుబాటులో 74 కోర్సులుప్రతిపాదిత తిరుపతి క్యాంపస్‌లో ఐదు సమగ్ర విద్యా పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు. అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ అండ్ బిహేవియరల్ సైన్సెస్, హెల్త్‌కేర్ అండ్ అలైడ్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ టూరిజం, లా, హ్యూమానిటీస్, పాలసీ అండ్ గవర్నెన్స్ ఏర్పాటుచేయనున్నారు. ఈ క్యాంపస్‌లో మొత్తం 74 కోర్సులు అందుబాటులో ఉండనుండగా.. పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత 10 వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసించే అవకాశం ఉంటుంది. అదనంగా హెల్త్‌కేర్‌లో ఏఐ, సెమీకండక్టర్ అప్లికేషన్స్, హెల్త్ పాలసీ అండ్ గవర్నెన్స్, పరిపాలన, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్నాలజీ, హెల్త్‌కేర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఏరోస్పేస్ మెడిసిన్ వంటి రంగాల్లో ఆరు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనున్నారు. వీటికి తోడుగా విశాఖపట్నం, చెన్నై, బెంగళూరులో పరిశ్రమల అనుసంధాన కేంద్రాలు కూడా నెలకొల్పనున్నారు. 20వేల మందికిపైగా ఉద్యోగ, ఉపాధి కల్పనఈ ఒప్పందం ప్రకారం తిరుపతిలో భూమి కేటాయింపు, అవసరమైన చట్టబద్ధ అనుమతుల కోసం సింగిల్-విండో వ్యవస్థ ను రాష్ట్ర ప్రభు త్వం కల్పించ నుంది. క్యాంపస్ అభివృ ద్ధికి సంబంధించిన మొత్తం వ్యయాన్ని జేఎస్ఎస్ మహావిద్యాపీఠమే భరించడం తో పాటు యూజీసీ నుంచి అవసరమైన అనుమతులను పొందనుంది. అమలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు 60 రోజులలోపు జాయింట్ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. స్వర్ణాంధ్ర విజన్ కు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేలకుపైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రం లోని ప్రతిభావంతులైన విద్యార్థులు, పరిశోధకులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ సంస్థ తోడ్పాటును అందించనుంది. మైసూరు జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్ రిజిస్ట్రార్ డా.బి.మంజునాథ, జేఎస్ఎస్ ఏహె చ్ఈ ఆర్ డీన్(రీసెర్చ్) డా. ప్రశాంత్ ఎమ్ విశ్వనాథ్, కేపీఎంపీ అడ్వైజరీ సర్వీసెస్ అసోసి యేట్ డైరెక్టర్ ఎస్.రాఘవన్, స్పెషలిస్ట్ రోమిత్ రావు తదితరులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## జిల్లాలో(21.46 శాతం) ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ -2026లో భాగముగా జిల్లాలో 3,52,914 (21.46%) ఎన్యూమరేషన్ ఫారంలు పంపిణి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. వీటిలో 11318 (0.69%) ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ చేశామన్నారు. ఈ ప్రక్రియ జూలై-14,2026వరకు కొనసాగుతుందని,తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి గణన ఫారంను ఓటర్లకు అందజేస్తున్నారన్నారు. ఓటర్లు గణన ఫారం యందు తమ వివరాలు నమోదు చేసి, తదుపరి బూత్ లెవెల్ అధికారి వాటిని పరిశీలించి, (బి ఎల్ ఓ యాప్) యందు అప్ లోడ్ చెయ్యడం జరుగుతుందన్నారు.

## మృతి చెందిన మేకల పెంపకందారులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

### ఎంపీపీ కారం లక్ష్మి

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.



మండల పరిధిలో బుధవారం కురిసిన భారీ వర్షం, మరియు ఉరుములు మెరుపులు కారణంగా పిడుగుపడి మృతి చెందిన మేకల పెంపకందారులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వి.ఆర్.పురం ఎం.పీ.పీ కారం లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం ఉదయం ప్రమాదానికి గురై మేకలు మృతి చెందిన ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలో సంభవించిన పిడుగుపాటు వల్ల పేద రైతులు, పశు పోషకులు తమ జీవనాధారమైన మేకలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని గిరిజన, నిరుపేద కుటుంబాలు పశుపోషణనే నమ్ముకుని జీవిస్తున్నాయని, ఇలాంటి ఊహించని ప్రకృతి విపత్తుల వల్ల వారు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పశు సంవర్ధక శాఖ మరియు రెవెన్యూ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, నష్టపోయిన జీవాల వివరాలను సేకరించాలని అన్నారు. మరణించిన ప్రతి మేకకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారాన్ని త్వరితగతిన లబ్ధిదారులకు వచ్చే విధంగా ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని అన్నారు. సర్వస్వం కోల్పోయి అధైర్య పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి భరోసా కల్పించాలని అన్నారు. మండలం చరిత్రలో అతిపెద్ద పిడుగు ప్రమాదంగా ఈ సంఘటన ఉంటుందని గతంలో ఎప్పుడు అంత పెద్ద స్థాయిలో నష్టం జరిగిన దాఖలాలు లేవని అన్నారు. పశువులు నష్టపోయిన కారం మారయ్య, కారం సీతారామయ్య, కారం సీతయ్య, వుయికా లక్ష్మయ్య, సరియం లక్ష్మయ్య, ఉయిక చిన్నమ్మి కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చే విధంగా ప్రయత్నం చేద్దామని భరోసా ఇచ్చారు.

## కార్మికులు ఐక్యంగా ఉద్యమిద్దాం

### ఎఐటీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

కార్మికులు ఐక్యతతో ఉద్యమించి తమ కోర్కెలను నెరవేర్చే దిశగా ప్రయత్నాలు చేద్దామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు ఈమేరకు గురువారం తొలిత విశాలాంధ్ర పత్రిక విలేఖరి కొండేపూడి సత్యనారాయణ మరణానికి జిల్లా ఏఐటియుసి సంఘం నివాళుఅర్పించింది. ఎఐటీయూసీ బలోపేతం కోసం అనుబంధ సంఘాల జిల్లా మహాసభలు జరుపుదాంమని కొత్త రంగాలలో విస్తరిద్దాం కె.యస్.బాబు పేర్కొన్నారు. రామచంద్రాపురం డాక్టర్ చలికాని రామారావు స్మారక భవనం నంద యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈసందర్భంగా ఎస్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేకవిధానాలను నిరసిస్తూ జూన్ ఊ 29వ తేదీ చలో ఢిల్లీ కార్యక్రమం జాతీయ కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చిందని అలాగే ఈనెల 24వ తేదీన విశాఖ ఉక్కు







పరిశ్రమ పరిరక్షణ కోసం కేంద్ర కార్మిక సంఘాలు నిరసన గళం వినిపించనుందన్నారు.ఇందులో ఎఐటీయూసీ కీలక భూమిక పోషించి ముందుండి నడిపించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయుసీ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కోశాధికారి బీవివి కొండలరావు మాట్లాడుతూ వివిధ కార్మిక ఉద్యోగ సంఘాలు ఏఐటియుసి అనుబంధ సంఘాలుగా ఉండే అంశం పైన వివరిస్తూ అనుబంధ సంఘాలు ఏఐటీయూసీ జాతీయ రాష్ట్రీయ శాఖలకు అనుబంధ రుసుము చెల్లించి రిమూవ్ చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు .జిల్లా జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ సత్తిబాబు మాట్లాడుతూ జిల్లాలో అసంఘటిత రంగంలో ఉన్న ఆంధ్ర ఆటోవాలా, భవన నిర్మాణ కార్మిక సంఘం, శ్రామిక మహిళా సంఘం,తదితర సంఘాలు మహాసభలు తేదీలు ప్రకటించడం కోసం ఏఐటియుసి జిల్లా పెయిడ్ ఓల్డ్ టైమర్స్ నిర్మాణం కోసం. వచ్చే వారం ఏఐటీయూసీ ఆఫీస్ బ్యారర్ను సమావేశం జరుపుకొని కార్యాచరణ రూపొందించుకోవాలని ప్రతిపాదించారు .మార్చిలో జరిగిన జిల్లా మహాసభలు ఏప్రిల్ లో జరిగిన రాష్ట్ర మహాసభల జమ ఖర్చులు ఫైనాన్స్ సెక్రటరీ పద్మ ప్రవేశ పెట్టగా సమావేశం చర్చించి ఆమోదించి మరో ముఖ్యఅతిథి సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ లో ఏఐటీయూసీ బలమైన కీలకమైన శ్రామిక వర్గమని ఏఐటీయూసీ బలోపేతం కావడం ద్వారా ఉద్యమం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ముమ్మిడివరం మున్సిపల్ కార్మికుల్లో ఏర్పడిన నిర్మాణ బలహీనతల్ని రూపుమాపకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ లేబర్ కోట్స్ ఉపసంహరణ కొరకు ఔట్సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణకు 12వ పిఆర్సి అమ్ములకు పోరాటం సాగిస్తామని అందుకోసం కార్మిక సంఘాల ఐక్య ఉద్యమాన్ని నిర్మించడంలో ఏఐటియుసి ముందు ఉంటుందని సభ్యులు పేర్కొన్నారు.

## విధ్వంసం నుండి వికాసం వైపు

- రాష్ట్రంలో రెండేళ్ల పాలనలో నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి.
- ఇది మంచి ప్రభుత్వం, స్వర్ణంధ్రను సాధించే కూటమి ప్రభుత్వం.
- రెండేళ్ల విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట





విధ్వంసం నుండి వికాసం వైపు, సంక్షోభం నుండి స్వర్ణంధ్ర వైపు ఆంధ్రప్రదేశ్ రూపురేకలు మారుతున్నాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన రెండేళ్ల విజయోత్సవ సభలో అయన జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సాయి, ఏపీ బిసి కోపరేటివ్ ఫైనాన్స్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట నియోజకవర్గ అబ్జర్వర్ కన్నబాబు, ఆకుల రామకృష్ణ, పల్లి మంగాదేవి భీమరావు, కూటమి నాయకులతో పాల్గొన్నారు. ముందుగా కొత్తపేట సుబ్బరాజు కళ్యాణ మండపం నుండి మహిళా కార్యకర్తలతో కలిసి సైకిల్ ర్యాలీగా కాపు కళ్యాణ మండపం చేరుకున్నారు. అనంతరం కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకల స్టాల్స్ ను చూసి అక్కడ ఉన్న లబ్ధిదారులతో సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త చరిత్రను లిఖిస్తూ 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని, సంక్షేమం, అభివృద్ధి సూపరిపాలనతో ఇది ప్రజల ప్రభుత్వం, ప్రగతి ప్రభుత్వం అనే ముద్రతో ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందని, తల్లికి వందనం నుండి స్త్రీ శక్తి వరకు, అన్నదాత సుఖీభవ నుండి ఎన్టీఆర్ భరోసా వరకు, మహిళా సాధికార నుండి యువత ఉపాధి వరకు, రాజధాని అమరావతి నిర్మాణం నుంచి ప్రపంచ స్థాయి పెట్టుబడుల ఆకర్షణ వరకు ప్రతి రంగంలోనూ ప్రతి పౌరుడు గర్వించేల మన కూటమి ప్రభుత్వం పురోగతిని సంధించింది అని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని దానిలో ఆత్రేయపురం మండలం లొల్ల లాకులు ఆధునికరణ, వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి, రావులపాలెం మండలం దేవరపల్లి ఎంఎస్ఎంఈ పార్క్, కొత్తపేట మండలం ఏనుగుమహాల్ సబ్ స్టేషన్, కమ్మిరెడ్డి పాలెం రోడ్డు, ఆలమూరు మండలం బడుగువానిలంక నది కోత నివారణకు గో?వ్రేల్స్ నిర్మాణం, నియోజకవర్గంలో 36 విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు మొదలు పెట్టాము అని తెలిపారు.



## రెండేళ్లలో రాష్ట్ర ప్రగతిలో జిల్లా అగ్ర భాగం

### కాకినాడలో కటమి ప్రభుత్వ విజయోత్సవ సభలో పలువురు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి- కాకినాడ





రెండేళ్లలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను జరిగాయని వాటిలో కాకినాడ జిల్లా అగ్రభాగంలో ఉందని పలువురు నేతలు స్పష్టం చేశారు. కాకినాడలోని సూర్యకళా మందిరంలో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమ విజయోత్సవ సభను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూటమిలో భాగస్వామి అయినా టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తల పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభను నేతలంతా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో విజయాలను సాధించి ఆ ఫలాలను అర్హులైన ప్రజలకు అందించినట్లు చెప్పారు. ఛిందరవందరగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజాపాలనను అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న నాటి భయంకర పరిస్థితులను అధిగమించి ప్రశాంతమైన వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పించినట్లు చెప్పారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ స్థాయిలో విజయాలు నమోదు చేయాలని వారంతా పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్లు చెప్పారు. చెప్పారు. తల్లికి వందనం ద్వారా రెండు లక్షల 50 వేల మంది విద్యార్థులకు 364 కోట్లు, దీపం పథకం ద్వారా 17 లక్షల 5వేల మందికి సిలిండర్లను పంపిణీ చేయగా 146 కోట్లు సబ్సిడీ అందించినట్లు పేర్కొన్నారు. ఇంకా స్త్రీ శక్తి పథకం, దివ్యాంగ శక్తి, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోస, మత్స్యకార సేవ, ఆటోనగర్ సేవలో ఈ ప్రభుత్వం పలు పథకాలకు నగదును అందించిందన్నారు. రెండేళ్లలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎంతో సమర్థవంతంగా నిర్వహించి కాకినాడ జిల్లా ప్రజల మనలను ప్రభుత్వం పొందినట్లు కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు వందన సమర్పణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీలు సానా సతీష్ బాబు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు పంతం వెంకటేశ్వర రావు (నానాజీ), జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), వరుపుల సత్యప్రభ, యనమల దివ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఇంకా పలువురు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి రూ.2.44 కోట్ల హుండీ ఆదాయం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల విశ్వాసానికి మరోసారి నిదర్శనంగా భారీ హుండీ ఆదాయం నమోదైంది. గత 34 రోజుల కాలానికి సంబంధించిన హుండీల లెక్కింపులో మొత్తం రూ.2,44,37,050 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు వెల్లడించారు. గురువారం ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించారు. ప్రధాన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల ద్వారా రూ.1,77,70,227 నగదు లభించగా, అన్న ప్రసాదం హుండీల ద్వారా రూ.66,66,823 ఆదాయం వచ్చింది. దీంతో మొత్తం హుండీ ఆదాయం రూ.2.44 కోట్లకు చేరుకుంది. నగదు ఆదాయంతో పాటు భక్తులు సమర్పించిన విలువైన కానుకలు కూడా హుండీలలో లభించాయి. మొత్తం 588 గ్రాముల బంగారం, ఒక కిలో 52 గ్రాముల వెండి, 18 దేశాలకు చెందిన 77 విదేశీ కరెన్సీ నోట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న భక్తులు కూడా స్వామివారిపై ఉన్న భక్తిశ్రద్ధలతో తమ కానుకలను సమర్పిస్తున్నారని పేర్కొన్నారు. భక్తుల రద్దీ పెరుగుతూ ఉండటంతో దేవస్థానానికి ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతోందని అధికారులు తెలిపారు. వాడపల్లి దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంగా రోజురోజుకూ మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోందని పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.టి.పి.టి. శ్రీనివాస్, ఈఓ గ్రేడ్-××× బి. నరేంద్ర కుమార్, ఎం. సత్యనారాయణ, ఆలయ అధికారులు, వేదపండితులు, శ్రీవారి సేవకులు, గ్రామస్థులు, పోలీసు సిబ్బంది, కెనరా బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.

## ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో మోడరన్ జూనియర్ కాలేజీ విజయ భేరి



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాలలో మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రికార్డు స్థాయి ఫలితాలు సాధించి సరికొత్త టౌన్ రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ నందు వి. మధులత 470 మార్కులకు గాను 467 సాధించి సరికొత్త టౌన్ రికార్డు సృష్టించినట్లు తెలిపారు.అలాగే జూనియర్ బైపీసీ నందు కె. వి. శ్రీనికిత 455 మార్కులకు గాను 451 మార్కులు సాధించి టౌన్ అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. అలాగే సెకండ్ ఇంటర్ ఎంపీసీ నందు 1000 మార్కులకు పివివిఎస్ఎస్ సంజన, ఎ.మనోజ్ 990 మార్కులు సాధించి సరికొత్త టౌన్ రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. అలాగే సీనియర్ బైపీసీ నందు 1000 మార్కులకు కె.గీతాశ్రీ కూడా 988 మార్కులు సాధించి టౌన్ రికార్డ్ సృష్టించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతి అకాడమిక్ ఇయర్ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం తమకు ఆనవాయితీగా మారిందని వ్యాఖ్యానించారు. గ్రామీణ స్థాయి విద్యార్థులను రాష్ట్రస్థాయి ర్యాంకర్లుగా తీర్చిదిద్దేలా అత్యుత్తమ బోధన చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్,అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి,వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## రామచంద్రపురం పట్టణంలో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలోని 4వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న హెచ్‌డీబీ పైప్‌లైన్ పనులకు వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సురామచంద్రపురం పట్టణంలో వేగవంతమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. గత రెండు సంవత్సరాల్లో కేవలం పట్టణ అభివృద్ధికి సుమారు రూ.40 కోట్ల నిధులు తీసుకు వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు.ఏళ్ల తరబడి ప్రజలను వేధిం చిన తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మంత్రి సుభాష్ చర్యలు తీసుకోవడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అవ సరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ మంచి పాలన అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ శ్రీకాంత్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల 20న విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ

### కాకినాడ కలెక్టరేట్ ప్రజావాణి హాలులో ఉదయం10:30 నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు దివ్యాంగుల నుంచి అర్జీలు, వినతులు స్వీకరణ..

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ



జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఈనెల 20న ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రక టనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తు జిల్లాలో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ప్రతి నెలా 3వ శనివారం దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 20, శనివారం కాకినాడ కలెక్టరేట్ ప్రజావాణి హాలులో ఉదయం 10:30 నుంచి మధ్యా హ్నం 01 గంట వరకు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. జిల్లా లోని దివ్యాంగులు ఈ ప్రత్యేక ఫిర్యాదుల విభాగం ద్వారా పెన్షన్లు, సహాయ పరికరాలు మంజూ రు, విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాలు ఇతర శాఖాపరమైన విషయాలకు సంబంధించి తమ వినతిపత్రాలను, దరఖాస్తులను, అర్జీలను నేరుగా సమర్పించవచ్చుని జిల్లా కలెక్టర్ తెలిపారు. కావున కాకినాడ జిల్లాలో గల దివ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ

### -రామచంద్రపురం ఆర్డీవో కళావతి.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ 2026 కార్యక్రమం నిర్వహించబ డుతుంలని ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న 2025 ఓటర్ల జాబితాలోని ఓటర్ల వివరాలను 2002 ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసి, ఓటర్ల జాబితాతో ఖచ్చితత్వం, పారదర్శకత, సమగ్రతను నిర్ధారించేందుకు చర్యలు చేపట్టబడుతు న్నట్లు రామచంద్రపురం ఆర్డీవో కళావతి పేర్కొన్నారు.ఈమేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రారంభ ఎన్యూమరేషన్ దశలో జూన్ 15వ తేది నుండి జూలై 24 వ తేదీ వరకూ బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి నమోదిత ఓటరుగా ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేస్తారని పేర్కొన్నారు. ఓటర్లు తమ వ్యక్తిగత వివరాలను సరిచూసుకుని, అవసరమైన సమాచారాన్ని ఫారమ్‌లో పూర్తిగా నమోదు చేసి సంబంధిత బిఎల్ఓ లకు తిరిగి అంద జేయాలని పేర్కొన్నారు .ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారమ్‌ను తప్పనిసరిగా పూర్తీ చేసి అంద జేయడం ద్వారా ఓటర్ల జాబితా మరింత ఖచ్చితంగా రూపొందించబడుతుందని ఆర్డీవో పేర్కొ న్నారు.అలాగే జూలై 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి, ఆ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న అర్హులైన పౌరులు ఓటరులు ఓటు నమోదు చేయించు కోవాలి ఆర్డీవో కళావతి సూచించారు.

## ప్రజా సాధికారిక 2025 పథకంలో భాగంగా అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి గురువారం పెదవేగి మండలంలోని గార్లమడుగు గ్రామం నందు జాతీయ న్యాయసేవాధికార సంస్థ అట్టడుగు స్థాయి ప్రజలకు సాధికారిక (జాగృతి) 2025 పథకంలో భాగంగా గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎన్.శ్రీలక్ష్మీ మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థలు అందించే ఉచిత సేవలతో పాటు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలుపై ప్రజలకు అవగాహన కలిగించడం కోసం ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వివిధ వర్గాలు ప్రజలను చైతన్యపరిచి సంక్షేమ పథకాలు పొందటంలో న్యాయ సహాయం చేయడం కోసం న్యాయ సేవాధికార సంస్థలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. కావున ప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని, ఎవరికైనా ఏవిధమైన న్యాయ సహాయం అవసరమైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను నేరుగా గాని 15100 ద్వారా గాని సంప్రదించ వచ్చని సూచించారు. ప్రస్తుత సమాజంలో బాలబాలికలుపై అత్యాచారాలు పెరిగాయని కావున తల్లి దండ్రులను తమ పిల్లలను అత్యంత సంరక్షణతో పెంచాలని, అవసరమైన మేరకే చర్వాణిలను ఉపయోగించేలా పిల్లలకు కౌన్సిలింగు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటరు ఎడ్మిన్ మిస్ నిర్మల, తహశీల్దారు సి.హెచ్.హేమకుమార్, యంపీడీవో టి.నాగేంద్ర కుమార్, ఏఎస్ఐ ఎన్.లక్ష్మీనారాయణ, క్రాఫ్ ఎన్జీవో ఎస్ రవికుమార్, పారా లీగల్ వాలంటీరు యం.మోహన రావు, కెవేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ యలమర్తి సునీతకు సన్మానం.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

ఇటీవల నాగార్జున యూనివర్సిటీ నుండి పీహెచ్ డి పొందిన స్థానిక డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ యలమర్తి సునీతను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుట్టాయగూడెం డిగ్రీ కళాశాల సిబ్బంది సునీత దంపతులను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్ర రావు మాట్లాడుతూ డాక్టర్ సునీత తెలుగు విభాగంలో చేసిన పరిశోధనలకు పీహెచ్ డి రావడం చాలా అభినందనీయం అన్నారు. డాక్టర్ సునీత చేసిన పరిశోధనలు విద్యార్థులకి, తెలుగు భాషా అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. ఏజన్సీ ప్రాతంలో ఉన్న కళాశాల నుండి పీహెచ్ డి పొందడం తమకు, తమ కళాశాలకు గర్వకారణం అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సునీత దంపతులని కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మద్రి వెంకటేశ్వర రావు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ సాకే అక్కులన్న, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలను యధాతధంగా కొనసాగించాలి



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో గిరిజన పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని గిరిజనులు ఆందోళన చేపట్టారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో నూతన సంస్కరణలు తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠశాలలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలంలోని లంక పాకల గిరిజన ఆశ్రమ పాఠశాలకు తాళాలు వేసి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. రెండో రోజు ఆందోళనలో అఖిలభారత ఆదివాసి వేదిక ఏ ఐ టీ ఎఫ్ జాతీయ కన్వీనర్ ఎస్ రామ్మోహన్, అంతర్వేది గూడెం ఎంపీటీసీ కొవ్వాసు గోవిందరాజు, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు కె.పోతిరెడ్డి, మాజీ సర్పంచ్ కారం లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ చింతల కృష్ణ లు మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంత ఆదివాసి ప్రజలు ఆర్థికంగా ,సామాజికంగా సాంస్కృతికంగా వెనుకబడి ఉన్న దశలో విద్యా వ్యవస్థ అభివృద్ధి చాలా ముఖ్యం అన్నారు. ఆదివాసి గిరిజన విద్యార్థులు చదువుకుంటున్నటువంటి పాఠశాలల్లో విద్యాసంస్కరణలు తీసుకువచ్చి, విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సంస్కరణల కారణంగా విద్యార్థుల డ్రాప్ అవుట్ సమస్య తీవ్రతరం అవుతుందని అన్నారు. గిరిజన విద్యార్థుల కోసం ఐటిడిఏ పరిధిలో 25 పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల్లో నాలుగు పాఠశాలలు మాత్రం మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు విద్యాబోధన జరగాలని మరియు ఐదవ తరగతి నుండి పదో తరగతి వరకు 21 పాఠశాలల్లో విద్యాబోధన జరగాలని ప్రభుత్వం నూతన సంస్కరణని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గిరిజన విద్యార్థులు లంకపాకల, పులిరామన్న గూడెం, రెడ్డి కోపల్లి, ఇటికలకోట పాఠశాలల్లో చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు 8, 9, 10 తరగతతులు అందుబాటులో లేకపోవడం వల్ల డ్రాప్ అవుట్సుగా మారే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా 21 పాఠశాలల్లో ఐదో తరగతి నుండి పదో తరగతి వరకు క్లాసులు కొనసాగించాలనే ప్రభుత్వం నిర్ణయంలో భాగంగా ఈ పాఠశాలల్లో మూడు, నాలుగు తరగతులను బోధించకపోవడం వల్ల వారికి హాస్టలు సదుపాయం లేక దూర ప్రాంతానికి వెళ్లలేక ఈ విద్యార్థులు చదువులు మానివేసి డ్రాప్ అవుట్సుగా మారతారని అన్నారు. విద్యారంగంలో ఏదైనా మార్పులు తీసుకువస్తున్న సమయంలో విద్యార్థి సంఘాలను, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలు ద్వారా మార్పులు తీసుకురావాలి తప్ప ప్రభుత్వం ఒంటెత్తు పోకడతో నిర్ణయాలు తీసుకోకూడదన్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో తీసుకువచ్చిన నూతన సంస్కరణలను వెనక్కి తీసుకొని, పాత పద్ధతిలోనే పాఠశాలలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లంకపాకల పాఠశాలలో రెండవ రోజు ధర్నా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఉపాధ్యాయుల విధులను అడ్డుకొని, పాఠశాల గేటుకు తాళాలు వేసి, ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయులు స్కూలు ప్రారంభం నుండి స్కూలు ముగింపు సమయం వరకు బయట చెట్టు కింద వేచి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తప్పిపోయిన మహిళను గుర్తించిన పోలీసులు





ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి

ఏలూరు జిల్లా చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ ది 16.06.2026నమంగళవారం కనిపించకుండా పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు మేరకు చాట్రాయి పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి. రామకృష్ణ వెంటనే కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తును వేగవంతం చేసే ఉద్దేశ్యంతో, సదరు మహిళ ఫోటోను అదే రోజు రాత్రి 11:00 గంటలకు ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 ప్లాట్ ఫారమ్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ అత్యాధునిక వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విస్తృత సీసీటీవీ నెట్‌వర్క్‌ను విశ్లేషించి, కీలకమైన సమాచారాన్ని సేకరించింది. మరుసటి రోజు ఉదయం ఏలూరు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి మహిళ ఆచూకీకి సంబంధించిన సమాచారం పోలీసులకు అందడంతో, చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ వెంటనే స్పందించి ఆమెను సురక్షితంగా గుర్తించి సురక్షితంగా గుర్తించిన మహిళకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఆమె ఇంటి నుండి బయటకు రావడానికి గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె క్షేమంగా ఉన్నట్లు నిర్ధారించుకుని, ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ విజయవంతమైన ఆపరేషన్ ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్, ఐపీఎస్ నూజివీడు డీఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు విధుల్లో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా తక్కువ సమయంలోనే తప్పిపోయిన వారిని గుర్తించడం సాధ్యమవుతుందని ఎస్ఐ రామకృష్ణ తెలియ చేసినారు.

ఈ సందర్భంగా చాట్రాయి ఎస్సై డి. రామకృష్ణ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు లేదా బంధువులు ఎవరైనా కనిపించకుండా పోయినట్లయితే, ఆలస్యం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. తప్పిపోయిన వ్యక్తి ఫోటో , ఇతర వివరాలను అందిస్తే, టెక్నాలజీ సహాయంతో వారిని త్వరితగతిన గుర్తించి ఇంటికి చేర్చే అవకాశం ఉంటుంది అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కోటి యాభై లక్షలతో ముకొల్లుపాడు గ్రామ అభివృద్ధికి

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు మండలం ముకొల్లుపాడు గ్రామం గత 20 ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోక రోడ్లు మరియు డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారై అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామానికి ఇప్పుడు కొత్త వెలుగులు కొత్త కాంతులు వచ్చాయి. రాష్ట్ర గృహ నిర్మాణం మరియు శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థ సారథి గ్రామంలో పర్యటన నిమిత్తం వెళ్ళినప్పుడు గ్రామస్తులు నాయకులు గ్రామంలో రోడ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, తక్షణమే స్పందించి త్వరలో నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చిన కొంత కాలానికే సుమారు.రూ.1.50 కోట్లతో సిసి రోడ్లు మంజూరు చేసి పనులు ప్రారంభించిన సందర్భంగా గ్రామస్తులు కూటమి నాయకులందరూ కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారి యొక్క అభిమానాన్ని సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# గూటాల ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతులకు గోదావరి జలాల విడుదల

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం మండలంలోని గూటాల ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతులకు గోదావరి జలాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వ్యవసాయానికి అవసరమైన సాగునీటిని సకాలంలో అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గోదావరి జలాల విడుదలతో గూటాల ఎత్తిపోతల పథకం పరిధిలోని వేలాది ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని, దీనివల్ల రైతులు పంటలను సకాలంలో సాగు చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నియోజకవర్గంలోని సాగునీటి వనరులను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తోందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే



స్పష్టం చేశారు. అనంతరం ప్రజలు వివిధ సమస్యలపై అందజేసిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, షాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, గూటాల ఎత్తిపోతల పథకం అధ్యక్షులు కరిబెండి నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ, సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, ఇరిగేషన్ ఈఈ గురవయ్య, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నులకాని రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్ మామిడిపల్లి స్వాతి, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలి

## లింగపాలెంలో ఎరువుల దుకాణాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లాలో ఎరువుల సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలని జిల్లా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో శ్రీ లక్ష్మి ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని గురువారం జేసీ ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదన్నారు. ఏపీఏఐయంఎస్2.0 ద్వారా రైతులు తమకు కేటాయించిన



ఎరువులను సులభంగా పొందే అవకాశం ఉందని, మొబైల్ నంబర్ నవీకరణ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు. ఏపీఏఐయంఎస్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఏపీఏఐయంఎస్ 2.0 విధానంపై ఎరువుల సరఫరాపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. యాప్ ద్వారా రైతులు పంట భూమి విస్తీర్ణాన్ని బట్టి వారికి కేటాయించిన యూరియా, డీఏపీ బస్తాలు అందుబాటులో ఉండునని, ఈ యాప్ ద్వారా కొనుగోలు చేయవలసిందిగా రైతులకు తెలియజేశారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతున్నాయా అనే అంశంపై అక్కడ రైతులను జేసీ అడిగి తెలుసుకున్నారు.

దుకాణంలో రెజిస్టర్లను జేసీ పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ వారి వెంట జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హాబీబ్ బాషా,జి సొసైటీ సిబ్బంది, రైతు సేవ కేంద్రం సిబ్బంది, విస్తరణ అధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.





రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అఖిలభారత రైతుకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ కోరారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఏలూరు జిల్లా కమిటీ సమావేశం వద్ద మూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం బుట్టాయిగూడెం రామ నరసయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ధర్మల సురేష్ మాట్లాడుతూ లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వర్జినియా పొగాకు పండిస్తే గిట్టుబాటు ధర లేకుండా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతులకు గిట్టుబాటు ధర అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సీతానగరంలో గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద రైతులు నిర్వహించే ఆందోళనకు రైతు కూలీ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పి. శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యుడు కారం రాఘవ, వి సద్గురు కలుం రాముడు, మండ్రు ముసలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ అధికారుల బృందాన్ని ముట్టడించిన గిరిజనులు

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



మండలంలోని పులిరామన్న గూడెంలో ఆశ్రమ పాఠశాల స్థాయిని తగ్గించవద్దని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా గ్రామస్తులు ఆందోళన చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలకు తాళం వేసి తమ పాఠశాలను పదవ తరగతి వరకు కొనసాగించాలని డిమాండ్ చేస్తున్న సందర్భంగా గురువారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్, విద్యాశాఖ అధికారులతో కలసి పులిరాముడుగూడెంలో ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్తులను తక్షణమే ఆందోళన విరమించాలని కోరారు. పాఠశాలకు వేసిన తాళాలు తీయాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ గ్రామస్తులకు సూచించినప్పటికీ, గ్రామస్తులు పీవో ప్రతిపాదనను తిరస్కరించారు. అంతేకాకుండా పిఓ బృందాన్ని ముట్టడించి, నినాదాలు చేశారు. పాఠశాల స్థాయి తగ్గించవద్దని, 8, 9, 10 తరగతులు కొనసాగించాలని పెద్ద ఎత్తున మహిళలు, విద్యార్థులు, నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. పదవ తరగతి వరకు ఈ పాఠశాలను కొనసాగించటానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని, అనుమతులు వచ్చిన తర్వాత పాఠశాలను తిరిగి అప్గ్రేడ్ చేస్తామని అధికారులు తెలిపారు. విద్యార్థులకు వేరే పాఠశాలలకు వెళ్ళటానికి రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని, వేరే పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ కోరినప్పటికీ గ్రామస్తులు పిఓ ప్రతిపాదనను తిరస్కరించారు. ఎన్టీ రామారావు హయంలో ప్రారంభించిన ఈ పాఠశాలను వారి రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఎన్టీఆర్ మనవడు లోకేష్ రద్దు చేయడం ఏమిటని పిఓ బృందాన్ని గ్రామస్తులు ప్రశ్నించారు.

## సచివాలయాలకు 70 యూపీఎస్‌లు పంపిణీ..

### -ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: మేయర్ నూర్జహాన్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిం చాలని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు సచివాల యాల విభాగం నుంచి ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు అందిన 70 యూపీఎస్‌లు, 4 మాని టర్లను సచివాలయ అడ్మిన్లు, సెక్రటరీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ విద్యుత్ అంతరాయాల కారణంగా సచివాలయ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకూడ దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 70 సచివాలయాలకు యూపీఎస్‌లు అందించిందన్నారు. ప్రజల కు అందించే సేవల విషయంలో ప్రభుత్వం ఖర్చును లెక్క చేయకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. సచివాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ,వారి సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఏ. భాను ప్రతాప్, కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు, సబ్బన శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి నాగబాబు, పాము శామ్యూల్ పాల్గొన్నారు.

## లింగపాలెం లో రోడ్డుకు మోక్షం.

### -ఏళ్ల తరబడి ఉన్న ఆక్రమణలు తొలగింపు.

లింగపాలెం.

లింగపాలెం గ్రామంలో ప్రధాన రహదారి లో రోడ్డు కు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు 25 అడుగులు రోడ్డు సెంటర్ నుండి ఉన్న ఆక్రమణలు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది అధికారులు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్లు భవనాలు శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఏటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రధానంగా ట్రాఫిక్ సమస్యలు నిర్మూలించడానికి ఉన్నతాధికారులు చూసిన మేరకు ఆక్రమ తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించే ఈ కార్యక్రమానికి గ్రామస్తులు సహకారం అందించారు. రోడ్లు , భవనాలు శాఖ పరిధిలో గల ప్రధాన రోడ్లు ఆక్రములకు గురికాకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆక్రమణ తొలగింపు పంచాయతీరాజ్ ఆక్ట్ ప్రకారం పంచాయతీ కార్యదర్శి తగు బాధ్యతలు నిర్వహించాలని కోరుతున్నాం. రోడ్లు మరియు భవనాలు శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సుందర్ రావు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

